15-6Pg1exHMNWJQEVRS.qxd:15-6Pg1exHMNWJQEVRS.qxd 01/01/01 8:18 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 136 పేజీలు: 12 వెల: 6.50

నేతలంతా ఓవైపు..
బైడెన్ మరో వైపు
9లో
మహారాష్ట్ర మిత్రుల మధ్య
పెరుగుతున్న అంతరాలు

# డిప్యూటీ పవన్, హోం అనిత

## రాష్ట్ర మంత్రుల శాఖలు ప్రకటించిన సీఎం చంద్రబాబు

పవన్: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ

అనిత: హోంశాఖ, విపత్తుల నిర్వహణ

అచ్చెన్నాయుడు: వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పాడిపరిశ్రమ

ఆనం రామనారాయణ రెడ్డి: దేవాదాయశాఖ

పి.నారాయణ: మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి

పయ్యావుల: ఆర్థికం, శాసనసభా వ్యవహారాలు


సిఎం చంద్రబాబుతో డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కెబినెట్ మినిస్టర్లకు సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రిత్వశాఖలను కేటాయించారు.శుక్రవారం తీవ్ర కసరత్తు అనంతరం మంత్రిత్వశాఖలను ఆయన కేటాయించారు.తాను కాక 24మందితో కూడిన మంత్రి వర్గంలోని మంత్రులు ఎవ్వరెవ్వరు ఏ శాఖను చేపడతారో వెల్లడించారు.సీఎం చంద్రబాబు ప్రకటించిన జాబితాను అనుసరించి పవన్ కల్యాణ్‌కు పంచాయతీరాజ్. గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు అటవీ,సైన్స్, అండ్ టెక్నాలాజీ శాఖలను కేటాయించారు.ఆయనకు ఉపముఖ్యమంత్రి హోదాను కల్పించారు.కీలకమైన జీఏడీ,లా అండ్ ఆర్డర్, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్,శాఖలను సీఎం చంద్రబాబు నిర్వహిస్తారు.ఆర్థిక శాఖ,ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్స్, శాసనసభా వ్యవహారాలను పయ్యావుల కేశవ్‌కు కేటాయించారు.మానవ వనులు అభివృద్ధి,ఐటి కమ్యూనికేషన్ల శాఖలను నారా లోకేష్‌కు కేటాయించారు. కింజరపు అచ్చెన్నాయుడికి వ్యవసాయం. సహకార శాఖ, మార్కెటింగ్,పశుసంవర్ధక శాఖ,డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖలను కేటాయించారు. కొల్లు రవీంద్రకు గనులు, ఎక్సైజ్‌శాఖ, నాదెండ్ల మనోహర్‌కు పౌరసర ఫరాల శాఖ, పొంగూరు నారాయణకు మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, వంగలపూడి అనితకు హోం శాఖ,విపత్తుల నిర్వహణ.సత్యకుమార్ యాదవ్‌కు


వంగలపూడి అనిత


పయ్యావుల కేశవ్


ఆనం రామనారాయణరెడ్డి


పొంగునూరు నారాయణ

ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ,మెడికల్ ఎడ్యుకేషన్, నిమ్మల రామానాయుడికి జలవనరులు అభివృద్ధిశాఖ, ఎన్ఎండీ ఫరూక్‌కు న్యాయ, మైనార్టీసంక్షేమం, దేవాదాయ >>2


శుక్రవారం ఇటలీలోని అపులియాలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో భేటీ అయిన ప్రధని మోడీ

# రక్షణలో మరింత పరస్పర సహకారం

### జి-7 దేశాల కూటమిలో దేశాధినేతలతో మోడీ భేటీ

### స్విట్జర్లాండ్ సదస్సుకు భారత్ ఉన్నతస్థాయి బృందం

**బోర్గోఎగ్నాజియా(ఇటలీ), జూన్ 14:** జీ7 కూటమి దేశాల సదస్సుకు హాజరయిన ప్రధానిమోడీ పలువురు దేశాధినేతలతో భేటీ అయ్యారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ >>2

# అన్ని పెన్షన్ల పెంపు

## జారీ అయిన ఉత్తర్వులు, ఎన్టీఆర్ భరోసాగా పేర్లు మార్పు

**విజయవాడ,జూన్14.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పించన్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ పథకం పేరును ఎన్టీఆర్ భరోసాగా మార్పు చేసింది.వైఎస్సార్ పేరును తొలిగించింది.గురువారం సీఎంగా నారా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే దీనికి సంబంధించిన ఫైల్‌పై మూడో సంతకం చేసారు.ఆ వెంటనే నేడు పింఛను సంబంధించిన ఉత్తర్వులు సర్క్యులేషన్‌లోకి వచ్చాయి.ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్ ఒకేసారి రూ.4వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పింఛను పథకానికి పెట్టిన 'ఎన్టీఆర్ భరోసా" పేరునే ఇప్పుడు కుడా కొనసాగించనున్నారు. వృద్దులు,వితంతువు,ఒంటరి మహిళలు,చేనేత కార్మికులు,కల్లుగీత కార్మికులు,మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు,హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు,కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు.వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు.జూలై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు. ఇందులో ఏప్రిల్,మే,జూన్ నెలల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జూలైతో కలిపి ఇస్తారు.

దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6వేలకు పెంచారు.పూర్తి స్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడిన వారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి అందే రూ.5వేలు ఫించను రూ.15వేలకు పెంచారు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫించను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కుష్ఠ కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేలు ఫించను ఇవ్వనున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం చంద్రబాబు పెన్షన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి 4వేలకు పెంచుతామని వాగ్దానం చేసారు.అది కుడా పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఏప్రిల్ నుంచి వర్తింప చేస్తామన్నారు.

సామాజిక పెన్షన్లను ఇంటివద్దకే అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ పథకాలను నూతన ప్రభుత్వం యధావిధిగా అమ లు చేసే అవకాశం ఎక్కువగా ఉంది.అయితే వీటి పేర్లలో మార్పు ఉండవచ్చును.

# టిటిడి ఇఓగా శ్యామలరావు నియామకం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) కార్యని ర్వహణాధికారిగా(ఈవో)గా సీసియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావు నియమితులయ్యారు. ఇటీవల వరకు ఈవోగా ఉన్న ధర్మారెడ్డి పలు అవకతవ కలకు



పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఆయన తిరుమల శ్రీవారి దర్శనం నుంచి అనేక అంశాల్లో తీసుకుని వచ్చిన మార్పులు భక్తుల మనోభావాలను దెబ్బతీసాయనే ఆరోపణలున్నాయి, తిరుమల ఆదాయం నుంచి తిరుపతి >>2

# గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం

### రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో గంజాయి స్మగ్లర్లు, సరఫ రాదారులపై ఉక్కుపాదం మోపుతామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఆడబిడ్డల భద్రతకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ విషయంలో మహిళా సంఘాల సూచనలు కుడా తీసుకుంటామని చెప్పారు. మహిళలపై అఘాయిత్యం చేయాలంటేనే భయపడేలా చర్యలుంటాయనాన్నరు. పోలీసు అధికారులపై కక్ష సాధింపు చర్యలు ఉండవన్నారు.తప్పు చేసిన వారిని గాడిలో పెట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు.పోలీసులు ప్రజల కోసం చట్ట ప్రకారమే పనిచేయాలని సూచించారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వేతనాలు,బకాయిల విషయంలో ఎన్నో ఇబ్బందులు పడ్డ పోలీసుల సమస్యలన్నింటి పరిష్కరిస్తామన్నారు.శాంతిభద్రతల అంశంలో ఇబ్బందులు కలిగించే అరాచకశక్తులను వదిలిపెట్టేది లేదన్నారు.సీఎం చంద్రబాబు అన్నట్లుగానే బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ రద్దు,అన్నా క్యాంటీన్లు పునరుద్దరణ,పెన్షనులు,సిల్క్ సర్వీసుల బిల్లులపై సంతకం చేసారన్నారు.గత ప్రభుత్వం మహిళలపై అరాచకంగా దాడులు జరిగాయన్నారు.తమ ప్రభుత్వ హాయంలో అటువంటి ఉండవన్నారు. ఏ రాజకీయ పార్టీ నేతలైన హద్దులు మీరి మాట్లాడటం సరికా దన్నారు. హోంమంత్రిత్వ శాఖకు మంచి గుర్తింపును ఇస్తానన్నారు. తనకు ఈ మంత్రి పదవిని ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# మరింత బాధ్యతతో ఐఎఎస్‌లు

## ఉన్నతాధికారులు విధివిధానాలు పాటించాలి: సిఎం చంద్రబాబు

విజయవాడ జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: ఐఎఎస్‌లు ఉన్నతాధికారులతో ఎప్పటికి గౌరవ భావంతో ఉంటాను, నిర్దేశిత బాధ్యతలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అధికారులు తమ విధివిధానాలు బాధ్యతల పరిధి దాటి వ్యవహరించిన పరిస్థితులు గుర్తుకు తెచ్చుకుంటే ఐఎఎస్ వ్యవస్థ ఇలా తయారు అయిందనే ఆవేదన కలుగుతుందన్నారు.అఖిల భారత సర్వీసులకు చెందిన కొందరు అధికారులు గత ఐదేళ్లలో వ్యవహరించిన తీరుపై రాష్ట్రంలోని తీవ్ర ఆగ్రహాన్ని, అసంతృప్తిని వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు బాధ్యతలను స్వీకరించిన సందర్భం లోను, పలువురు ఉన్నతాధికారులు తనను కలిసి అభినందిస్తున్న వేళ ఆయన చాలా నిష్కర్షగా వ్యాఖ్యానించారు.తాను ఈ అంశాలను వేటిని పట్టించుకోను,కక్షసాధింపులు ఉండవన్నారు.అయితే పరిధికి మించి తప్పులు చేసిన వారు ఆ పరిధిలో చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాలన్నారు. కొన్ని సందర్భాల్లో ఐఎఎస్, ఐపీఎస్ వంటి గౌరవప్ర దమైన సర్వీసులో ఉన్న అధికారులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తారని తాను భావించలేదన్నారు. పరిపాలన అంత అన్యాయంగా తయారవుతుందని తానెప్పుడూ అనుకోలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంపై అంత తీవ్రస్థాయిలో ప్రజల్లో అంత కసి, నిస్పృహ వచ్చాయంటే గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసకర, ప్రజావ్యతిరేక విధానాలే కారణమని, ఈ విషయంలో కొందరు ఐఎఎస్, ఐపీఎస్‌లకూ కీలకపాత్ర ఉందని ఆయన పేర్కొన్నారు. 'నాకేదో అన్యాయం జరిగిందన్న బాధ లేదు. నాకు జరిగిన అన్యాయం గురించి నేనెప్పుడూ మాట్లాడను. రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి మళ్లీ మీతో వివరంగా మాట్లాడతాను' అని వారికి స్పష్టంచేశారు. వ్యవస్థలను మళ్లీ పరిపాలన గాడిలో పెడతానని అన్నారు.పరిపాలన భ్రష్టుపట్టడంలో కొందరు అధికారులు పోషించిన పాత్రపై ఆయన తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విభాగాలన్నీ నిస్తేజ మయ్యాయని, వ్యవస్థలన్నీ గాడి తప్పాయని మండిపడ్డారు. 'గత ఐదేళ్లలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లు వ్యవహరించిన తీరు చాలా బాధించింది. చంద్రబాబుని కలిసేందుకు పుష్పగుచ్ఛాలతో వచ్చిన అధికారులందరినీ సీఎం కార్యాలయ భవనంలోని మొదటి అంతస్తు సమావేశ మందిరంలోకూర్చోబెట్టి మాట్లాడిన సందర్భంలో ఎంతో గాంభీర్యంగా మాట్లాడారు. గత ప్రభుత్వంలో అత్యంత వివాదాస్పద అధికారులుగా పేరుపొందిన శ్రీలక్ష్మి, పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్ కుమార్ వంటివారు ముందు వరుసలో, ఆయనకు సమీపంలోనే కూర్చున్నారు. చంద్రబాబు అధికారులను ఆద్దేశించి మాట్లాడుతూ 'నేను 1995 లో మొదటిసారి ముఖ్యమంత్రిని అయ్యాను. ఇక్కడున్న అధికారుల్లో కొందరు అప్పట్లో నాతో కలిసి బ్రహ్మాండంగా పనిచేశారు. దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.


శుక్రవారం అభినందించడానికి వచ్చిన ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు



### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుగా

# ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,జూన్14,ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియమితులైయ్యారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. ప్రస్తుత రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడుకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కిన నేపథ్యంలో గాజువాక నియోజకవర్గ నివాసితుడైన, బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావును తేదేపాఅధినేత నారాచంద్రబాబు నాయుడు రాష్ట్ర చీఫ్‌గా నియమించారు. 2014 ఎన్నికలలో గాజువాక ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా శ్రీనివాసరావు, 2019ఎన్నికలలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జనసేన,బిజేపి,తేదేపా కూటమి గాజువాక అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావు భారీ మెజార్టీతో గెలుపొందారు. గాజువాక వైసీపి అభ్యర్థి, రాష్ట్ర ఐటీ,భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై సుమారు 95వేల235 ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలు పొందిన ఎమ్మెల్యేగా పల్లా చరిత్ర సృష్టించారు. గాజువాక ఎమ్మెల్యేగా అనేక >>2

# ఘోర ప్రమాదం

### కృత్తివెన్నులో లారీ, కంటైనర్లు ఢీ

# ఆరుగురు దుర్మరణం

## సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి


రోడ్డు ప్రమాద దృశ్యం

### మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలంలో ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు.శుక్రవారం తెల్లవారు జామున ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.ఈ ఘటన పట్ల ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తీవ్రవిచారాన్ని వ్యక్తం చేసారు.మృతుల కుటుంబాలకు సహాయక చర్యలకు ఆదేశించారు.ఘటన పట్ల దిగ్భ్రాంతికి గురైన మంత్రి కొల్లు రవీంద్ర మృతుల కుటాంబాలొక్కింటి రూ.అయిద లక్షల నష్టపరిహారం ప్రకటించారు.నేటి ఉదయపు జాములో సుమారు అయిదుగంటల ప్రాంతంలో కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద హైవేపై లారీ,కంటైనర్లు ఢీకొన్నాయి.జిల్లాలోరి బంటుమిల్లి వైపు నుంచి, కంటైనర్ పుదుచ్చేరి నుంచి భీమవరం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు.మృతుల్లో ఇరు వాహనాల డ్రైవర్లుతో పాటు మరో నలుగురు ఉన్నారు. ఘటనా స్థలంలోనే ఐదుగురు చనిపోయారు.ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు చనిపోయారు. మృతులను కాకినాడ జిల్లా గొర్రపూడి గ్రామానికి చెందిన గండి దర్మవరపు ప్రసాద్(27), అమలాపురానికి చెందిన పేసింగు కనకరాజు (34),కాట్రేనికోనకు చెందిన చింతా లోపరాజు (32), మాగపు సోమరాజు(30),ఎస్,యనాంకు చెందిన రేవు నాగభూషణం(26),తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవరు అయ్యప్పన్(42)గా >>2

# ముంబాయి-విజయవాడ మధ్య నేటి నుండి విమాన సర్వీసు

**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త :**దేశ ఆర్థికరాజధాని ముంబాయి నుండి రాష్ట్రరాజధాని అమరావతికి విమానసర్వీసు శనివారం నుండి ప్రారంభం కానుంది. గన్నవరం -ముంబాయి మధ్య ఎయిరిండియా 180 సీట్ల సామర్థ్యం కల విమానసర్వీసును నడపేందుకు సిద్ధం >>2

### పాలిటెక్నిక్ తొలివిడత కౌన్సెలింగ్‌లో

# 35వేల సీట్లు భర్తీ

**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త :** పాలిటెక్నిక్ అడ్మిషన్‌ల ప్రక్రియలో తొలివిడత కౌన్సిలింగ్ ద్వారా రా ష్ట్రవ్యాప్తంగా 35,591సీట్లు భర్తీ చేసినట్లు సాంకేతిక విద్యాశాఖ ఇన్‌చార్జ్ కమీషనర్, అడ్మిషన్‌ల కన్వీనర్ బి.నవ్య తెలిపారు. పాలిటెక్నిక్ ప్రవేశపరీక్షలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,24,430మంది విద్యార్థులు అర్హత సాధించగా, 41,311మంది కౌన్సిలింగ్‌కు ప్రొసెసింగ్ పీజు చెల్లించినట్లు చెప్పారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తరువాత వీరిలో 38,348మంది విద్యార్థులు అర్హత సాధించారని, ఇందులో 36,758 మంది ఐచ్ఛికాలను ఎంపికచేసుకున్నట్లు ఆమె వివరించారు. కళాశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు శుక్రవారం నుండి ఎలాట్‌మెంట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ కోసం జూన్ 19వరకు గడువు ఉన్నప్పటికీ షెడ్యూల్ ప్రకారం శుక్రవారం నుండి తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులు సత్వరమే కళాశాలల్లో జాయిన్ అవ్వాలని లేకుంటే తరగతులు కోల్పోతారని హెచ్చరించారు. రాష్ట్రంలోని 88 ప్రభుత్వ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో 17,915సీట్లు ఉండగా, 12180 సీట్లు భర్తీ అయ్యాయని, 172 ప్రయివేటు పాలిటెక్నిక్‌లలో 62,313 సీట్లు ఉండగా తొలివిడతలో 23,411 సీట్లు భర్తీ అయినట్లు ఆమె వివరించారు.

# ఇచ్చిన మాట ప్రకారం హామీల అమలు: పవన్



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్డీయే పాలన అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.రాష్ట్రం గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏ విధమైన గుర్తింపునైతే పొందిందో అంతకు మించిన స్థాయిలో ఎన్డీఏ పాలనలో ఉంటుందన్నారు.సంక్షేమ,అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ పాలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ముందుకు సాగుతుందన్నారు.శుక్రవారం జనసేన రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పవన్ ఎన్డీఏ ఇచ్చిన హామీల అమలు మొదలైందన్నారు. ప్రభుత్వంలోకి రాగానే మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేస్తానని వాగ్దానం చేసామన్నారు.అన్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పదవి బాధ్యతలను స్వీకరించిన వెంటనే ఆ ఫైల్‌పై సంతకం చేసారన్నారు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు,సామాజిక పింఛన్లు రూ.4000లకు పెంపు,.అన్న క్యాంటీన్లు పునరుద్దరణ, స్కిల్ సెన్సస్ ఫైళ్ళపై ముఖ్యమంత్రి సంతకాలు చేసారన్నారు.ఆయన నిన్నటి ఎక్స్‌వేదికలో చేసిన పోస్టులో త్వరలోనే తాను జిల్లాల వారిగా అందరిని కలుస్తానని తెలిపారు. తన విజయానికి వారందించిన సహకారం మరువలేనిదన్నారు.మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తనకు అభినందనలు చెప్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనను అఖండ మెజారిటీతో గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలను ఈ నెల 20 తరువాత కలుస్తానన్నారు. ఆ తరువాత దశలవారిగా అన్ని గ్రామాల్లోను పర్యటిస్తా నన్నారు. ఇందుకు సంబం ధించిన షెడ్యూల్‌ను వెల్లడిస్తానన్నారు. తమ ప్రభుత్వానికి రాజకీ యాలతో సంబంధం లేదన్నారు. ప్రజలం దరికి సంక్షేమం ,అభివృద్ధి అందు తాయన్నారు. ఎవ్వరికి అన్యాయం జరిగినా తన దృష్టికి తీసుకుని వస్తే,వెంటనే స్పందించి న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదన్నారు. గత ప్రభుత్వ హయంలో కనీసం గ్రామీణ రహదారుల అభివృద్ధి జరుగలేదన్నారు.



ఉత్తర సిక్కిం ప్రాంతంలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటంతో బురదలో కూరుకుపోయిన వాహనాలు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

>> సంక్షేమ,అభివృద్ది కార్యక్రమాలతోపాటు, అనేక దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసి గాజువాక ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసారు. ముఖ్యంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉక్కు పరిరక్షణ కమిటీ చేసిన ఉద్యమానికి సంఘీభావం తెలిపుతూ వారం రోజులుపాటు నిరాహారదీక్షను చేపట్టి ఉక్కు కార్మికులు,నిర్వాసితులకు ఒక భరోసాని కల్పించారు. దీంతో సరైన నాయకుడు పల్లా అంటూ పల్లాపై నమ్మకాన్ని ప్రదర్శించి, ఎన్నికలలో భారీ మెజార్టీని అందించారు. విశాఖలో పార్టీ కష్టకాలంలో అండగా ఉండడంతో ఆయనకు ఈ విజయంతక్కిందని పార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం పల్లాను ఆర్థికంగా, ఆస్తిపాస్తులపై ఇబ్బందులకు గురి చేయడంతోపాటు, గాజువాక ప్రధాన కూడలి వద్ద నిర్మిస్తున్న భవనాన్ని అధికార మదంతో, రాజకీయ కక్షతో నేలమట్టం చేసిన, ఎటువంటి జంకుబెంకు లేకుండా పార్టీకే కట్టుబడి ఉన్నారు. ఒక దశలో విశాఖ మేయర్ పదవిని ఎరచూపి పల్లాను లోబర్చు కోవాలని వైకాపా ప్రభుత్వం ఎత్తుగడకు పల్లా బ్రేకులు వేయడంతోపాటు నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడలలో నడవడంతో పార్టీలో మరింత మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాకుండా గతంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పల్లాకు అత్యున్నతమైన స్థానం కల్పిస్తామని పల్లాకు మాట ఇవ్వడం, అదే మాటగా ఆయనకు ఈ పదవి రావటంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. బీసీవర్గం యాదవ కులానికి చెందిన పల్లా ఎన్నిక పట్ల రాష్ట్రంలోని యాదవ సామాజిక వర్గం ఆనందం వ్యక్తం చేస్తుంది. కాగా తేదేపా రాష్ట్ర అధ్యక్షుడుగా పల్లాకు కీలక పదవి వరించడంతో సి.యం చంద్రబాబు, నారా లోకేష్,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులకు కృతజ్ఞతలను తెలుపుతూ పల్లా శ్రీనివాసరావు ట్వీట్ చేసారు.

## టిటిడి ఇఒగా శ్యామలరావు నియామకం

>> నగర పాలక సంస్థకు నిధులను కేటాయించారనే అభియోగాలను ఎదుర్కొన్నారు.చివరి న్యాయస్థానం జోక్యంతో ఆయన నిర్ణయాలు వెనక్కి తీసు కున్నారు.మీడియా పట్ల ఆయన అనుచిత ప్రవర్తనపై విమర్శలున్నాయి.చంద్రబాబు ప్రభుత్వం ఆయనను పదవినుంచి తొలిగించింది.దీంతో ఆయన సెలవుపై వెళ్ళిపోయారు.ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రస్తుతం విద్యాశాఖాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్యామల రావును ప్రభుత్వం నియమించింది.శ్యామలరావు గతంలో ఇరిగేషన్ ప్రత్యేక ప్రధానకార్యదర్శిగా వ్యవహరించారు.హైకోర్టు ప్రభుత్వంపై దాఖలైన పలు కేసుల్లో ఆయన కోర్టులో ప్రభుత్వ ప్రధానిగా వ్యవహరించారు.

## ముంబాయి-విజయవాడ మధ్య నేటి నుండి విమాన సర్వీసు

>> అయ్యింది. శనివారం నుండి ప్రతిరోజూ సాయంత్రం 3.55 గంటలకు ముంబాయిలో బయలుదేరే ఏవన్ 598 నెంబర్ సర్వీసు 5.45గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని తిరిగి ఇక్కడి నుండి 7.10 గంటలకు బయలుదేరి 9గంటలకు ముంబాయి చేరుకుంటుంది. శని వారం సాయంత్రం గన్నవరం విమానాశ్ర యంలో ఈసర్వీసును బందరు యంపి బలశౌరి ప్రారంభిస్తారని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

# డిప్యూటీ పవన్, అనిత హోం

>>శాఖను ఆనం రామనారాయణరెడ్డికి, అనగాని సత్యప్రసాద్‌కు రెవెన్యూ,స్టాంపులు, రిజిస్ట్రేషన్లు,కొలుసు పార్థసారధికి గృహనిర్మాణ, సమాచార శాఖలను, డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామికి సాంఘిక సంక్షేమం,గ్రామ సచివాలయం.గ్రామ వాలంటీర్ల శాఖను కేటాయించారు.ఇంధన శాఖను మంత్రి గొట్టిపాటి రవికి,పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖలను కందుల దుర్గేష్‌కు కేటాయించారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖను గుమ్మడి సంధ్యారాణికి, రోడ్లు,భవనాల శాఖలు,ఇన్‌ఫ్రాస్టెక్చర్, పెట్టుబడుల శాఖల మంత్రిగా బిసి జనార్దన్‌రెడ్డి, టీజీ భరత్‌కు పరిశ్రమలు, వాణిజ్యం,ఆహారశుద్ధి శాఖలను కేటాయించారు.బిసి సంక్షేమం, వెనుకబడిన తరగతల సంక్షేమం, హండ్యూలమ్స్, టెక్స్‌టైల్స్ శాఖలను ఎస్.సవితకు,వాసంశెట్టి సుభాష్‌కు కార్మిక సంక్షేమం,ఫ్యాక్టరీలు, బాయిలర్స్,ఆరోగ్యబీమా శాఖలను ఎంఎస్ ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపోర్‌మెంట్, రిలేషన్స్‌లను కొండపల్లి శ్రీనివాస్, ట్రాన్స్‌పోర్ట్, యువజన,క్రీడల శాఖలను మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి కేటాయించారు.మంత్రి పదవుల కేటాయింపు సందర్భంలో సీఎం చంద్రబాబు నాయుడు వారికికలాదేశాలు జారీ చేసారు.ప్రతి మంత్రి తన మంత్రిత్వశాఖపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.మంత్రులు అధి కారులతో పూర్తి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం సఫలమయ్యే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు, మంత్రులందరికి సీఎం చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు.

## రాష్ట్ర మంత్రులు వారి శాఖల వివరాలు

1.చంద్రబాబునాయుడు,ముఖ్యమంత్రి: జీఏడీ,లా అండ్ ఆర్డర్, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ మంత్రిత్వ శాఖలు
2.పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రి: పంచాయతీరాజ్.,గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు అటవీ,సైన్స్, అండ్ టెక్నాలాజీ శాఖలు
3.పయ్యావుల కేశవ్ : ఆర్థిక శాఖ,ప్రణాళిక,కమర్షియల్ ట్యాకెస్స్,శాసనసభా వ్యవహారాలు
4.నారా లోకేష్: మానవ పనులు అభివృద్ధి,ఐటి కమ్యూనికేషన్ల శాఖలు
5. కింజరపు అచ్చెన్ననాయుడు: వ్యవసాయం. సహకార శాఖ,మార్కెటింగ్,పశుసంవర్ధక శాఖ,డెయిరీ డెవలప్‌మెంట్,మత్స్యశాఖలు
6.కొల్లు రవీంద్ర : గనులు, ఎక్సైజ్‌శాఖ,
7.నాదెండ్ల మనోహర్: పౌరసరఫరాల శాఖ,
8. పొంగూరు నారాయణ: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్,శాఖ,
9. వంగలపూడి అనిత: హోంశాఖ,విపత్తుల నిర్వహణ
10.సత్యకుమార్ యాదవ్: ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ,మెడికల్ ఎడ్యుకేషన్
11.నిమ్మల రామానాయుడి: జలవనరులు అభివృద్ధిశాఖ,
12. ఎన్ఎండీ ఫరూక్: న్యాయ,మైనార్టీ సంక్షేమం
13ఆనం రామనారాయణరెడ్డి: దేవాదాయశాఖ
14,అనగాని సత్యప్రసాద్: రెవన్యూ,స్టాంపులు,రిజిస్ట్రేషన్లు
15.కొలుసు పార్థసారధి: గృహనిర్మాణ,సమాచార శాఖ
16.డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి: సాంఘిక సంక్షేమం,గ్రామ సచివాలయం.గ్రామ వాలంటీర్ల శాఖ
17.మంత్రి గొట్టిపాటి రవి: ఇంధన శాఖ
18.కందుల దుర్గేష్: పర్యాటక,సాంస్కృతి,సినిమాటోగ్రఫీ శాఖలు
19.గుమ్మడి సంధ్యారాణి : స్త్రీ శిశు సంక్షేమ శాఖ
20. బిసి జనార్దన్‌రెడ్డి: రోడ్లు,భవనాల శాఖలు,ఇన్‌ఫ్రాస్టెక్చర్,పెట్టుబడుల శాఖలు
21.టీజీ భరత్‌కు పరిశ్రమలు: వాణిజ్యం,ఆహారశుద్ధి శాఖలు
22 ఎస్.సవిత: బిసి సంక్షేమం,వెనుకబడిన తరగతల సంక్షేమం,హండ్యూలమ్స్,టెక్స్‌టైల్స్ శాఖలు
23 వాసంశెట్టి సుభాష్: కార్మిక సంక్షేమం,ఫ్యాక్టరీలు,బాయిలర్స్,ఆరోగ్యబీమా శాఖలు
24.కొండపల్లి శ్రీనివాస్: కార్మిక సంక్షేమం,ఫ్యాక్టరీలు,బాయిలర్స్,ఆరోగ్యబీమా శాఖలను ఎంఎస్ఎంఇ.,సెర్ఫ్, ఎన్ఆర్ఐ ఎంపోర్‌యెంట్,రిలేషన్స్,శాఖలు
25.మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి: యువజన,క్రీడల శాఖ



శుక్రవారం ఇటలీలోని అపులియాలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# పరస్పర సహకారం

>> జెలెన్‌స్కీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, పోప్‌ఫ్రాన్సిస్‌లతో సమావేశం అయ్యారు. ఈనేతలందరితోనూ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ప్రధానిమోడీ, పోప్ ఫ్రాన్సిస్‌లు ఇరువురూ పరస్పరం ఆలింగనంచేసుకోవడం అత్యంత అరుదైన సన్నివేశంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పటిష్టంచేసుకోవాలని భారత్ కృషిచేస్తోందని ఈసందర్భంగా మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి స్పష్టంచేసారు. మానవతాదృక్పథంతో వ్యవహరించి శాంతి చర్చల ద్వారాను, దౌత్యమార్గంలోనే రెండుదేశాలమధ్య శాంతియుత వాతావరణం ఏర్పాటుచేసుకోవాలని భారత్ ఇప్పటికీ విశ్వసిస్తోందని జెలెన్‌స్కీకి చెప్పారు. ఫ్రాన్స్ అధ్యక్షుడితో జరిగిన సమావేశంలో రక్షణరంగం, అణురంగం, అంతరిక్షం, విద్యారంగం, వాతావరణ కార్యాచరణ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా, సంక్లిష్ట టెక్నాలజీల్లో పరస్పరం కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. అనేక అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపైనా వీరిద్దరిమధ్య చర్చకు వచ్చినట్లు విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అలాగే మొదటిరోజు సమావేశంలోనే ఉక్రెయిన్‌కు 50 బిలియన్ డాలర్లరుణాన్ని ఇవ్వాలని అమెరికాప్రతిపాదించింది. ఈ మొత్తం రష్యాను స్తంభింపచేసిన ఆస్తులనుంచే ఇవ్వాలని ప్రతిపాదించారు. ప్రారంభ సదస్సులో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మాట్లాడుతూ దక్షిణ ఇటలీని ఎంచుకోవడానికి ప్రధాన కారణం గ్లోబల్ సౌత్‌వైపు తమ లక్ష్యం ఉందని తెలియజెప్పడానికేనని అన్నారు. అపూలియాలో సదస్సు నిర్వహించడానికి ప్రత్యేక అంశం ఏదీలేదని, అపూలియా దక్షిణ ఇటలీ ప్రాంత నగరం అని అందువల్లనే ప్రపంచం చూపు దక్షిణాదివైపు అన్న లక్ష్యంతో జి7 కూటమి సదస్సును ఇక్కడే నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. భారత్ ఇటలీమధ్య ద్వైపాక్షిక బంధం పటిష్టంగా ఉంది. యూరోపియన్ యూనియన్‌లో రెండు దేశాలమధ్య జరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్యం 15 బిలియన్ డాలర్లవరకూ ఉంటుంది. అలాగే బ్రిటన్, భారత్‌లమధ్య జరిగే స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం బ్రిటన్ సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత పూర్తిస్థాయిలో ఒక కొలిక్కి వస్తుందని ఇరు వురునేతలు అంగీకరించారు. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్‌ప్రధానిమోడీలమధ్య వాణిజ్యం, రక్షణబంధం, పెట్టుబడుల పరంగా పూర్తిస్థాయిలో చర్చలు జరిగాయి.

# నీట్‌పై విచారణ : కేంద్రం, ఎన్టీయేకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, జూన్ 14:** నీట్‌పరీక్షలునిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. ఈ పరీక్షల లీకేజి కేసుకు సంబంధించి సిబిఐ దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలయిన పిటిషన్‌పై స్పందించిన సుప్రీం కేంద్రం, ఎన్టీఏలకు నోటీసులు జారీచేసి వివరణ ఇవ్వాలనికోరింది. పేపర్ లీకేజితోపాటు నీట్ అండర్‌గ్రాడ్యుయేట్ 2024 పరీక్షల్లో అనేకఅవకతవకలు జరిగాయని పిటిషనర్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై కేంద్రం, ఎన్టీయే వివరణ లేకుండా ఏకపక్షంగా సిబిఐ దర్యాప్తునకు ఉత్తర్వులు జారీచేయలేమని వెల్లడించింది. జస్టిస్ సందీప్ మెహతా అధ్యక్షతన ఉన్న బెంచ్ విచారణలో ఎన్టీయే తన జవాబును దాఖలుచేస్తుందని, తాజాగా దాఖలయిన సిబిఐ, సిట్ దర్యాప్తులపైనా ఎన్టీయే స్పందిస్తుందని, రెండువారాల్లోపు స్పష్టమైన వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేసినట్లు న్యాయమూర్తులు తెలిపారు. పిటిషన్‌ను పరిశీలిస్తామని, ఎక్స్‌పార్టీ ఉత్తర్వులుఇవ్వలేమని సిబిఐ దర్యాప్తుచేయాలని ఎక్స్‌పార్టీ ఉత్తర్వులు ఇవ్వాలా అదేనా మీ భావన అని వెకేషన్ బెంచ్ జస్టిస్ విక్రమ్‌నాథ్ పిటిషనర్ న్యాయవాదిని ప్రశ్నించారు. అంతేకాకుండా బీహార్‌పోలీసులు ఈ కేసులో దర్యాప్తుప్రగతికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరిన పిటిషన్‌ను కూడా సుప్రీం కొట్టివేసింది. మీ పిటిషన్లలో అన్ని ఆరోపణలు మీరే చేసారు. వారికి వివరణకోసం రెండు వారాలు గడువు ఇచ్చామని, వారి స్పందన తర్వాత విచారణజరుగుతుందని అన్నారు. పరీక్ష రద్దుచేయాలని, సిబిఐ, సిట్ దర్యాప్తుచేయాలని దాఖలయిన అన్ని పిటిషన్లను జులై 8వ తేదీ తర్వాత విచారణచేస్తామని బెంచ్ న్యాయమూర్తులుప్రకటించారు. గతంలోకూడా సుప్రీంకోర్టు పరీక్షలను రద్దుచేయాలని, కౌన్సెలింగ్‌ప్రక్రియను నిలిపివేయాలన్న పిటిషన్లను కొట్టివేసింది. 1563 మంది అభ్యర్థుల స్కోర్‌కార్డులను సుప్రీంకు సమర్పించిన తర్వాత నీట్ అండర్‌గ్రాడ్యుయేట్‌పరీక్షను రద్దుచేయాలేమని ప్రకటించింది. ఈ అభ్యర్థులు మళ్లీపరీక్షకు హాజుకావాల్సి ఉంటుందని, ఈనెల 23వ తేదీ నిర్వహిస్తామని ఎన్టీయే సుప్రీంకు పిటిషన్ దాఖలుచేసింది. జూన్30వ తేదీ ఈ రీపరీక్ష ఫలితాలు వెల్లడి అయ్యేంతవరకూ కౌన్సెలింగ్‌ను కొనసాగించాలని సుప్రీంను ఎన్టీయే కోరింది.

## వారం - వర్జ్యం

తేది : 15-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
నవమి రా. 2.33,
ఉత్తర ఉ. 8.13,
వర్జ్యం సా. 5.40-7.28,
దు. ఉ. 5.41-7.22,
శుభ సమయం : ఉ. 7.30-8.20,
సా. 7.40-8.15
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమపడ్డా ఆశించిన ఫలితం కష్టమే. గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**వృషభం :** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** బంధువులు నుండి విలువైన సమాచారం అందుతుంది. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** ఋణాలు తీరతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. గృహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు కొంతర వరకు తీరుతాయి.

**తుల :** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా వత్తిడులు పెరిగినా అధిగమిస్తారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు. కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన విరోదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**కుంభం:** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం :** నూతన వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అన్నిపథకాలను పునరుద్ధరిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** నాపై నమ్మకంతో అత్యంత కీలకమైన వ్యవసాయశాఖ మంత్రిగా నన్ను నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు అని రాష్ట్ర వ్యవసాయశాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు సేవచేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అని అన్నారు. చంద్రబాబు తనకు అప్పగించిన బాధ్యతను అంత:కరణ శుద్ధితో నిర్వహించి ప్రతిక్షణం రైతన్నల సంక్షేమానికి, రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి పాటుపడతానని అన్నారు. గత 5ఏళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం వ్యవసాయశాఖను భ్రష్టుపట్టించిందన్నారు. రానున్న 5 ఏళ్లలో రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి పాటుపడతామని, విత్తనం నుంచి విక్రయం వరకు రైతన్నలకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. రైతుల ఆదాయం పెంపొందించటానికి కృషిచేస్తానని తెలిపారు.గత టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులకు అందించిన సబ్సిడీ యంత్రాలు, యంత్ర పరికాలు, మైక్రో ఇరిగేషన్ వంటి అన్ని పథకాలను పునరుద్ధరిసామని తెలిపారు.

# అరుంధతీరాయ్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదం

**న్యూఢిల్లీ, జూన్ 14:** ప్రముఖ రచయిత్రి హక్కుల కార్యకర్త అరుంధతీరాయ్‌నుప్రాసిక్యూట్‌చేసేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా అనుతులు మంజూరుచేసారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంపరిదిలో ఆమెపై నమోదయిన కేసులో విచారణచేసేందుకు ఢిల్లీ ఎల్జీ సక్సేనా ఆదేశాలిచ్చారు. కాశ్మీర్‌లో విభిన్న గ్రూపులను రెచ్చగొట్టేవిదంగా కాశ్మీర్‌ను భారత్‌నుంచి వేరుచేయడం ఒక్కటే మార్గమని చెపుతూ చేసినప్రసంగాలపై 2010లోనే ఆమెపై కేసులునమోదుచేసారు. అదేవిధంగా కాశ్మీర్ సెంట్రల్‌యూనివర్సిటీలో అంతర్జాతీయ న్యాయశాస్త్రంప్రొఫెసర్‌గా ఉన్న షేక్‌షౌకత్ హుస్సేన్‌పైనా కేసులు నమోదుచేసారు. న్యూఢిల్లీలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కోర్టు ఉత్తర్వులమేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలుచేసారు. సుశీల్‌పండిట్ అనే కాశ్మీర్ కార్యకర్త 2010 అక్టోబరు 28వ తేదీ ఈ ఫిర్యాదుచేసారు. అరుంధతీరాయ్, షౌకత్‌హుస్సేన్ ఇద్దరూ కూడా ఆజాది ఒక్కటే మార్గం అన్న థీమ్‌తో 2010 అక్టోబరు 21వ తేదీ ఎల్టీజీ ఆడిటోరియంలో సదస్సు నిర్వహించారు. ఆ సదస్సులో వీరిద్దరూ కూడా రెచ్చగొట్టే ప్రసంగాలుచేసారని, భారత్ నుంచి కాశ్మీర్‌ణు వేరుచేయడం ఒక్కటే మార్గమని చెపుతూ ప్రసంగాలుచేసారని పండిట్ ఫిర్యాదుచేశారు. ఈసదస్సులతో వీరిద్దరితోపాటు కాశ్మీరీ వేర్పాటువాది సయ్యద్ ఆలిషా గిలానీ, ఢిల్లీ వర్సిటీ మాజీ అధ్యాపకుడు ఎస్ఎఆర్ గిలాని, హక్కుల కార్యకర్త వరవరరావులు కూడాప్రసంగించారు. అయితే ఈముగ్గురూ కూడా చనిపోయారు. వీరి ప్రసంగాలు దేశంలో వేర్పాటువాదాన్ని రెచ్చగొట్టేవిధంగా ఉన్నాయని సుశీల్‌పండిట్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని 2010 నవంబరులో ఆదేశాలిచ్చింది. 2023 అక్టోబరులో రాజ్‌భవన్ వీరిని ప్రాసిక్యూట్‌చేయవచ్చని అనుమతినిచ్చింది. సిఆర్‌పిసి 196, ఐపిసి 153ఎ, 153బి సెక్షన్లకింద వీరిని విచారించవచ్చని అనుమతులిచ్చింది.



# ఆరుగురు దుర్మరణం

>> గుర్తించారు. ప్రమాద పమయంలో కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు వెళ్తున్న లారీలో డ్రైవ రుతో పాటు 10మంది ప్రయాణికులున్నారు. కంటైనర్ డ్రైవర్‌తో పాటు ఓ ప్రయాణికు డున్నారు. కర్రలలోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు సమా చారం. చేపలు పట్టేందుకు వెళ్తూ వీరంతా ప్రమాదానికి గురైనట్లు పోలీసులు వెల్లడిం చారు.ఈ ఘటనపై కృత్తివెన్ను పోలీసులు కేసు నమోదు చేసారు.మృతుల శవాలను పోస్టు మార్టమ్ నిమిత్తం మచిలీపట్టణం బోధనాస్పత్రికి తరలించారు.ఘోర దుర్ఘటన పట్ల మాజీ సీఎం జగన్ తీవ్ర సంతాపం ప్రకటించారు.పార్టీ తర పున వారిని ఆదుకుంటామన్నారు.ఘటనలో మత్స్యవృత్తికారుల మరణంకలిచివేసిందని, వా రికి అన్నివిధాలుగా అండగా ఉంటామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ ఘటన పట్ల ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర విచారం వ్యక్తం చేసారు.

### SINGAM KUIL ORANGE FRIDAY — DrawDate on:14/06/24

| DAY - SINGAM SERIES Dr No:243 | DAY - KUIL SERIES Dr No:243 |
|---|---|
| 1st Prize Rs.100000/- 041342 | 1st Prize Rs.100000/- 267512 |
| 2nd Prize Rs.7000/- 27667 | 2nd Prize Rs.7000/- 66462 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07372 23938 26275 31370 37941 | 06440 09125 21765 39741 50455 |
| 50028 84295 90703 91290 95865 | 61036 65162 76649 79955 96121 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0041 1285 1924 5008 6198 7110 7917 | 0864 1012 1104 1184 2531 4154 4196 |
| 8193 8822 9680 | 4508 6285 8104 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0068 0472 1494 1895 1968 2285 2870 | 1099 1150 2911 3359 3686 4503 4895 |
| 4797 5797 9659 | 5111 8741 9711 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1650 3379 4495 6081 7406 8931 | 0016 1913 3279 4666 6089 7672 9022 |
| 0309 1913 3621 4897 6122 7409 8992 | 0058 2049 3333 4804 6267 7775 9086 |
| 0393 2005 3632 5091 6222 7547 9005 | 0070 2050 3484 4849 6306 7802 9098 |
| 0422 2419 3725 5114 6261 7611 9026 | 0205 2137 3674 4893 6498 7808 9195 |
| 0701 2547 3797 5170 6262 7786 9074 | 0218 2230 3727 4906 6572 7832 9229 |
| 0967 2610 3806 5241 6283 7873 9328 | 0580 2263 3803 5103 6751 7976 9300 |
| 0991 2680 3829 5352 6724 8009 9361 | 1151 2317 3813 5136 6899 8106 9472 |
| 1003 2740 3856 5364 6916 8093 9448 | 1202 2409 3983 5242 6943 8158 9679 |
| 1014 2749 3933 5412 6937 8225 9526 | 1249 2682 4263 5286 6960 8170 9729 |
| 1166 2936 4014 5451 7052 8445 9657 | 1669 2761 4289 5516 6979 8673 9852 |
| 1201 2999 4048 5470 7154 8451 | 1741 2773 4414 5589 7075 8716 |
| 1449 3005 4051 5735 7222 8578 | 1751 2860 4438 5781 7115 8784 |
| 1508 3105 4250 6015 7250 8607 | 1865 3129 4552 5795 7467 8805 |
| 1509 3244 4303 6056 7319 8835 | 1886 3170 4639 5827 7654 8894 |
| 1533 3258 4430 6058 7321 8927 | 1898 3229 4645 6022 7664 8953 |

### ROSA DEAR GOLD FRIDAY — DrawDate on:14/06/24

| DAY - ROSA SERIES Dr No:243 | DAY - DEAR SERIES Dr No:243 |
|---|---|
| 1st Prize Rs.100000/- 676176 | 1st Prize Rs.100000/- 738879 |
| 2nd Prize Rs.7000/- 70514 | 2nd Prize Rs.7000/- 99245 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11949 30007 42400 51499 67855 | 30245 31116 38689 42376 59635 |
| 70748 73759 80037 82206 92229 | 61418 68265 76468 76620 96220 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0212 1800 2947 3548 3674 4890 6039 | 0442 0740 1027 2839 4154 4279 4732 |
| 8226 8499 9954 | 5056 7095 7940 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0033 0255 1553 6756 6862 7190 7216 | 1060 1852 2423 2544 3744 3868 5685 |
| 8844 8853 9998 | 7301 7688 8281 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0135 2010 3776 5137 6608 8010 9556 | 0024 1843 3191 4397 6385 7980 9287 |
| 0241 2044 3914 5235 6636 8062 9628 | 0047 1870 3193 4653 6495 8064 9327 |
| 0549 2065 3960 5246 6673 8119 9650 | 0288 2039 3246 5010 6671 8078 9338 |
| 0562 2100 4356 5332 6887 8234 9746 | 0417 2053 3262 5242 6739 8283 9416 |
| 0877 2180 4374 5407 6927 8268 9899 | 0477 2060 3400 5265 6820 8323 9586 |
| 0894 2284 4620 5440 6950 8411 9903 | 0541 2336 3604 5489 6904 8409 9640 |
| 0902 2477 4636 5832 6979 8522 9914 | 0631 2375 3626 5575 7091 8754 9785 |
| 1081 2612 4651 5904 7058 8698 9926 | 0635 2499 3650 5688 7139 8799 9852 |
| 1176 2667 4714 5958 7319 8810 9931 | 0907 2535 3683 5902 7415 8868 9876 |
| 1253 2698 4805 6037 7322 8842 9976 | 1023 2556 3900 5958 7445 8885 9932 |
| 1314 2791 4823 6210 7413 8931 | 1066 2638 4081 5990 7450 8934 |
| 1587 2978 4952 6384 7567 8986 | 1155 2696 4192 5999 7726 8996 |
| 1662 3003 4955 6391 7655 9060 | 1232 2742 4202 6124 7885 9015 |
| 1695 3547 4980 6576 7668 9488 | 1727 2990 4243 6255 7932 9094 |
| 1871 3677 5110 6578 7764 9507 | 1787 3076 4371 6289 7935 9112 |

### THANGAM VAIRAM CHARM FRIDAY — DrawDate on:14/06/24

| DAY - THANGAM SERIES Dr No:243 | DAY - VAIRAM SERIES Dr No:102 |
|---|---|
| 1st Prize Rs.100000/- 389738 | 1st Prize Rs.50000/- 948164 |
| 2nd Prize Rs.7000/- 65946 | 2nd Prize Rs.7000/- 93979 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04903 13091 29292 37600 46897 | 11971 13408 17525 28365 45551 |
| 53360 70738 77362 86501 89561 | 47834 54523 60486 61708 72785 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0339 0462 1285 1552 2223 3005 3074 | 2398 3860 6311 6700 7411 7588 7981 |
| 6131 8822 9541 | 8174 8872 9707 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1447 2385 3203 3629 5312 5828 7609 | 0352 3176 3309 3897 5156 8137 9134 |
| 8972 9194 9464 | 9385 9903 9945 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0070 1597 3287 4324 5738 6760 8492 | 0049 1317 3516 4795 6031 7270 8385 |
| 0173 1702 3364 4337 5771 6766 8748 | 0059 1800 3622 4897 6088 7285 8817 |
| 0210 1828 3403 4593 5798 6980 9104 | 0103 1854 3824 4980 6233 7322 8820 |
| 0266 1851 3466 4612 5802 7246 9129 | 0323 1936 3829 5076 6247 7383 8948 |
| 0330 1866 3497 4616 5952 7254 9345 | 0398 2118 3856 5321 6421 7393 9106 |
| 0406 1872 3548 4626 6097 7452 9412 | 0436 2148 4087 5430 6455 7644 9231 |
| 0604 2105 3593 4724 6198 7474 9488 | 0543 2273 4135 5437 6459 7654 9439 |
| 0660 2132 3632 4915 6214 7838 9662 | 0630 2411 4195 5547 6479 7656 9496 |
| 0933 2733 3723 5170 6217 7934 9703 | 0759 2413 4313 5586 6489 7931 9686 |
| 0970 2787 3866 5190 6369 8006 9736 | 0930 2440 4344 5617 6586 8042 9871 |
| 1251 2891 3946 5206 6419 8033 | 0975 2529 4404 5642 6786 8140 |
| 1404 2930 4003 5350 6571 8120 | 0998 2774 4581 5655 6992 8153 |
| 1420 3082 4016 5371 6608 8153 | 1217 2806 4649 5816 7006 8165 |
| 1520 3222 4128 5394 6638 8350 | 1272 2825 4765 5870 7129 8237 |
| 1554 3231 4200 5578 6649 8403 | 1300 3110 4774 5988 7133 8301 |

### NALLANERAM MANI CHARM FRIDAY — DrawDate on:14/06/24

| DAY - NALLANERAM SERIES Dr No:243 | DAY - MANI SERIES Dr No:102 |
|---|---|
| 1st Prize Rs.50000/- 259600 | 1st Prize Rs.50000/- 315326 |
| 2nd Prize Rs.7000/- 33978 | 2nd Prize Rs.7000/- 89158 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00110 17544 32983 34979 47472 | 02170 07334 38185 42242 53711 |
| 61398 68626 79221 83118 93767 | 57714 75735 76110 85870 90805 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0113 1844 3773 3872 4988 5747 6586 | 0839 1169 2816 2833 3158 5359 6167 |
| 8503 8523 9646 | 7332 8570 9442 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1140 1776 1914 2647 3276 4006 5601 | 1122 1865 3483 3576 3628 5310 5751 |
| 5700 8351 8623 | 9048 9103 9462 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1204 2580 4356 5053 7446 9513 | 0097 1800 3100 4871 6389 7533 8869 |
| 0107 1275 2835 4406 5125 7524 9602 | 0116 2038 3303 5071 6560 7679 8922 |
| 0228 1372 2901 4411 5206 7799 9611 | 0253 2095 3572 5093 6562 7707 9003 |
| 0251 1425 2919 4528 5386 7888 9654 | 0350 2181 3627 5191 6628 8034 9084 |
| 0427 1514 3047 4529 5469 7896 9698 | 0454 2275 3652 5248 6832 8168 9406 |
| 0550 1623 3094 4687 5587 8100 9707 | 0500 2340 3717 5525 6875 8169 9437 |
| 0706 1700 3133 4702 5652 8277 9725 | 0724 2414 3799 5683 6999 8195 9605 |
| 0790 1797 3213 4704 5917 8518 9758 | 0858 2418 3914 5692 7057 8271 9696 |
| 0817 2041 3430 4707 6012 8558 9870 | 0927 2633 3955 5844 7156 8286 9769 |
| 0890 2067 3477 4728 6326 8646 9972 | 0942 2740 4106 5853 7169 8323 9821 |
| 0904 2076 3487 4853 6516 8783 | 1270 2842 4299 5953 7227 8398 |
| 0917 2183 3535 4884 6643 8898 | 1449 2865 4555 5968 7351 8433 |
| 0965 2267 3674 4905 6781 9094 | 1468 2869 4672 6037 7430 8569 |
| 1073 2462 3969 4981 6879 9096 | 1530 2937 4804 6292 7467 8636 |
| 1177 2570 4223 5006 7435 9135 | 1762 2963 4870 6307 7530 8642 |

### KUMARAN VISHNU STORM FRIDAY — DrawDate on:14/06/24

| DAY - KUMARAN SERIES Dr No:243 | DAY - VISHNU SERIES Dr No:243 |
|---|---|
| 1st Prize Rs.50000/- 926303 | 1st Prize Rs.50000/- 452415 |
| 2nd Prize Rs.7000/- 74561 | 2nd Prize Rs.7000/- 37976 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06670 11577 18915 38773 61688 | 03640 05667 14932 43849 45400 |
| 76831 80925 89477 92843 96751 | 53671 56713 61121 65595 65893 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0980 0982 1065 3404 4056 5000 5131 | 1358 2230 3104 3184 4460 4843 5498 |
| 6088 9402 9553 | 5690 7424 8083 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1125 1153 1608 1831 2012 5336 6896 | 0277 0584 0659 1115 2925 3416 4962 |
| 7189 8024 8414 | 7253 8339 8721 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 2241 3135 4877 6142 7365 9068 | 0111 1574 3454 4593 6123 7674 9012 |
| 0367 2307 3193 4941 6187 7491 9134 | 0240 1606 3471 4707 6229 7695 9033 |
| 0646 2341 3339 5070 6408 7533 9157 | 0253 1731 3547 4737 6298 7840 9132 |
| 0744 2393 3412 5161 6621 7566 9164 | 0582 1814 3607 4762 6429 7862 9387 |
| 0936 2476 3805 5189 6806 7714 9273 | 0776 1926 3644 5112 6637 7986 9516 |
| 1203 2565 3822 5203 6824 7871 9457 | 0791 2210 3734 5211 6649 8031 9520 |
| 1325 2580 3901 5337 6849 7957 9470 | 0941 2723 3798 5243 6677 8145 9585 |
| 1439 2703 4099 5380 6931 7987 9501 | 0994 2804 3985 5268 6925 8222 9617 |
| 1706 2766 4316 5437 6953 8327 9680 | 1052 3241 4036 5292 6932 8633 9749 |
| 1709 2771 4333 5514 7246 8344 9840 | 1270 3265 4046 5358 7023 8683 9771 |
| 1807 2796 4374 5556 7252 8426 | 1362 3278 4229 5512 7028 8828 |
| 1865 2815 4479 5834 7275 8448 | 1390 3291 4383 5617 7171 8876 |
| 1871 2992 4578 5893 7280 8726 | 1447 3306 4493 5636 7226 8878 |
| 1920 3007 4590 5934 7284 8939 | 1470 3315 4516 5747 7410 8902 |
| 1943 3081 4737 5997 7361 8966 | 1512 3333 4544 5796 7602 8961 |

### SWARNALAXMI LION DIAMOND FRIDAY — DrawDate on:14/06/24

| SWARNALAXMI SERIES Dr No:243 | DAY - LION SERIES Dr No:102 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173343 | 1st Prize Rs.50000/- 948139 |
| 2nd Prize Rs.7000/- 27274 | 2nd Prize Rs.7000/- 59849 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16659 27901 38714 49626 51354 | 15413 26559 37542 37864 48527 |
| 62261 73488 84204 95402 95789 | 59136 61537 72491 83171 94375 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0815 4225 5166 5662 5912 7813 9049 | 0057 1297 1579 2767 2929 3844 5483 |
| 9603 9628 9998 | 6914 7055 7779 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0109 0559 1526 2121 2431 2773 5151 | 0136 1304 3732 4542 5308 5792 6141 |
| 5611 5816 9298 | 8114 8555 8859 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0128 2063 2983 4376 5491 7519 9285 | 0093 1478 3057 4512 6190 7646 9265 |
| 0202 2159 3074 4466 5564 7651 9559 | 0118 1581 3083 4598 6275 7690 9310 |
| 0408 2164 3134 4535 5914 7731 9581 | 0161 1647 3116 4647 6338 7778 9373 |
| 0473 2199 3256 4691 6221 7849 9602 | 0272 1742 3137 4946 6516 7905 9454 |
| 0558 2206 3468 4745 6328 7951 9634 | 0485 1851 3159 4967 6602 8213 9487 |
| 0658 2245 3480 4794 6400 7997 9716 | 0503 1865 3459 5438 6651 8265 9537 |
| 0896 2284 3830 4863 6513 8011 9772 | 0626 2044 3524 5469 6723 8306 9552 |
| 0943 2424 3871 4906 6516 8145 9896 | 0661 2051 3560 5490 6891 8462 9596 |
| 1097 2456 3938 5124 6726 8213 9916 | 0690 2264 3706 5571 7057 8578 9842 |
| 1165 2559 4034 5125 6891 8372 9968 | 0784 2445 3830 5660 7232 8627 9894 |
| 1407 2676 4049 5209 7048 8428 | 0847 2502 3925 5765 7278 8683 |
| 1884 2688 4137 5303 7137 8474 | 1021 2678 3938 5799 7514 8827 |
| 1892 2763 4160 5375 7223 8545 | 1201 2809 4030 5945 7528 9040 |
| 1980 2810 4241 5409 7259 8985 | 1206 2815 4249 6098 7568 9205 |
| 2002 2971 4295 5425 7273 9199 | 1425 2956 4362 6136 7571 9251 |

15-6Pg3exHMNWJQE111111GNT.qxd:15-6Pg3exHMNWJQE.qxd 01/01/01 7:28 AM Page 1





# బీభత్సం సృష్టించిన వర్షం

## వాహనాలపై కూలిన చెట్లు

**సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా) జూన్ 14 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలో శు క్రవారం ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత ్సం సృష్టించింది. ఈదురు గాలులు, భారీ వర్షంతో ఎక్కడికక్కడే చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో కొద్ది సేపు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మున్సిపాలిటీ ఆవరణలో ఉన్న చెట్లు, వాటి కొమ్మలు వర్షం కారణంగా ఒక్కసారిగా పడిపోయాయి. ఆ చెట్ల కింద వాటి ఉన్న పలు ద్విచక్ర వాహనాలకు నష్టం కలిగింది. అంతేకాకుండా టౌన్ పోలీస్టేషన్ ఆవరణలో చెట్లు కూలిపోవడమే కాకుండా ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్‌కు అంతరాయం కలగడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అలాగే పలు ప్రాంతాల రహదారులపై చెట్లు కూలిపోవడంతో వాహనదారులు, పాదచారుల రాకపోకలకు అంతరాయం కలిగింది.

# ఆక్రమణల తొలగింపుతో పేదలకు న్యాయం

## వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సమీక్ష

**శ్రీకాళహస్తి జూన్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఐదేళ్ళ పాటు వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. పాలకుల ఆదాయాలు, అక్రమణలు, దౌర్జాన్యాలు తప్ప ప్రజలు కోరుకునే పాలన అందలేదని ఇక్కడ సుపరిపాలనకుఅ వసరమైన చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పంచాయతీరాజ్ అతిథి గృహంలో మున్సిపాలిటి, రెవెన్యూ, విద్యుత్, పోలీసు శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో పలు అంశాలను చర్చించినట్లు సమావేశం తరువాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి వివరించారు.

**నేటి నుంచి అక్రమ ఆక్రమణల తొలగింపు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాజీవ్‌నగర్ శాటిలైట్ సిటిని ఏర్పాటు చేసారని ఇక్కడ సుమారు7వేల మంది నిరుపేదలకు 2007లో పట్టాలు ఇస్తే వాటిలో సుమారు 2700 అనర్హులకు ఇచ్చినట్లు 2012లో బయట పడిందన్నారు. వాటి మీద చర్యలు తీసుకోవాలని తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పలుమార్లు జిల్లా రెవెన్యూ అధికారులకు సూచించారన్నారు. కానీ అమలు చేయక పోవటంతో 2019 నుంచి 2024 వరకు అధికారి చేపట్టిన పాలకులు, వారి అనుచరులు విచ్చల విడిగా ఇక్కడ వ్యాపారం సాగించారని పేదల పట్టాలను అక్రమించుకొని జేబులు నింపుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అయితే రాజీవ్‌నగర్‌లో అక్రమ ఆక్రమణలు, కట్టడాలను శనివారం నుంచే తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించామన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడటంలో ఎవరి వత్తిడులకు లోను కాకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో టెండర్ల ముసుగులో ఆస్తులు పరాధీనం చేయటానికి పూనుకున్నట్లు తనకు సమాచారం అందిందని అయితే గత టెండర్లన్నీ రద్దు చేయాలని కొత్తగా



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పక్కన ఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్

టెండర్లు పిలవాలని ఆదేశించినట్లు సుధీర్‌రెడ్డి తెలిపారు. ఇక ఎక్కడెక్కడ మున్సిపల్ స్థలాలు ఉన్నాయో గుర్తించి 'బోర్డులు ఏర్పాటు చేయాలని' అక్రమణలను అరికట్టాలని సూచించారు. ఇక పన్నుల వసూళ్ళలో మున్సిపల్ సిబ్బంది రాజీ పడవద్దన్నారు. మున్సిపల్ ఆదాయాలకు గండిపడే ఏ ప్రతిపాదన వత్తిడి తాను అంగీకరించనన్నారు.

**శాఖలు సమన్వయంతో పని చేయాలి:** శ్రీకాళహస్తి టెంపుల్ టౌన్. ఇక్కడకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాల్సిన అవసరం ప్రభుత్వ శాఖలపై ఉందన్నారు. కాబట్టి దేవస్థానం, మున్సిపాలిటి, రెవెన్యూ, పోలీసు, విద్యుత్‌శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎంఎల్‌ఏ సూచించారు. నాలుగుమాడావీధుల్లో ఎక్కడా రాజకీయ నాయకుల బ్యానర్లు కానీ ఫ్లెక్సీలు కాని కనబడకూడదన్నారు. వచ్చిన భక్తులు శివయ్యనుధ్యానించాలి తప్ప రాజకీయ నాయకుల ముఖాలు చూస్తూ ఈసడించుకోరాదని అలాంటి వాతా వరణం కల్పించాలని సూచించారు. వచ్చే 1వ తేది నుంచి ఏ ఒక్క బ్యానర్ తనకు కనబడకూడదన్నారు. ఇక కొన్ని ఏజెన్సిలు టెండర్లు పాడుకున్నారని కానీ వారు సొమ్ములు చెల్లించలేదని తన దృష్టికి వచ్చిందనా అలాంటి టెండర్లను రద్దు చేసి మళ్ళీ అనుమతించరాదని ఎంఎల్‌ఏ సూచించారు. తిరుపతి నుంచి వచ్చే టప్పుడు ఎసిసీడ్స్ సర్కిల్ వద్ద గల దేవస్థానం ఆర్చిపక్కన తన ఫోటో లతో రెండు ఫ్లెక్సీలు కనబడ్డాయని వాటిని తొలగించుటకు తమ కార్యకర్తలకు సూచించామన్నారు.

పట్టణంలో రోడ్లు బాగుండా లని అలాగే వీధి లైట్లు వెలగాలని, మురుగునీటి వ్యవస్థ ప్రక్షాళన చేయాలని కాలువల మీద ఆక్రమణలను నిర్ధాక్షిణ్యంగా తొలగించాలన్నారు.

ఇక మంచి నీటి సరఫరా చక్కగా ఉండాలని సూచించారు. పట్టణా నికి సమీపంలోని తుఫాన్ సెంటర్‌లో మంచినీటి సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. సమావేశంలో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, తిరుపతి తెదేపా పార్టీ కోశాధికారి కంటారమేష్, పార్టీ నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## గోవిందరాజస్వామికి పుష్పయాగం



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆద్వర్యంలోని తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు సువాసనల పవిత్ర పుష్పాలతో శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తుల పాదాలను వేద మంత్రాలతో స్పృశింపజేశారు. 12 రకాల సాంప్రదాయ పుష్పాలు, 3టన్నులతో స్వామి వారిని అర్చించారు. ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత స్వామివారికి పుష్పయాగం.

జరిపించడం పరిపాటి. అనం తరం స్వామిఅమ్మవార్లు ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, మేనేజర్ జనార్ధన్‌రెడ్డి, ఎఇఒ మునికృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనలో భారత్ అగ్రగామి

## - తిరుపతిలో బిజెపి నేతలు పూజలు

**తిరుమల, జూన్ 14ప్రభాత వార్తప్రతి నిధి:** భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడవసారి పదవి చేపట్టి భారత్‌ను అగ్రగామి దేశంగా నిలుపుతారని తిరుపతి జిల్లాకు చెందిన బిజెపి నాయకులు ఆకాంక్షించారు. ప్రధానిగా మూడవసారి పదవిచేపట్టిన సందర్భంగా శుక్ర వారం ఉదయం తిరుపతిలోని



తాతయ్యగుంట గంగమ్మకు వేయికళ్ళదుత్తలతో మొక్కులు చెల్లించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.చంద్రారెడ్డి, సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గుండాల గోపీనాధరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, మురళి, సుబ్రమణ్యంరెడ్డి, చంద్రబాబు, జనార్ధన్‌రెడ్డి తదితరులు కలిసి గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

మోదీకి మరింత పాలన అందించే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు.

# ఏ పదవి అయినా స్వీకరిస్తా

- ఆంధ్రప్రదేశ్‌కు మంచిరోజులు
- ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఐదేళ్ళ తరువాత ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు వచ్చాయని, కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచిపనులు చేస్తుందని ఉండి టిడిపి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు తెలిపారు. తనకు స్పీకర్ పదవి అయినా,ఏ పదవి అయినా బాధ్యతతో స్వీకరించి సేవ చేస్తానన్నారు. తనకు పదవి రాకపోయినా ఉన్న బాధ్యతను నిర్వర్తిస్తానన్నారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై రెండు రోజుల్లో ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందని, లేకున్నా తదుపరి ఎలా ముందుకు వెళ్ళాలనేది ఆలోచన చేస్తానన్నారు. ఉండి ఎమ్మెల్యేగా గెలిచిన రఘు రామకృష్ణంరాజు తొలిసారిగా శుక్రవారం తిరుమలకు వచ్చారు. వేకువజామున వేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో దంపతులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రక్తదానానికి యువత ముందుకు రావాలి

## - ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

**మంగళగిరి,జూన్ 14,ప్రభాతవార్త :** విద్యార్థు లు, యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని గుంటూరు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ శుక్రవారం "మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్"ను నిర్వహించింది. శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ విద్యార్థులు, ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. రక్తదానం అంటే ఒక ప్రాణాన్ని కాపాడటమే నని ప్రతి



ఒక్కరూ గుర్తెరగాలన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యంకాదన్న విషయాన్ని గుర్తించి ఆపదలో ఉన్నవారిని ఆదుకునే లక్ష్యంతో యువకులు రక్తదానం చేయాలన్నారు. ఈ సందర్భంగా సేవాదృక్పదంతో శిబిరాన్ని నిర్వహించి రక్తాని ్న గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి అందజేస్తున్న యూనివర్సిటీ యాజమాన్యాన్ని, స్టూడెంట్స్ అఫైయిర్స్ విభాగాన్ని కలెక్టర్ అభినందించారు. జిల్లా పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్నప్పటికీ శిబిర ప్రారంభానికి విచ్చేసిన కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి వర్సిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. అనంతరం రిజిస్ట్రార్ కలెక్టర్‌కు జ్ఞాపికను బహుకరించి సత్కరించారు. కార్యక్రమంలో గుంటూరు జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, యూనివర్సిటీ డైరెక్టర్లు రేవతి బాలక్రిష్ణన్, డాక్టర్ సిద్ధార్థ త్రిపాఠి, అనూప్ సింగ్ సూర్యవంశీ, ఎస్ఆర్ఎం ఆస్పత్రి వైద్యులు డాక్టర్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

**- 180మంది రక్తదానం** :ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిబిరంలో 180మంది విద్యార్థులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సేకరించిన రక్తాన్ని ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్‌కు తరలించారు. రక్తదానం చేసిన విద్యార్థులు, ఉద్యోగులకు వర్సిటీ అధికారులు ప్రశంసా పత్రాలను అందజేశారు.



రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న ఆది దంపతులు

# శివయ్య సేవలో పూజలు జరుపుకున్న సాయికుమార్ కుటుంబం

**శ్రీకాళహస్తి,జూన్ 14 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు అతిథుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రముఖ నటుడు సాయికుమార్, ఆయన తనయుడు సినీ నటుడు ఆది కటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనాలకు వచ్చారు. దాంతోఆలయంలో సందడి చోటు చేసుకుంది. ఆది కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. దాంతో ఎఇఒ సతీష్‌మాలిక్ వెంటనే ఏర్పాట్లు చేసారు. సహస్ర లింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయంలో దర్శనం చేసుకుని ఆశీర్వచనం పొందారు.

# రక్తదానంతో ప్రాణాలు కాపాడుదాం

## - తిరుమలలో 14మంది రక్తదానం



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** అత్యవసర సమయంలో రోగులకు రక్తం అవసరమైనపుడు అందించేందుకు వీలుగా దాతలు తరచూ రక్తదానం చేయాలని టిటిడి తిరుమల అశ్వనీ ఆస్పత్రి సివిల్‌సర్జన్ డాక్టర్ కుసుమకుమారి తెలిపారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 14మంది యాత్రికులు స్వచ్ఛందంగా తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రికి చేరుకుని రక్తదానం చేశారు. వీరందరికీ సర్టిఫికెట్‌లతో బాటు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం కల్పించారు.

ఆరోగ్యవంతులైన దాతలు రక్తదానం చేసి రోగులకు అవసరమైన ప్రాణదానం చేయాలని కోరారు.

# నేడు ఏఎన్‌యు ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్ 14,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెల్ఫ్ సపోర్టు కేటగిరిలో భర్తీ చేయనున్న డ్యూయల్ డిగ్రీ ఇంజనీరింగ్ కోర్సులకు నిర్వహిస్తున్న ఏఎన్యూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్ నేడు (శనివారం) నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి.అనిత తెలిపారు. ఉదయం 11 నుంచి 12.30వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలుగా ఏఎన్యూలోని స్టాటిస్టిక్స్ విభాగం, విజయవాడ లోని నలంద డిగ్రీ కళాశాల, విశాఖపట్నంలోని ఎమ్ఎస్ఆర్ఎస్ సిద్ధార్థ కళాశాల్లో ఈ పరీక్షను నిర వ్హిస్తున్నట్లు పేర్కొన్నారు. బిటెక్ ప్లస్ ఎంటెక్ డ్యూయల్ డిగ్రీ విధానంలో అడ్మిషన్లు కోసం ఈ పరీక్ష నిర్వహిస్తుండగా పరీక్షకు సకాలంలో దరఖాస్తు చేసుకోలేని వారు నేరుగా తమ ఆధార్‌కార్డు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సర్టిఫికేట్‌ను ఆయా పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకెళ్ళి సంబంధిత అధికారి అనుమతి తీసుకొని పరీక్షకు హాజరు కావచ్చని డాక్టర్ అనిత సూచించారు. కాగా డ్యూయల్ డిగ్రీ విధానంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరి ంగ్-120, ఎలక్ట్రానిక్స్ అండ్ క మ్యూనికేషన్ ఇంజనీరింగ్ -120, మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ట్రిపుల్ ఈ 30, డాటా సైన్స్ 60, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ అండ్ మిషన్‌లెర్నింగ్ 60, సైబర్ సెక్యూరిటీ 60, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ 40, బ్యాచిలర్ ప్లానింగ్ 40సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలను పరిగణనలోనికి తీసుకొని గడిచిన ఏడాది నుంచి ఏఎన్యూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉండడంతో ఈ కోర్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# ఆరుద్రకు అండగా నిలిచిన సిఎం చంద్రబాబు

## ఆమె కుమార్తెకు నెలకు రూ.10వేలు పెన్షన్, వైద్యానికి రూ.5లక్షల సాయం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ రూరల్ మండలం రాయుడు పాలెంకు చెందిన గత కొంతకాలం నుంచి వెన్నుముక సమస్యతో బాధపడుతున్న సాయిలక్ష్మికి ఏపీ సీఎం చంద్రబాబు నెలకు రూ.10వేల ఫించను మంజూరు చేస్తామని, వైద్యసాయం కోసం రూ. 5లక్షలు సాయం చేస్తామని ప్రకటించారు. సాయిలక్ష్మి తల్లి ఆరుద్ర ఆమెను తీసుకుని సీఎం చంద్రబాబు వద్దకు వెళ్ళారు. గత ప్రభుత్వ హయంలో ఆమె తమ కుమార్తె వైద్యం కోసం సొంత ఇంటిని అమ్మేప్రయత్నం చేసారు. అయితే అప్పటి అధికార పార్టీ నేతలు ఆ ప్రయత్నాలు అడ్డుకున్నారు. దాంతో ఆమె



సిఎం చంద్రబాబుతో ఆరుద్ర,ఆమె కుమార్తె సాయిలక్ష్మి

అప్పటి సీఎంకు సమస్య చెప్పేందుకు వచ్చారు. అక్కడి సెక్యూరిటీ సిబ్బంది ఆమెను సీఎంను కలిసేందుకు అవకాశం కల్పించలేదు. దాంతో ఆమె తమకు న్యాయం జరుగడం లేదంటూ ఆత్మహత్యకు ప్రయత్నించారు. దాంతో అక్కడి వారు అప్రమత్తమై ఆమెను పోలీసు సెక్యూరిటీతో పంపించివేసారు. చంద్రబాబుకు ఈ విషయాన్ని ఆరుద్ర వివరించి తనకు కుమార్తెకు న్యాయం చేయమన్నారు. కూటమి అదికారంలోకి వచ్చాక ఆదుకుంటామని ఆమెకు వాగ్దానం చేసారు. నేడు ఆరుద్రను, ఆమె కుమార్తెను చంద్రబాబు తన కార్యాలయానికి పిలిపించి, రూ. 5లక్షలు వైద్యఖర్చులకు, నెలకు రూ. 10వేలు ఫించను అందిస్తామని తెలిపారు. సంబంధిత ఆదేశాల పత్రాలు అందజేసారు.

# తెలుగు ప్రజలకు శుభాలు కలగాలి

## - మోడీ నాయకత్వంలో మరింత సంక్షేమం :ఎంపి సిఎం రమేష్

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు శుభాలు కలగాలని, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో ప్రజలకు మరింత సంక్షేమం అందుతుందని ఎంపి సిఎం రమేష్ తెలిపారు. దేశంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అన్ని వర్గాలకు మంచి చేస్తుందన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంపిగా గెలిచిన అనంతరం సిఎం రమేశ్ తొలిసారిగా



కుటుంబసభ్యులతో కలసి శుక్రవారం వేకువజామున శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.


# మంత్రి వీరాంజనేయులుకు గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల వినతులు

**విజయవాడ, జూన్ 14, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రాష్ట్ర సచివాలయం మరియు వాలంటీర్ శాఖ మంత్రి డోల వీరాంజనేయులును శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. నోష్నల్ ఇంక్రిమెంట్లు, నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులను మొదటి ప్రమోషన్ ద్వారా కనీసం సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్‌కు తగ్గకుండా మార్పు చేయాలని, అరియర్స్ విషయం, అన్ని కేటగిరిల వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, సచివాలయ ఉద్యోగులపై జాబ్ చార్ట్‌కు సంబంధం లేని పనులు తొలగించి పనిఒత్తిడి తగ్గించాలని, సచివాలయం యూనిట్‌గా ఒకే అదికారి ద్వారా సింగిల్ మానిటరింగ్ పద్ధతి అనుసరించాలని, మరణించిన సచివాలయ ఉద్యోగులకు మట్టిఖర్చులు మరియు వారి కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వారు ల్యాండ్‌టైట్లింగ్‌యాక్ట్ తొలగించినందున గ్రామ సర్వేయర్ల పద్ధతి అయోమమయంగా మారిందని కోరగా మంత్రి దానికి బదులిస్తూ ఆందోళన అవసరం లేదని రాష్ట్రంలో వారు చేయాల్సిన పనులు ఇంకా మరెన్నో వున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి డోల బాల వీరాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు గునిపె రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్‌కుమార్, కోశాధికారి పాండురంగ, స్టేట్‌వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల రాజేష్, ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పనే లక్ష్యం

## - నాడు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామాల రూపురేఖలు మార్చా
## - కెజి నుంచి పిజి వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు : మంత్రి లోకేష్

**అమరావతి, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూ నికేషన్స్, ఆర్టీజీ శాఖ మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు



అందించే అవకాశం కల్పించిన సిఎం చంద్ర బాబుకు ధన్యవాదాలు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పేర్కొన్నారు. నాడు పల్లె సేవే పరమాత్ముడి సేవ అని భావించి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామాల రూపురేఖలు మార్చానని అన్నారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా అనేక కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించానని అన్నారు. గత అనుభవం నేర్పిన పాఠాలతో ఇపుడు మరింత సమర్ధవంతంగా పనిచేస్తానని లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో కేజీ నుంచి పీజీ వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తానని హామీఇచ్చానని, స్టాన్‌ఫోర్డ్‌లో చదువుకున్న నాకు గ్రామీణ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా స్వీకరిస్తున్నానని తెలిపారు.

NIVARA HOME FINANCE LIMITED nivara

కార్పొరేట్ కార్యాలయం: నం.22, 23, 24, 25/101/3, 3వ అంతస్తు, BNR కాంప్లెక్స్, శ్రీ రామా లేఅవుట్, J P నగర్, 7వ ఫేజ్, RBI లేఅవుట్ ఎదుట, బెంగళూరు, కర్నాటక-560078.

**స్వాధీనతా ప్రకటన అనుబంధం IV** (నిబంధన 8(1) చూడండి) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ క్రింది సంతకందారుడు **నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారి అయినందున రుణగ్రహీత **వద్దే అంజనేయులు మరియు** సహ-రుణగ్రహీత **వద్దే హైమావతి, వద్దే కోటేశ్వరరావు మరియు పేరుమళ్ళ విక్రమ్ కుమార్**లను నోటీస్‌లో పేర్కొన్న **09.01.2024 యొక్క నాటి మొత్తం రూ.4,45,992/- (నాలుగు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల తొంభై రెండు మాత్రమే)** పూర్తి చెల్లింపు వరకు సదరు నోటీస్ తేదీ నుండి 60 రోజుల (అరవై రోజులు)లో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.

రుణగ్రహీత మరియు సహరుణగ్రహీత పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు 2002 సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ క్రింద వివరింపబడిన ఆస్తిని దిగువ సంతకందారుడు **10వ రోజు జూన్ 2024** సంవత్సరం స్వాధీనం చేసుకొన్నారని రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.

రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలకు ప్రత్యేకంగాను, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరిపినా బకాయి మొత్తం **రూ.4,45,992/- (నాలుగు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల తొంభై రెండు మాత్రమే)** మరియు తేది: 08.01.2024 నాటికి తదుపరి వడ్డీతో మొత్తం ధర, ఛార్జీలు మరియు ఖర్చులతోసహా పూర్తి చెల్లింపు వరకు లోబడి ఉండునని ప్రకటించడమైనది.

సెక్యూరిటీ ఆస్తులు తిరిగి పొందడానికి సంబంధించిన సమయ లభ్యత గురించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయమై రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరణ:** గుంటూరు జిల్లా-522007, కొరిటెపాడు సబ్ రిజిస్ట్రార్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, హనుమయ్య నగర్, కొరిటెపాడు గ్రామం, ఇ.నం.196, 197 & 35/సిలో ప్లాట్ నం.17, కరెంట్ SC నం.89709, పాత Asst. నం.32744తో ఇ.నం.4-6-112లో RCC దాబా ఇల్లుతోసహా 50 చ.గజాలు లేదా 41.80 చ.మీటర్ల యొక్క స్థలం యొక్క విస్తీర్ణం కలిగిన ఆస్తి మొత్తం అదంతా. **సరిహద్దులుచే: తూర్పుచే:** 10 అడుగుల వెడల్పు మునిసిపల్ కార్పొరేషన్ రోడ్, **పడమరచే:** ప్లాట్ నం.6, మజీద్, **ఉత్తరంచే:** ముతకపాటి నాగమ్మకు చెందిన ప్లాట్ నం.18, **దక్షిణంచే:** షేక్ ఆదాంబీకు చెందిన ప్లాట్ నం.16.

ప్రదేశం: గుంటూరు, తేది: 15.06.2024 సం/- అధీకృత అధికారి-నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

వజ్రాలు ఇచ్చి వంకాయలు కొనుక్కున్నట్లు ఆయుష్షు, ఆరోగ్యం ఇచ్చి ఆశలు తీర్చుకుంటున్నాం.

-జాన్ సావంత్

# వైట్‌కాలర్ నేరాలు

కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా మన పెద్దలు రాజ్యాంగాన్ని రూపొందించారు. ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు లొంగోలేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మల్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. ప్రధానంగా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తుంది. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి, అవసరమైన సాక్ష్యాన్ని కోర్టు ముందు ఉంచి నేరాన్ని రుజువు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా సకాలంలో ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఎంతోకాలంగా వినిపిస్తున్నాయి. అయితే గతంలో కంటే ఇప్పుడు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షలశాతం కొంతపెరిగినా లక్ష్యానికి దూరంగానే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిజాయితీగా దర్యాప్తు చేస్తున్న అధికారుల్లో నిరుత్సాహం, నిస్పృహలను పెంచుతున్నాయి. మొత్తంమీద అధికశాతం కేసులు సకాలంలో శిక్షలు వేయించకపోవడం మరికొన్ని కేసులు వీగిపోవడంతో ఈనేరాలు చేసేవారిలో భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. అందుకే మళ్లీమళ్లీ అదే నేరాలకుపాల్పడుతున్నారు. దీంతోపాటు ఎప్పుడో బ్రిటిష్‌కాలంలో ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారుచేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. తాజాగా కేంద్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలు తీసుకువచ్చింది. ఆ విషయాన్ని అలాఉంచితే ఉన్న నిబంధనలు, చట్టాలుఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా ఎంతమేరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలావ్యవహరిస్తారో తెలియంది కాదు. దేశంలో బోగస్ ఫైనాన్స్‌కంపెనీలు పెట్టి కోట్లాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారిపోతున్నదేతప్ప నిందితులపై పటిష్టమైన చర్యలు తీసుకున్న సందర్భాలు తక్కువనే చెప్పొచ్చు. కొందరు బాధితులు ఆత్మహత్యలు కూడా చేసుకున్న సంఘటనలు ఎన్నోజరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో చూసినా గత పదేళ్లలో దాదాపు ఇరవై నుంచి ముప్పైవేల కోట్ల రూపాయల వరకు ఫైనాన్స్, చిట్‌ఫండ్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకుంటున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో కొన్ని మాత్రమే పోలీసు దృష్టికి వస్తున్నాయి. రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇరవైఐదు లక్షలనుంచి కోట్లాది రూపాయలవరకు మోసం చేసిన ఫైనాన్స్‌కంపెనీల యజమానులు ఎందరో నిర్భయంగా తిరుగుతున్నారు. ఇళ్లస్థలాలు, అపార్ట్‌మెంట్ల అమ్మకాల్లో మోసంచేసిన పెద్దలెందరో ఉన్నారు. అందుకే ఒకరినిచూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈవిషయంలో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయసంగతి ఎలాఉన్నా కేసులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడంలేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మా దగ్గరకు వచ్చేవాడివా అంటూ సవాలక్ష ప్రశ్నలు కురిపించి మళ్లీపోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు కొన్ని సందర్భాల్లో ఇది పూర్తిగా సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీల్లేదని న్యాయస్థానానికి వెళ్లి వసూలు చేసుకోవాలని సలహాలు ఇస్తున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదుచేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపి బందోబస్తులోనే ఎక్కువసమయం గడిచిపోతున్నది. ఆయా ప్రాంతాల్లో దోపిడీ జరుగుతున్నా అరాచకశక్తులు విజృంభించడంతో పాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతో ప్రజా సమస్యలు విస్మరించి నేతల సేవవైపే మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. దీంతో వైట్ కాలర్ నేరాలు పెరగడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. నేరగాళ్లలో పోలీసులన్నా, చట్టమన్నా భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. నిరుద్యోగులను మోసం చేసే దళారులు ఎక్కువైపోయారు. ఉద్యోగం ఇప్పిస్తామని లక్షలాది రూపాయలు వసూలుచేసుకుంటూ పరారు అవుతున్న దగాకోరులు పెరిగిపోతున్నారు. దీంతోపాటు సైబర్ నేరాలకు అదుపు లేకుండాపోతున్నది. దేశవ్యాప్తంగా ఈ యేడాది జనవరి నుంచి ఏప్రిల్‌వరకు దాదాపుఏడులక్షల నలభైవేల కేసులు నమోదైతే, పదిహేడువందల కోట్ల రూపాయలకు పైగా దోచుకున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాల్లో శిక్షలుపడినవారు కూడా బయటకు వచ్చి తిరిగి అదే మోసాలకు తెగబడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ నేరాల నియంత్రణలో ప్రత్యేకమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

విద్య వల్ల వినయం, వినయం వల్ల వ్యక్తిత్వం, వ్యక్తిత్వం వల్ల ధనం, ధనం వల్ల ధర్మం, ధర్మం వల్ల సుఖం వరుసగా లభిస్తాయి.



మహాత్మాగాంధీ

సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.



సిసి.కల్లాన్

## ప్రజావాక్కు



### ఇల్లలకగానే పండుగ కాదు

తమకు ఓట్లువేసి అధికారం అందించిన ప్రజలకోసం ముఖ్యమంత్రి ప్రభుత్వాధినేతగా ఎంతో కష్టపడుతుంటారు. వారికోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుంటారు. నిన్న మొన్నటివరకు జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉండి ప్రజల కోసం పని చేసారు. వారికోసం లెక్కలేనన్ని సంక్షేమపథకాలు అమలుచేశారు. అయినా ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. చివరికి అధికారాన్ని కూడా కోల్పోయారు. క ఇప్పుడు చంద్రబాబు వంతు. ఆయన కూడా బాగా కష్టపడతారు. ప్రజల కోసమే పనిచేస్తారు. గతంలో 14సంవత్సరాలముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుకూడా చంద్రబాబు బాగాపనిచేశారు. పని రాక్షసుడిగా పేరు తెచ్చుకుని ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేశారు. ఎంత బాగా పనిచేసినా 2019 ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయారు. ఐదు సంవత్సరాలకు ఎన్నికల జరగడం పార్టీల మధ్య జయాపజయాలుదోబూచులాడటం ముఖ్యమంత్రులు మారు తుండడం జరుగుతుంటుంది. ఈ ప్రక్రియను ఎవరూ ఆపలేరు.

-మిథునం, హైదరాబాద్

### మితిమీరిన అభివృద్ధే కాలుష్యానికి కారణం

మనిషి ప్రకృతి వనరులను అడ్డూఅదుపు లేకుండా కొల్లగొడుతున్న వైనంబాధాకరం. మితిమీరిన అభివృద్ధి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. ఈ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం, క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్ష జాతులు నశించిపోవడంతో పర్యావరణం హానికరంగా మారుతోంది. తాజాగా 2018 నుంచి 2022 వరకు ఈ మూడేళ్లలో దాదాపు 60 లక్షల చెట్లు వ్యవసాయ భూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం తెలిపింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అందుబాటులో ఉంచాలి

ప్రపంచంలో మరే దేశంలోనూ లేనంతగా యేటా 58 వేల మంది వరకు భారతీయులు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకు మూడింతలకు పైగా సంఖ్యలో శరీరభాగాలు చచ్చుపడి, శాశ్వత అంగవైకల్యానికిలోనై జీవచ్ఛవాల్లా మిగులుతున్నారు. వీటిని నివారించాలంటే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో యాంటీవీనమ్ అందుబాటులో ఉంచాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### తొలి సంతకం సంబరం

ఎపిలో కొత్తగా కొలువుతీరిన కూటమిసర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తొలిరోజు నుంచి శ్రీకారం చుట్టింది. తొలి సంతకం మెగా డిఎస్సి పైనే అంటూ ఎన్నికల ప్రచారాల్లో చెప్పిన చంద్రబాబు సిఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. యువత భవితను తిరగరాసే డిఎస్సికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులభర్తీపై తొలిసంతకం చేయడంతో డిఎస్సీ కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులుఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఎక్కువగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు, పేదింటి బిడ్డలు ఇంటర్, డిగ్రీ పూర్తికాగానే డిఎడ్, బిఎడ్‌కోర్సుల్లో చేరేందుకు ఆసక్తికరపరుస్తారు. చిన్న వయసులోనే ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందేందుకు ఈ కోర్సులు ఎంతో ఉపయోగపడేవి. కొన్ని యేళ్లుగా డిఎస్సి నోటిఫికేషన్ లేకపోవడంతో పలు పాఠశాలల్లో టీచర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగ పట్టభద్రులు

నిరుద్యోగ పట్టభద్రులు క్రమంగా పెరుగుతున్నారు. వ్యాపారం ప్రారంభించడానికి అనుభవం, పెట్టుబడి సమస్యగా ఉంటోంది. కొన్ని శాఖల్లో డిజిటల్ వ్యవస్థ పూర్తిగా రావడం వల్ల పోస్టులు బాగా తగ్గుతున్నాయి. వ్యవసాయం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈస్థాయిలో నిరుద్యోగులు తగిన భృతి లేక తల్లి దండ్రులకు భారంగా ఉంటూ కొందరు తప్పుడు విధానాలను అనుసరిస్తున్నారు. ఇది అభివృద్ధి చెందిన సమాజంలో జరగరానిది. పిల్లలపోషణచదువులు భారంగాఅసంతృప్తితో ఉన్నారు. కావున కొత్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హత, వయస్సు, విద్యార్హత ప్రకారం కొంత భృతి ఇవ్వడం ఎంతో అవసరం. ప్రభుత్వం దానిని చేయగలడని ఆశిద్దాం.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### గ్రంథాలయాలను తెరిచి ఉంచాలి

గ్రంథాలయాలను ఆదివారం తెరిచి ఉంచాలి. ఆరోజు ఉద్యోగులు, విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లేందుకు అనువుగా ఉంటుంది. ప్రస్తుతం పోటీ పరీక్షల కొరకు చాలా మంది సిద్ధం అవుతున్నారు. కాబట్టి అధికారులు దీనిని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత మేర సెలవులు తగ్గించి గ్రంథాలయాలను తెరచి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆదివారం కూడా గ్రంథాలయాలను తెరిచి ఉంచాలి.

-బి. లక్ష్మీనారాయణ, ససనూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'ధరణి' తిప్పలు తప్పేదెన్నడు?

గతంలో భూముల విషయంలో జోక్యం చేసుకున్న నేతలు చేతులే కాదు ఇళ్లు వళ్లు కాల్చుకొని ముఖ్యమంత్రి పదవిని చేజార్చుకున్నవారు కూడా ఉన్నారు. అంతెందుకు మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఆర్‌సిపి అవమానకర పరాజం పాలుకావడానికి ప్రధాన కారణాల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు కూడా ఒకటి. అందుకే అక్కడ తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే నిన్న గురువారం ఆ చట్టాన్ని రద్దుచేశారు. భూముల విషయంలో ఏనిర్ణయం తీసుకొన్నా గతంలో జరిగిన పొరపాట్లు వాటివల్ల రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. సమీక్షలు, కాన్ఫరెన్సులంటూ కాలం గడిపితే సమస్యలు మరింత జఠిలమై అసంతృప్తి పెరిగితే ఆ తర్వాత చేయగలిగింది ఏమీ ఉండదు.

దామెర్ల సాయిబాబ

భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి తెలంగాణలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ చట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ ఎంతో మంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో, ఎవరు పరిష్కరిస్తారో తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి ఈ చట్టం అమలులో ఉన్న లోపాలను సరిదిద్ది పరిష్కరించేవైపు అడుగులు వేస్తామని పాలక పెద్దలు హామీ ఇచ్చి, ఒక కమిటీని కూడా నియమించారు. అయినా అవి నేటికీ కార్యరూపం దాల్చలేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లో వస్తున్న దరఖాస్తుల్లో అధికశాతం ధరణికి సంబంధించినవే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేనాటికి దాదాపు రెండున్నర లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మొన్నటి మార్చినెలలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌తో ఒకటిన్నర లక్షకుపైగా దరఖాస్తులకు పరిష్కారం చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. కానీ మళ్లీ కొత్తగా మరో లక్షకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి అందినట్లు చెపుతున్నారు. ఇలా నెలల తరబడి భూసమస్యలు పెండింగ్‌లో పడిపోవడంతో దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు వేలాదినుంచి లక్షలాది రూపాయల లంచాలు వసూలు చేసుకుంటున్నారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకతతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారిపోయింది. గతంలోనే ఆనాటి ప్రభుత్వం దృష్టికి కూడా ఈ సమస్యలు వచ్చాయి. వాటిని పరిష్కరించేందుకు ఆనాటి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా, ప్రభుత్వంలో కీలక బాధ్యత వహిస్తున్న ఉన్నతాధికారి ఒకరు మోకాలొడ్డడంతో ఎక్కడవేసిన గొంగళి అక్కడేఅన్నట్లుగా తయారైంది. సంస్కరణలు, చట్టాలు ఏవితెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణ సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ మేరకు నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు తేవాలి. అంతేకాదు ఈ నూతన చట్టాల వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయా? అవి ఎవరు పరిష్కరిస్తారా? తదితర కోణాల్లోకూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చే ముందు రాబోయే సమస్యలగూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడేకాదు గతపాలకులు కూడా ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. వాస్తవంగా భూముల విషయంలో నిజాం కాలం నుండి పటిష్టమైన చట్టాలు లేవనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936నుండి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కులరికార్డు

## ఒక్క మాట

నిర్వహణ కోసం భూమిహక్కుల రికార్డు చట్టం 1346 ఫస్లీలో రూపొందించారు. ఆ తర్వాత హైద రాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తెచ్చారు. ఇలాఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి హక్కులు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేశారు. ఇన్ని చేసినా కచ్చితమైన రికార్డు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు ఆక్రమణకు గురైనా ఏమీ చేయలేని నిస్సహాయక స్థితి. శాసనసభలో కూడా ఎన్నోసార్లు ఈవిషయం చర్చకు వచ్చింది. భూముల విషయంలో రాజుల మధ్య కొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూ కామందుల మధ్య, చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి, ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటనేది నిర్వివాదం. అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచనా ధోరణి మారినప్పుడల్లా చట్టంలో మార్పులు చేసుకుంటూపో తూనే ఉన్నారు. కానీ ఇప్పటికీ ఏ కేటగిరిలో ఎంత భూమి ఉన్నది? ప్రభుత్వ భూమి ఎంత? అటవీ భూములెన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనిచెప్పొచ్చు. ఇక పోడు భూముల సమస్య రావణ కాష్ఠంలా రగులుతూనే ఉన్నది. వాటి పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నట్లు పాలకపెద్దలు చెప్తున్నాఅవి ఆచరణకు నోచుకోవడంలేదు. ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ఈ భూ వివాదాలకు మూలం పట్వారీ వ్యవస్థ అనే ఆరోపణతో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఆ వ్యవస్థను రద్దు చేసినా ఆజాడ్యం ఇప్పటికీ ఆగలేదని చెప్పొచ్చు. భూరికార్డుల నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసు పుస్తకాల జారీలో జాప్యాన్ని నివారించడం భూపరిపాలనలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకురావడం వాస్తవమే కావొచ్చు. ఏకగవాక్ష ప్రధానంగా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పట్టాల జారీ అన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలను చట్టంలో పొందుపరిచారు. ఇది తప్పులు లేకుండా పొరపాట్లు జరగకుండా అమలైతే రైతులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఆధార్‌కార్డులో ఒక నెంబర్ పొరపాటు పడినా, పేరులో ఒక అక్షరం పొరపాటున వచ్చినా నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులున్నాయి. కొందరు ఉద్యోగులు చేసిన పొరపాట్లకు అమాయక రైతులు భారీమూల్యం చెల్లించుకొంటున్నారు. గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకువచ్చారు. గతంలో వందల్లో అయిపోయేపని ఇప్పుడు ఏకంగా వేలేకాదు, లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఫలితంగా అవినీతి ఏమాత్రం తగ్గలేదు. రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న బాగోతం పరిశీలించినా అక్కడ దళారులు ఏ రూపంలో ఉన్నారనే విషయం ఆప్రాంత ప్రజలందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తమ చుట్టూ ఉన్న భజనపరులతో కాకుండా ఇతర ఏజెన్సీల ద్వారా తెప్పించుకోగలిగితే నిజాలు తెలుస్తాయి. గతంలో భూముల విషయంలో జోక్యం చేసుకున్న నేతలు చేతులే కాదు ఇళ్లు ఒళ్లు కాల్చుకొని ముఖ్యమంత్రి పదవిని చేజార్చుకున్న వారు కూడా ఉన్నారు. అంతెందుకు మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఆర్‌సిపి అవమానకర పరాజయం పాలుకావడానికి ప్రధాన కారణాల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు కూడా ఒకటి. అందుకే అక్కడ తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే నిన్న గురువారం ఆ చట్టాన్ని రద్దుచేశారు. భూముల విషయంలో ఏనిర్ణయం తీసుకొన్నా గతంలో జరిగిన పొరపాట్లు వాటి వల్ల రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. సమీక్షలు, కాన్ఫరెన్సులంటూ కాలం గడిపితే సమస్యలు మరింత జటిలమై అసంతృప్తి పెరిగితే ఆ తర్వాత చేయగలిగింది ఏమీ ఉండదు. ●

# పవన విద్యుత్ తయారీలో మన చోటెక్కడ?


దుంగ జయరామ్

ప్రపంచ పవన దినోత్సవం అనేది పవన శక్తి ప్రాముఖ్యత, ప్రపంచ ఇంధన అవసరాలను పరిష్కరించడంలో వాతావరణ మార్పులను తగ్గించడంలో దాని సామర్థ్యం గురించి అవగాహన పెంచడానికి జూన్ 15న జరుపుకునే వార్షిక కార్యక్రమం. పవన శక్తిని శుభ్రమైన పునరుత్పాదక, స్థిరమైన శక్తివనరుగా ప్రోత్సహించడం ఈ రోజులక్ష్యం. పవనశక్తి ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియపరచడం ఈనేపథ్యం. విండ్ టర్బైన్ అనునది విద్యుత్తుని తయారుచేసే యంత్రం. దీని వలన చాలా లాభాలున్నాయి. పర్యావరణానికి ఎలాంటి హాని కలగదు. గాలి ద్వారా మాత్రమే పనిచేస్తుంది. గాలి దీని రెక్కల మీదుగా ప్రవహించడం వల్ల జనరేటర్ తిరగడం వలన వచ్చే విద్యుత్ బ్యాటరీలో స్టోర్ చేసి ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ఆంప్లిపై చేసి గ్రిడ్‌కి తరలిస్తారు. ఇలా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను పవన విద్యుత్ అంటారు. ఆఫ్‌షోర్ విండ్ టర్బైన్లు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి కదిలే గాలి శక్తిని ఉపయోగిస్తాయి. భారతదేశంలో పవన విద్యుత్ అభివృద్ధి డిసెంబరు1952లో ప్రారంభమైంది. విశిష్టపవర్ ఇంజినీర్ అయిన మానెక్లాల్ సంకల్‌చంద్ థాకర్ దేశంలో పవన శక్తిని వినియోగించే అవకాశాలను అన్వేషించడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌తో కలిసి ఒక ప్రాజెక్టు ప్రారంభంతోమొదలైంది. భారతదేశంలో పవన శక్తి ఒక ముఖ్యమైన పునరుత్పాదక ఇంధన వనరుగా అభివృద్ధి చెందుతోంది. పవన క్షేత్రాలలో ఏర్పాటు చేయబడిన విండ్ టర్బైన్ల ద్వారా పవనశక్తి ఉత్పత్తి అవుతుంది. మనదేశంలో విద్యుత్ తయారీకి అవసరమైన ఇంధనాలకు డిమాండ్ పెరుగుతోంది. పునరుత్పాదకశక్తి వనరులు క్షీణిస్తున్నాయి. మనదేశంలో విద్యుత్, ఉత్పత్తి, గ్రామీణ విద్యుదీకరణ, వ్యవసాయ అనువర్తనాలు, పారిశ్రామిక, వాణిజ్య వినియోగం, ఉద్యోగ కల్పన, ఆర్థికవృద్ధి వంటి అనేక ఉపయోగాలు పవనశక్తి వలన కలుగుతున్నాయి. పవన శక్తిని వినియోగించుకోవడానికి భారతదేశానికి మంచి సామర్థ్యం ఉంది. నిరంతరం పెరుగుతున్న విద్యుత్‌ధరలకు శాశ్వత కవచం లాంటిది. అన్నిసాంప్రదాయక విద్యుత్ ప్రాజెక్టులలో పవన విద్యుత్ తయారీకి తక్కువ వ్యయం అవుతుంది. విద్యుత్ శక్తి చౌకైన




మూలం. నిర్వహణ, కార్యాచరణ ఖర్చులు తక్కువ. భారతదేశంలో పవన శక్తిని ఉత్పత్తి చేయడానికి 800 కంటే ఎక్కువ పవన విద్యుత్ ప్లాంట్లు స్థాపించబడ్డాయి. భారతదేశంలో పవన శక్తి సామర్థ్యం చాలాపెద్దది. గ్లోబల్ విండ్‌ఎనర్జీ కౌన్సిల్ ప్రకారం మనదేశంలో పవనశక్తి ఉత్పత్తిఖర్చు ఇతర సాంప్రదాయక విద్యుత్ వనరులతో పోలిస్తే 40శాతం తక్కువగా ఉంది. ఇటీవలి అంచనాప్రకారం స్థూల పవనశక్తి సామర్థ్యం 100 మీటర్ల ఎత్తులో 302 గిగావాట్ నేల మట్టానికి 120 మీటర్ల ఎత్తులో 695.50 గిగావాట్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా చైనా, యునైటెడ్ స్టేట్స్ తరువాత మూడవ అతిపెద్ద పునరుత్పాదకఇంధన దేశంగా మనదేశం అవతరించింది. దేశంలో పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశంలో పవన శక్తి ద్వారా ఉత్పత్తి చేయబడిన విద్యుత్ పరిమాణం 71,814 మిలియన్ యూనిట్లు. 30 జూన్ 2023 నాటికి దేశం వ్యవస్థాపక పవనశక్తి ఉత్పత్తి సామర్థ్యం 43,773 మెగావాట్లు ఉంటే 31 మార్చి 2024 నాటికి మొత్తం వ్యవస్థాపించిన పవన విద్యుత్ సామర్థ్యం 45.887గిగావాట్లుగా ఉంది. 2029-30 నాటికి 99.9 గిగావాట్లకు పెరిగే అవకాశంఉంది. 2022-23 సంవత్సరానికిగాను ప్రధాన పవనశక్తిని ఉత్పత్తిచేసే రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణలున్నాయి. కాప్26లో ప్రధానమంత్రి చేసిన ప్రకటనకు అనుగుణంగా 2030 నాటికి శిలాజరహిత వనరుల నుంచి 500గిగావాట్లు స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడానికి కేంద్ర నూతన, పునరుత్పాదక విద్యుత్‌శక్తి మంత్రిత్వశాఖ కృషి చేస్తోంది. ఇందులో పవన విద్యుత్ సామర్థ్యం కూడా కలిసి ఉంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ ఆథారిటీ ఇచ్చిన 'రిపోర్ట్ ఆన్ ఆప్టిమల్ జనరేషన్ కెపాసిటీ మిక్స్ ఫర్ 2029-30 వెర్షన్ 2.0ప్రకారం 2029-30 చివరి నాటికి పవనవిద్యుత్ స్థాపిత సామర్థ్యం 99,895గిగావాట్లుగా అంచనా వేశారు. ఇది పర్యావరణ అనుకూలమైనది. పవన విద్యుత్ ఎటువంటి కర్బనఉద్గారాలను ఉత్పత్తిచేయదు. దీంతో గ్రీన్హౌస్ ప్రభావానికి దోహదం చేయదు. మారుమూల ప్రాంతాలు లేదా బలహీనమైన గ్రిడ్‌ఉన్నప్రాంతాల్లో పవనశక్తిని బ్యాటరీలను ఛార్జ్‌చేయడానికి ఉపయోగించవచ్చు. బలమైన ఆధార పడదగిన గాలులు ఎక్కువ సమయంలో అందుబాటులో ఉండే చోటమాత్రమే పవనయంత్రాలు బాగా పనిచేస్తాయి. ●

# ప్రభుత్వంలో అన్నీ కుటుంబ పార్టీలేనా?



జి. ఇందిర

ఈ సంవత్సరం అంటే 2024న జరిగిన పార్లమెంట్ ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. వీటి ప్రత్యేకత ఏంటి? ఇదివరకు కూడా జరిగాయి కదా అనుకోవచ్చు. కానీ కారణాలు వేరు. మొదట్లో అంటే భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఈ దేశంలో ఎన్నికలు లౌకిక రాజకీయ సిద్ధాంతపరంగా జరగేవి. రానురాను ఆ లౌకిక రాజకీయ తప్పు దారులు తొక్కటం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వంలోని అవినీతి కుంభకోణాల వల్ల 2014 ఎన్నికలలోప్రధాని మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం వచ్చింది. అది హిందూత్వ సిద్ధాంతాన్ని ముందుకు తేవటంలో సఫలీకృతం అయింది. 2019 ఎన్నికలు జాతీయ వాదాన్ని పునరుద్ధరించాయి. లౌకికవాదులు హిందూత్వ సిద్ధాంతం దేశంలోని మెజారిటీ హిందూపరంగా నడుస్తుందనీ మైనారిటీలకు అన్యాయం జరుగుతుందని వాదిస్తారు. మైనార్టీలు చిన్న చూపుకు, వివక్షకు లోనవుతున్నారు అనేది వారి వాదనలోని ముఖ్యాంశం. ఈసారి పట్టుబట్టి బిజెపి సిద్ధాంతానికి విరుద్ధంగా, మోడీకి విరుద్ధంగా ఏకమై గట్టిపోటీ ఇచ్చారు. బిజెపి తమను తాము ఎక్కువగానే ఊహించి, ఈసారి ఎలాగైనా 545 సీట్లు ఉన్న పార్లమెంటులో నాలుగు వందలకుపైగా తెచ్చుకోవాలి అని టార్గెట్ పెట్టుకుంది. అన్నిసీట్లు ఒకపార్టీకి వస్తే అది రాజ్యాంగంలో ఎన్ని మార్పులైన తేవచ్చు. ఎన్ని బిల్లులైనా ప్రతిపక్షాల ప్రమేయం లేకుండా పాస్‌చేయవచ్చు. ప్రజాస్వామ్యం అంటేనే ప్రతిపక్షం, పాలక పక్షం. ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యమే ఉండదు. అలాంటప్పుడు ప్రతిపక్షం అంటూ అడుగంటిపోతే పాలకపక్షం నిరంకుశంగా ప్రవర్తించడానికితావుంది. అందుకేనేమో ఈ 2024 ఎన్నికలలో ప్రజలు దగ్గరదగ్గరగా పాలకపక్షం అయిన బిజెపికి, ప్రతిపక్షం అయిన ఇండియా కూటమికి ఇంచుమించుగా ఒకే స్థాయిలో వారి ఓటుతో గెలిపించారు. అందుకే ఈసారి ఎన్నికల్లో 'ప్రజాస్వామ్యం గెలిచింది' అని అందరూ ముక్త కంఠంతో అంటున్నారు. ఈసారి ఎన్నికలలో ప్రధాని మోడీ రెండు అంశాలను తెరపైకి తెచ్చారు. వాటిలో ఒకటి అవినీతి, రెండవది కుటుంబ రాజకీయాలు. మనదేశంలో చాలా రాజకీయ కుటుంబాలు ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్రాలన్నింటిలోనూ వారసత్వ కుటుంబ రాజకీయాలే. కుటుంబ రాజకీయాలు అంటే ఒక కుటుంబంలో వారే ప్రముఖంగా ఉండి, పగ్గాలు వారి చేతులోనే ఉంచుకుని పార్టీని నడిపిస్తారు.



ఇది ఒక రకంగా అప్రజాస్వామికం. ఎందుకంటే రాజకీయ పార్టీలు అనేవి, కుటుంబాలకు అతీతంగా, ఉన్నత ఆశయాలతో రాజకీయాలలో ఉండాలనే వ్యక్తులతో స్థాపించబడాలి. నడపబడాలి. మీరే ఆలోచించండి. స్వాతంత్ర్యం రాకపూర్వం, కాంగ్రెస్‌పార్టీ కొంతమంది ఆలోచనాపరమైన వ్యక్తులతో స్థాపించబడింది. అది ఒక సంస్థగా ఉండేది. అది అప్పటిలో రాజకీయాలు చేసిన బ్రిటిష్‌వారితో పోరాడి, నిస్వార్థంతో, సమైక్య ధృక్పథంతో ఉండేది. మరి ఇప్పటి కాంగ్రెస్ అలావుందా? అప్పటిలో కాంగ్రెస్ సంస్థాగతమైనది. ఇప్పుడు అది ఒక రాజకీయ పార్టీ. అన్ని రాజకీయ పార్టీలలో ఉండే లొసుగులే దానిలోనూ ఉన్నాయి. మన దేశంలో కుటుంబపార్టీలలో జాతీయ కాంగ్రెస్‌తో మొదలుకుని ఇంచుమించూ అన్ని రాష్ట్రాలలోనూ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వై.యస్. ఆర్‌సిపి, టిడిపి, తమిళనాట డిఎంకె, కర్ణాటక జెడియస్, మహారాష్ట్రలోని శివసేన, యన్‌సిపి, ఉత్తరప్రదేశ్‌లోని ఎస్పీ, బిఎస్‌పి, సిజెపి, ఆర్‌సిడి బీహార్‌లోని ఆర్‌జెడి, బెంగాల్‌లోని టియమ్‌సి, వగైరా చాలా పార్టీలు రాజకీయ కుటుంబాలు నడిపేవే. అవినీతి, కుటుంబ పాలన అనే అస్త్రాలను ప్రధాని మోడీ వాడినప్పటికీ వాటి ప్రభావం ఈ ఎన్నికలలో తక్కువే. చివరికి మోడీ ఈ విషయాన్ని గ్రహించి హిందూత్వ సిద్ధాంతాన్ని తెరపైకితెచ్చారు. కానీ మీరే ఆలోచించండి. ఈ కుటుంబ రాజకీయాలు ఎంత మన రాజకీయ వ్యవస్థలో కూరుకుపోయి ఉన్నాయి. అంటే చివరికి ఇప్పుడు ఏర్పడిన మోడీసర్కార్ (3.0)లో కుటుంబ పార్టీల బలం చాలా ఉంది. తెలుగుదేశం పార్టీ, చిరాగ్ పాశ్వాన్ పార్టీ అయిన యల్‌జెపి, జయంత్ చౌదరి (చౌదరీ చరన్‌సింగ్ మనవడు) పార్టీఅయిన ఆర్.ఎల్.డి అన్నీకుటుంబ రాజకీయ పార్టీలే. వాటి మద్దతుతోనే మోడీ మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇదే విడ్డూరం. అంతే కాదు, అవినీతిలో కూరుకున్న అనేకులను బిజెపి తమ పార్టీలోకి ఆహ్వానించింది. వారిని అక్కున చేర్చుకోవడంతో అవినీతిపై ఉక్కుపాదం మోపుతుంది మా ప్రభుత్వం అనటం కొంతవరకు హాస్యాస్పదమైనది. ఈ ఎన్నికలలో విపక్షాలు అనేక కష్టాలను అంటే అంగ, అర్థబలాలు లేక ఎదుర్కొన్నప్పటికీ పాలకపక్షం వారిని ఇబ్బందులకు గురి చేసినప్పటికీ, ప్రజల మన్ననలను ఒకింత గెలుచుకున్నాయి. మేముకూడా పాలక పక్షానికి దీటుగా విజయం సాధించాము అనేలాగా సీట్లు తెచ్చుకున్నాయి. ఆ దర్జా వారికి ప్రజలు కల్పించారు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యం సమతుల్యమైన ప్రభుత్వం ఏర్పడ్డాయి. ఏదిఏమైనా ప్రధాని మోడీ పరిపాలనలో దిట్ట. రామమందిరం అయోధ్యలో కట్టించడం కానీ, ఆర్టికల్ 370ని రద్దు చేయడం కానీ ప్రధాని మోడీ వల్లే జరిగాయి. ఇకపై మోడీప్రభుత్వం అన్ని రాజకీయపార్టీలను సంప్రదించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళుతుందని ఆశిద్దాం. ●

june14MN 5 PG -GNT.qxd:june14MN 5 PG -GNT.qxd 01/01/01 8:36 AM Page 1



# గుంటూరు వార్త



## బాపట్ల రైల్వే స్టేషన్‌లో
# మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

**ఎంపి తన్నెటి కృష్ణప్రసాద్**

బాపట్ల,జూన్14 ,ప్రభాతవార్త: బాపట్ల రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపి తన్నెటి కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్‌ను ఎంపి కృష్ణప్రసాద్ శుక్రవారం అకస్మీకంగా తనీఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు,ఎటువంటి ట్రైన్ నిలుపుదల చేస్తున్నారు. ఇంకా ప్రయాణికులకు ఎవిదమైన సౌకర్యాలు కల్పించాలి అనే అంశాలను



ఆయన క్షుణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌లో 5 ప్లాట్‌ఫారాలు ఉన్నాయని వాటిని అపరైలేజేషన్ చేయడానికి రైల్వే జిఎంతో మాట్లాడతాన్నారు.అ దే విధంగా బాపట్లలో పాస్ట్ ట్రెయిన్ నిలుపుదల గల అవకాశాలను రైల్వే మినిస్టర్‌తో కలిసి స్వయంగా మాట్లాడి అవసరమైన ట్రైన్స్‌ను నిలుపుదల చేసే విధంగా కృషి చేస్తానన్నారు. చీరాల,బాపట్ల నుంచి అనేక మంది గుంటూరు కు ఉద్యోగాల నిమిత్తం వెలుతున్నారని వారికి కనెక్టీవ్ ట్రైన్‌అ వసమని ప్రయాణికులు ,ఉద్యోగులు తెలియజేసారన్నారు. వారి సమస్యను దృష్టిలో పెట్టుకుని బాపట్లలో ఇంటర్ సిటి ట్రైన్ నిలుపుదల చేయిస్తానన్నారు.రైల్వే స్టేషన్‌లో రిజిస్టర్‌ను ఏర్పాటు చేయిస్తాని దానిలో ప్రయాణికుల సమస్యలను తెలియజేయవచ్చునన్నారు. అంతేకాకుండా తన కు స్వయంగా ఫో న్ చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేస్టేషన్ మాస్టర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ. 3.20 లక్షలు విలువైన గంజాయి పట్టివేత


విజయపురిసౌత్, జూన్ 14 ప్రభాతవార్తః మండలంలోని విజయపురిసౌత్ అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద శుక్రవారం రూ. 3 లక్షల విలువైన గంజాయిని అధికారులు పట్టుకున్నారు. పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో రూరల్ సీఐ సురేష్ విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మాచర్ల వైపు వస్తున్న కేఏ03ఎండి 2710 నంబరు గల కారును చెక్‌పోస్టు వద్ద అధికారులు నిలిపి తనిఖీ చేశారు. కారులో 32 కేజీలు ఉన్న 19 ప్యాకెట్లు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో




ప్రయాణిస్తున్న మడకా రాంబాబు, బోరగా రాజేశ్వరి, చోళంగి చంద్రశేఖర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వీరు కర్ణాటక బోర్డర్ వద్ద రాజశేఖర్‌రెడ్డి, న ు ం ె ం ద ర్ ె డ్డి ల కు ు అందించేందుకు గంజాయిని తరలిస్తున్నట్లు విచారణలో తెలిసిందని సీఐ చెప్పారు. త్వరలోనే రాజశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డిలను అదుపులోకి తీసుకుంటామని చెప్పారు.

## చిప్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

గుంటూరు విద్య,జూన్ 14,ప్రభాతవార్త : స్థానిక చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కళాశాల ప్రాంగణంలోని సెమినార్‌హాల్లో నిర్వహించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర




తెలియజేశారు.రమేష్ హాస్పటల్ నుంచి పలువురు సిబ్బందితో పాటు డాక్టర్ ఆర్.మమతా శిబిరానికి హాజరైనట్లు ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి డాక్టర్ సుబ్బారావు తెలిపారు.ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర భంగా విద్యా ర్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.శిబిరంలో విద్యార్థులతోపాటు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందితోపాటు మొత్తం 60మంది పాల్గొన్నట్లు తెలిపారు.కళాశాల పరిసర ప్రాంతాలైన దాసరిపాలెం,ఓబులనాయుడుపాలెం గ్రామాల్లో రక్తదానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్,అధ్యాపక, సిబ్బందిని అభినందించారు.

## యార్డుకు 29వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, జూన్ 14, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 29,324 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 31,130 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 10,588 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 18,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.11,000నుంచి 16,000 వరకు, 273 నంబర్ రకం రూ.10,000 నుంచి రూ.16,000 వరకు, 341 నంబర్ రకం రూ.8,500 నుంచి 17,200 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.19,700వరకు, బాడిగి రూ.9,000 నుంచి 17,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.10,500 వరకు ధరపలికింది.

## 'వీధి కుక్కలకు సంతాన నియంత్రణ
# ఆపరేషన్లు, టీకాలు'

గుంటూరు నగరపాలక సంస్థ, జూన్ 14,ప్రభాతవార్త : నగరపాలక సంస్థ పరిధిలోని వీధి కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు,యాంటీ రేబిస్ టీకాలు చేయడం జరుగుతుందని,ప్రజలు,జంతు ప్రేమికులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సహకరించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి శుక్రవారం కోరారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జాతీయ జంతు సంక్షేమ సంఘం,హర్యానా చే గుర్తింపు పొందిన "స్నేహ్ వెల్ఫేర్ సొసైటీ" టెండర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంచే 2023-26కు గాను గుంటూరు నగర,పంచాయితీల పరిధిలోని వీధి కుక్కలకు సంతాన నియంత్రణ,యాంటీ రేబిస్ టీకాలు నిర్వహించడానికి ఒప్పంద అనుమతులు పొంది ఉన్నారని తెలిపారు.జిఎంసి అధికారుల కమిటీ పర్యవేక్షణలో నిర్ధేశిత నిబంధనల మేరకు స్థానిక ఏటుకూరు రోడ్డులోని ఎబిసి సెంటర్‌లో నిపుణులైన పశువైద్యులచే వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించి,అనంతరం వాటికి తగు వైద్యం,ఆహారం అందించి,కోలుకున్న 4రోజుల పిదప మళ్ళీ యధాస్థానంలో విడిచి పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.కనుక నగర ప్రజలు,జంతు ప్రేమికులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాలకు జిఎంసి కి చెందిన నిపుణులైన సిబ్బంది వాహనంతో వచ్చినప్పుడు వీధి కుక్కలను పట్టించడంలో సహకరించాలని కోరారు.

## బక్రీద్ పండుగ నిర్వహణపై ప్రత్యేక సమావేశం

గుంటూరు నగరపాలక సంస్థ, జూన్ 14,ప్రభాతవార్త : బక్రీద్ పండుగ సహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని,నగర పాలక సంస్థకు ముస్లీ మత పెద్దలు సహకరించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి కోరారు.కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం నగర పాలక సంస్థలోని సమావేశ మందిరంలో ఈనెల 17న జరగబోయే బక్రీద్ పండుగ నిర్వహణ పై ముస్లీం మతపెద్దలు,గో సంరక్షణ సమితి సభ్యులు,పోలీసు,రెవెన్యూ,పశుసంవర్ధక శాఖ,ప్రజారోగ్య అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ మంచి ఆరోగ్యకర వాతావరణంలో జరుపుకోవాలని,ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.1977ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం మరియు పశు సంరక్షణ చట్టం సెక్షన్ 05ప్రకారం రా ష్ట్రంలో మగ లేదా ఆడ అయినటువంటి ఆవు,దూడలను,గేదెలను ఎట్టి పరిస్థితుల్లోను వధించరాదని స ్పష్టంచేశారు.మసీదుల్లో ముస్లీం పెద్దలు కూడా గోవధ నిషేదం,పండుగ నిర్వహణపై సూచనలు చేయాలన్నారు.జిఎంసి పరిధిలో జిఎంసీ ప్రజారోగ్య అధికారులు,ఇతర శాఖల అధికారులతో 4బృందాలను ఏర్పాటుచేస్తున్నామని ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ఎక్కడైనా గోవధ జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే జిఎంసీ కంట్రోల్‌రూమ్ 98499 08391 లేదా 0863-2345103 నంబర్లకు కాల్‌చేసి తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట సుబ్బయ్య,వెంకట లక్ష్మీ,సిఎంఓహెచ్ డాక్టర్ ఆషా,ఎంహెచ్ఓ (ఎఫ్ఎసి) మధుసూదన్,ఎస్ఎస్‌లు,గోసంరక్షణ సమితి సభ్యులు,ముస్లీ మతపెద్దలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




**'కూటమి' కేబినేట్‌లో ఉమ్మడి జిల్లాకు కీలక శాఖ**

## రచయిత్రులకు మాత్రమే ఆచార్య ఎన్జీరంగా సాహిత్య పురస్కారం-2024

**--ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు**

గుంటూరు కల చ్చరల్,జూన్ 14,ప్రభాతవార్త : ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ ఆం ధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 2024సంవత్సరానికి "ఎన్జి రంగా సాహిత్య" పురుస్కారాలకు ఈ ఏడాది రచయిత్రులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు డాక ్టర్ జక్కంపూడి సీతారామారావు పేర్కొన్నారు.2021-23సంవత్సరాల్లో తెలుగు రచయిత్రులు రాసిన నవలలు మాత్రమే పరిశీలనకు పంపాలన్నారు.ఎంపికైన నవల్లో మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.10వేలు,ద్వితీయ స్థానానికి రూ.5వేలు నగదు పురస్కారం అందజేస్తామన్నారు.పోటీకి తమ రచనలు పంపేవారు నాలుగు ప్రతులుచొప్పున డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, 202-శ్రీ వెంకట సాయి రెసిడెన్సీ,2వ లైను రామయ్యనగర్,ఒంగోలు 523 002, ఫోన్ నెం.98497 99711కు పంపాలన్నారు.విజేతల ఎంపికలో న్యాయ నిరే ్ణతల అభిప్రాయమే తుది నిర్ణయం అన్నారు.2024నవంబర్ 7వ తేది గుంటూరులో జరిగే ఆచార్య ఎన్జీ రంగా జన్మదినోత్సవం వేడుకలు సందర్భంగా విజేతలకు నగదు బహుమతి ప్రధానం మరియు సన్మానం జరుగుతాయని తెలిపారు.విజేతలు,రచయితలు అందరూ తప్పక పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.మరిన్ని వివరాలకు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు ఫోన్ నెం.98494 97739, డాక్టర వెన్నిశెట్టి సింగారావు ఫోన్ నెం.93930 15584,డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు 98483 51517లలో సంప్రదించాలని డాక్టర్ సీతారామారావు కోరారు.

## నేడు ఏఎన్‌యు ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్ 14,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెల్ఫ్ సపోర్టు కేటగిరిలో భర్తీ చేయనున్న డ్యూయల్ డిగ్రీ ఇంజనీరింగ్ కోర్సులకు నిర్వహిస్తున్న ఏఎన్యూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్ నేడు (శనివారం) నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్



జి.అనిత తెలిపారు.ఉదయం 11 నుంచి 12.30వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు.పరీక్షా కేంద్రాలుగా ఏఎన్యూలోని స్టాటిస్టిక్స్ విభాగం,విజయవాడలోని నలంద డిగ్రీ కళాశాల,విశాఖపట్నంలోని ఎమ్ఎస్ఆర్ఎస్ సిద్ధార్ధ కళాశాల్లో ఈ పరీక్షను నిర ్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.బిటెక్ ప్లస్ ఎంటెక్ డ్యూయల్ డిగ్రీ విధానంలో అడ్మిషన్లు కోసం ఈ పరీక్ష నిర్వహిస్తుండగా పరీక్షకు సకాలంలో దరఖాస్తు చేసుకోలేని వారు నేరుగా తమ ఆధార్‌కార్డు,ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సర్టిఫికేట్‌ను ఆయా పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకెళ్ళి సంబంధిత అధికారి అనుమతి తీసుకొని పరీక్షకు హాజరు కావచ్చని డాక్టర్ అనిత సూచించారు.కాగా డ్యూయల్ డిగ్రీ విధానంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరి ంగ్-120,ఎలక్ట్రానిక్స్ అండ్ క మ్యూనికేషన్ ఇంజనీరింగ్ -120,మెకానికల్ ఇంజనీరింగ్,సివిల్ ఇంజనీరింగ్,ట్రిపుల్ ఈ 30, డాటా సైన్స్ 60, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ అండ్ మిషన్‌లెర్నింగ్ 60, సైబర్ సెక్యూరిటీ 60, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ 40,బ్యాచిలర్ ప్లానింగ్ 40సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు.ప్రస్తుతం వేగంగా అభివృది ్ధ చెందుతున్న రంగాలను పరిగణనలోనికి తీసుకొని గడిచిన ఏడాది నుంచి ఏఎన్యూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.డేటా సైన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్,మిషన్ లెర్నింగ్,సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉండడంతో ఈ కోర్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## అవగాహన...లో చేగువేరా జయంతి

గుంటూరు కల్చరల్, జూన్ 14,ప్రభాతవార్త : ప్రపంచ ప్రజలను ప్రభావితం చేసిన విప్లవ నాయకుడు చే గువేరా సమకాలీన వ్యవస్థపై తిరుగుబాటు చేయడమే సమస్యలకు పరిష్కారమని నమ్మి పోరాటలు చేసిన విప్లవజ్యోతి అని అవగాహన సంస్థ సభ్యులు జయంతి కార్యక్రమంలో నివాళులరి ్పంచారు.శుక్రవారం సాయంత్రం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో విప్లవ నాయకుడు చే గువేరా జయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ అర్జెంటీన మార్కిస్టు విప్లకారుడైన వైద్యుడు,రచయిత,మేధావి,గెరిల్లా నాయకుడు,సైనిక సిద్ధాంతకుడైన చే గువేరా క్యూబా విప్లవంలో ప్రముఖపాత్ర వహించాడన్నారు.రాజకీయ విశ్లేషకులు




ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ చేగువేరా క్యూబాను నియంతపాలన నుంచి విముక్తి చేయడంలో గెరిల్లా పోరాటం చేసి విజయం సాధించాడని,క్యూబా తిరుగుబాలు తర్వాత ప్రభుత్వంలో ప్రధాన బాధ్యతలను చేపట్టి అనేక వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టాడన్నారు.చే గువేరా మరణించిన తర్వాత అతడి విలక్షణ శైలి కలిగిన ముఖాకృతి ప్రపంచ వ్యాప్తంగా విప్లవభావాల సంస కృతికి ప్రపంచ చిహ్నంగా మారిందంటే చే గువేరా ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ కాంగో కిన్షాసాలో బోలివియాల్లో యుద్దాలకు నాయకత్వం వచ్చిన చే గువేరా ప్రపంచ పీడితుల పక్షాన పోరాడే యోధుడిగా గుర్తింపు పొందాడన్నారు.కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు,లక్ష్మారెడ్డి,అనిల్‌కుమార్ తదితరులు ప్రసంగించారు.

## 'సామాజిక భద్రత ఫించన్ల సొమ్ము పెంపు అభినందనీయం'

గుంటూరు విద్య,జూన్ 14,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సామాజిక భద్రత ఫించను పెంపుకు సంబంధించి అమలుకు సత్వర నిర్ణయం తీసుకోవడం ఎంతైనా అభినందనీయమని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు,గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి వి.పాండురంగ విఠల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా పరిపాలన ఎన్డిఏ కూటమి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పరిపాలనను ప్రారంభించినందుకు అభినందనలు తెలియజేస్తున్నాం.మరీ ముఖ్యంగా మొట్టమొదటి సంతకం మెగా డిఎస్సీ కి,అదేవిధంగా దివ్యాంగులకు పెన్షన్ రూ.3000ల నుంచి రూ.6000లకు పెంచడం,మరియు బీద బడుగు బలహీన వర్గాలకు అన్న సంతర్పణ చేసే సంకల్పంతో అన్న క్యాంటీన్లు పునరుద్దరించడం హర్షించదగిన విషయాలని తెలిపారు.గత ప్రభుత్వం దురుద్దేశపూర ్వకంగా ప్రవేశపెట్టడానికి ప్రయత్నించిన టైటిల్ యాక్టును రద్దుచేయడం ద్వారా అనేక ప్రజాహిత కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా నారా చంద్రబాబు నాయుడు ఒక గొప్ప పరిపాలన ప్రారంభించి నందుకు చంద్రబాబు నాయుడుకి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## సాగరమాత ఆలయం వరకు కాలినడకన ర్యాలీ

మాచర్ల, జూన్ 14 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలోని 30, 31 వార్డులకు చెందిన సుమారు 100 మంది శుక్రవారం కాలినడకన మండలంలోని విజయపురిసౌత్‌లో గల సాగరమాత ఆలయానికి ర్యాలీగా చేరుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, మాచర్ల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో వారు మొక్కులు తీర్చుకునేందుకు సాగరమాత ఆలయానికి చేరుకున్నారు. సాగరమాతను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈర్యాలీని టీడీపీ సీనియర్ నేత యెనుముల కేశవరెడ్డి ప్రారంభించారు.



## రెవెన్యూశాఖ మంత్రిగా
# అనగాని సత్యప్రసాద్

రేపల్లె, జూన్ 14, ప్రభాతవార్త : నూతన ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంలో రేపల్లె నియోజకవర్గం నుండి ఘన విజయం సాధించిన స్థానిక శాసనసభ ్యలు అనగాని సత్యప్రసాద్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెవెన్యూశాఖను కేటాయించటం పట్ల ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేశారని రేపల్లె నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనగాని సత్యప్రసాద్ మూడుసార్లు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించినందుకు ఆయనపై ఉన్న నమ్మకంతో ముఖ ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ అనగాని సత్యప్రసాద్‌కు సముచిత స్థానం కల్పించారని తెలియచేశారు. నియోజకవర్గ ప్రజలు అనగాని సత్యప్రసాద్‌కు మంత్రిగా పోర్టు పోలియో రావటంతో ఈ ప్రాంత ప్రజలు హార్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. టపాసులు కాల్చి అనగాని సత్యప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు.

## ప్రజల నిశ్శబ్ధ విప్లవానికి తార్కాణం: ఆలపాటి రాజా

తెనాలి,జూన్ 14, ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అభ్యర్దులు ఘన విజయం సాధించడానికి ప్రదాన కారణం జగన్ ప్రభుత్వం పట్ల విసిగిపోయిన ప్రజలు నిశ్శబ్ద విప్లవంలా తమ ఓటును వినియోగించుకుని తగు బుద్ది చెప్పారని ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నూతన కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్ళడం శుభపరిణామమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, గుంటూరు నుండి పార్లమెంట్ నుండి విజేతగా నిలిచిన పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి నియోజకవర్గం నుండి విజేతగా నిలిచిన నాదెండ్ల మనోహర్‌లు మంత్రి పదవులు



కూడా దక్కించుకోవడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నాడు ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన సందర్భంలో ప్రజలు ఏ విధంగా భ్రమరదం పట్టారో అంతకు మించిన ఘన విజయాన్ని కూటమి అభ్యర్థులకు అందించారని ఇది ప్రజాస్వామ్య విజయమన్నారు. ఎపి అంటే అమరావతి, పోలవరం అన్న తీరుగా ఆ రెండు అంశాలకు తగు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా తెనాలి ప్రాంతం కూడా మరింత అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయని, అందుకు మన వంతుగా పూర్తి సహకారం అందించాల్సి ఉంటుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కత్తెర సురేష్‌కుమార్, స్థానిక నాయకులు పెండ్యాల వెంకట్రావు, ఖుద్దూస్, తాడిబోయిన హరిప్రసాద్ తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వ్యాయామ విద్య సంచాలకులుగా ప్రొఫెసర్ పాల్‌కుమార్ బాధ్యతల స్వీకారం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్ 14,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వ్యాయామ విద్య విభాగం సంచాకులుగా ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్‌గా తనకు బాధ్యతలు అప్పగించిన విసి ప్రొఫెసర్ రాజశేఖర్,రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణలకు



ధన్యవా దాలు తెలిపారు.గతంలో ఆరోగ్య సమస్యల కారణంగా విధులకు దూరంగా ఉన్నానని వర్సిటీలో క్రీడల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.రాజధాని విశ్వవిద్యాలయంగా విరాజిల్లుతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యాన్ని క్రీడల కేంద్రంగా రూపుదిద్దుతానని పేర్కొన్నారు.విభాగంలో అధ్యాపకులు,ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిఎన్‌టియుసి ఉద్యోగ సంఘం అధ్యక్షుడు వి.విష్ణుప్రసాద్,నాయకులు డాక్టర్ ఎం.వి.రమణ,తదితరులు క్రీడా సౌకర్యాలను సెలవుల్లో కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వర్సిటీకి ప్రస్తుతం వేసవి సెలవులు ఉండడంతో ఇండోర్ స్టేడియంలో ఉద్యోగులు ఆయా క్రీడలు ప్రాక్టీస్ చేసుకునే వీల్లేకుండా పోయిందని పాల్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళారు.వెంటనే ఆయన స్పందిస్తూ సెలవుల్లో సైతం ఇండోర్ స్టేడియంలో ఉద్యోగులు ఆయా క్రీడలకు ప్రాక్టీస్ చేసుకునే వేసులుబాటు కల్పించే అవకాశాలను పరిశీలిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంలో ఉద్యోగుల ఎల్ రాంబాబు, ఆర్.ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.


**దేవాదాయ ధర్మదాయశాఖ**

**శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి దేవస్థానము**

**అడిగొప్పల గ్రామము, దుర్గి మండలం, పల్నాడుజిల్లా - 522612**

తేది.15/07/2024 నుంచి 14.07.2025 వరకు దేవస్థానం ప్రాంగణం నందు ఐస్ మరియు ఐస్‌క్రీములు అమ్ముకొను లైసెన్సు హక్కునకు తేది: 24/06/2024న ఉదయం 10-00 గంటలకు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండర్ నిర్వహించబడును. తేది: 20.06 .2024 నుంచి తేది: 23.06.2024 వరకు టెండర్ షెడ్యూలును ఆఫీస్ కార్యాలయం నందు పొందగలరు. ప్రథమ ధరావత్తు క్రింద రూ.2,00,000/-లు చెల్లించవలెను.

తేది: 01/07/2024 నుంచి 31.03.2025 వరకు దేవస్థానం ప్రాంగణం నందు ఖాళీస్థలం నందు బొమ్మల కొట్టు మరియు ఇతర సామగ్రిని అమ్ముకొను లైసెన్సు హక్కునకు బహిరంగ వేలము ద్వారా నిర్వహించబడును. తేది: 24/06/2024న ఉదయం 11-00 గంటలకు ఖాళీస్థలంనకు బహిరంగ వేలము నిర్వహించబడను. ఖాళీస్థలం 1కి డిపాజిట్ రూ.2000/-లు చెల్లించి బహిరంగ వేలము నందు పాల్గొనవలెను. హెచ్చు పాట మొత్తము ముందుగా చెల్లించి ఖాళీస్థలం నందు ప్రవేసించవలెను.

**పై తెలిపిన పాటల వివరములు మరియు షరతుల కొరకు 9390855670 ను సంప్రదించగలరు.**

**ఇట్లు**
**అమ్మవారి సేవలో**
**సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి**

**యాగంటి వెంకటేశ్వర్లు, బి.ఎ.,**
**వ్యవస్థాపక ధర్మకర్త**

## ఎంత త్వరగా పద్ధతులు మార్చుకుంటే అంతే మేలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్14,ప్రభాతవార్త: ఐదేండ్ల అరాచక వైకాపా పాలనకు అలవాటుపడిన యంత్రాంగమంతా ఎంత త్వరగా వారి వారి పద్ధతులు మార్చుకుంటే అంతమేలని మాజీమంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వివిధ సమస్యలతో తమ వద్దకు వచ్చే ప్రజలందరికి ప్రతిఒక్క అధికారి, ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది జవాబుదారితనంతో వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అఖిలభారత సర్వీసుల అధికారులకు ఏఏ విషయాలలో అయితే తీరుమారాలని దిశానిర్దేశం చేశారో అవే అందరికి వర్తిస్తాయన్నారు. రాష్ట్రంలో కొలువు తీరింది ప్రజాప్రభుత్వమనే స్పృహను ప్రతి ఒక్కరూ గమనంలోకి తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికలలో చిలకలూరిపేట నుంచి తెలుగుదేశం కూటమి తరుపున అఖండ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన ఆయనను శుక్రవారం వివిధశాఖల అధికారులు కలిసి అభినందనలు తెలియచేశారు. చిలకలూరిపేట పండరీపు రంలోని ప్రత్తిపాటి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి సన్మానాలు చేశారు. పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రభుత్వ పదకాలు, విధాన నిర్ణయాలను అమలుచేయడం, ప్రజల్లోకి తీసుకొని వెళ్లడంతో అధికార యంత్రాంగానిదే కీలకపాత్ర అని, దానిని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని కోరారు. ప్రత్తిపాటిని కలిసిన వారిలో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆర్డీవో అధికారులు, నాదెండ్ల మండల విద్యాశాఖ అధికారులు,, విద్యుత్‌శాఖ ఏడిఈ, పట్టణ సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, మహిళా పోలీసులు తదితరులు ఉన్నారు.







## నాగభైరు సుబ్బారావు మృతిపట్ల ప్రత్తిపాటి సంతాపం



చిలకలూరిపేట,జూన్14,ప్రభాతవార్త: మండలంలోని నాగభైరువారిపాలెం గ్రామంలో జాతీయస్థాయిలో కాకతీయ కళాపరిషత్ పేరిట నాటకపోటీలు నిర్వహించిన కళాపరిషత్ అధ్యక్షులు నాగభైరు సుబ్బారావు(86) శుక్రవారం మృతిచెందారు. గ్రామీణ ప్రాంతంలో పరిషత్‌ల నిర్వహణకు కాకతీయ కళాపరిషత్ గీటురాయిగా నిలబడటానికి సుబ్బారావు చేసిన కృషి కీలకమైనది. నాటకపోటీలను చూసేందుకు తొలిసారిగా టికెట్ ప్రవేశపెట్టి నాటకాలు చూసే ప్రతి ఒక్కరూ టికెట్ కొనుక్కొని నాటకాలు చూసే పరిస్థితిని సుబ్బారావు ప్రవేశ పెట్టారు. ఆ పరిషత్ కాకతీయ కళాపరిషత్ నడిచినంతకాలం టికెట్ కొనుక్కొని నాటకాలు చూసే పద్ధతిని కొనసాగించారు. సుబ్బారావు మృతిపట్ల మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, చిలకలూరిపేట మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, సాహితీవేత్త డాక్టర్ జక్కంపూడి సీతారామయ్య, ప్రముఖ రంగస్థల కళాకారులు, దర్శకులు మల్లాది శివన్నారాయణ, కొల్లా రాధాకృష్ణ, జరుగుల రామారావు, నాయుడు గోపి, కృష్ణేశ్వరరావు, కళాసదస్సు అధ్యక్షులు కందిమళ్ల నారాయణమూర్తి, టి కృష్ణ మెమోరియల్ కళాపరిషత్ అధ్యక్షులు దండా గోపి, పుచ్చలపల్లి సుందరయ్య కళాపరిషత్ కన్వీనర్ ముత్తవరపు సురేష్‌బాబు, ముద్దన రాఘవయ్య చౌదరి తదితరులు సంతాపం తెలియచేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

చిలకలూరిపేట,జూన్14,ప్రభాతవార్త: పట్టణంలోని టౌన్2 పరిధిలోని పురుషోత్తమపట్నం, సొలసవారి వీధి, శిల్పశాల వరకు, పోలిరెడ్డిపాలెం కొండ్రుపాడు వరకు, చిలకలూరిపేట మండలంలోని వేలూరు, తుర్లపాడు, సందెపూడి, కుక్కపల్లివారిపాలెం గ్రామాల ప్రాంతాలలో శనివారం ఉదయం 9గంటలనుంచి మద్యాహ్నం రెండు గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాక డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఈఈ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## రూ.2లక్షలు విలువైన విద్యుత్ తీగలు చోరీ

యడ్లపాడు, జూన్ 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని మైదవోలు వెళ్ళే రోడ్డులో ఉన్న సాయినగర్ స్థిరాస్తి వెంచర్‌లోని సుమారు రెండు లక్షల విలువైన విద్యుత్తు తీగలు చోరీకి గురైనాయని విద్యుత్తు శాఖ ఏఈ సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ఊరి వెలుపల ఉన్న సదరు స్థిరాస్తి వెంచర్‌లో ఇళ్ల నిర్మాణాలు లేక నిర్మానుష్యంగా ఉండటంతో దొంగల పని సులువైందని, 320 మీటర్ల పొడవైన విద్యుత్తు స్తంబాలకు ఏర్పాటు చేసిన అల్యూమినియం విద్యుత్తు తీగలను బుధవారం రాత్రి దొంగలు ఎత్తుకెళ్ళారని, వెంచర్‌కు కాపలా ఉండే వ్యక్తి గురువారం ఉదయం దొంగతనాన్ని గుర్తించి వెంచర్ యజమాని కృష్ణకుమారికి తెలియజేయటంతో అమె విద్యుత్తు అధికారులకు ఫిర్యాదు చేసిందన్నారు. చోరీపై పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు అయన తెలిపారు.



## అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

యడ్లపాడు, జూన్ 14, ప్రభాతవార్త : రైతు భరోసా కేంద్రాలలో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారిని సిహెచ్ సరిత తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అమె శుక్రవారం తెలిపారు. జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలను 50శాతం రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు అవసరమైన వారు అధార్, పట్టాదారు పాసు పుస్తకాల జిరాక్స్‌లను వెంట తెచ్చుకోవాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తెనపల్లి, జూన్ 14 ప్రభాతవార్త : పట్టణంలో శనివారం ట్రీ కటింగ్, మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ పి.రవికిరణ్ తెలియజేశారు. పట్టణంలోని రఘురాంనగర్, రాజులకాలనీ, బోయకాలనీ, వీరాంజనేయనగర్, శ్రీరామ్‌నగర్, పార్కు ఏరియాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.


## ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసిన ముఖ్యమంత్రికి అభినందనలు

సత్తెనపల్లి, జూన్ 14 ప్రభాతవార్త : గత ప్రభుత్వ హయాంలో తీసుకొన్న తుగ్లక్ నిర్ణయం అయిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రజల పక్షాన, న్యాయవాదుల తరపున టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు మద్దినేని వెంకట చలపతిరావు అభినందనలు



తెలియజేశారు. పట్టణంలోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న న్యాయస్థానముల సముదాయముల ప్రాంగణంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ముందుగా న్యాయదేవత విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేసిన నిర్ణయం పట్ల యావత్తు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంబరాలు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనీల్‌కుమార్, న్యాయవాదులు అనుమోలు జయరాం, పూజల వెంకటకోటయ్య, కళ్ళం వీర భాస్కరరెడ్డి, దివ్వెల శ్రీనివాసరావు, పూదోట రాజు, గంగూరి అజయ్‌కుమార్, షేక్.జానీ ఖాజావలి, కొల్లా వెంకటేశ్వరరావు, బి.ఎల్.లక్ష్మి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదవిద్యార్థి ఉన్నతవిద్యకు ఆర్థికసాయం



పెదకూరపాడు, జూన్ 14 ప్రభాతవార్త : సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న పేద విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని టిడిపి సీనియర్ నాయకులు నెలకుదిటి వీర వెంకటవరప్రసాద్ (బుజ్జి) ఆర్థిక సహాయం అందజేశారు. సమాజ అభివృద్ధి కోసం చదువు మార్గమని బుజ్జి నమ్మి ఆచరిస్తున్నారు. పెదకూరపాడు గ్రామానికి చెందిన షేక్.ఇమ్రాన్ కుమారుడు యూసఫ్ పేద విద్యార్థికి సివిల్ ప్రిపరేషన్ జరుగుతుంటే తన మిత్ర బృందంతో ఆయన రూ.15 వేలను అందజేశారు. ఇమ్రాన్ మాట్లాడుతూ పేదలకు బుజ్జన్న అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి శంకర్ తదితరులు ఉన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే అరవింద్‌బాబు వినతి

నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గంలోని వివిధ సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు తమవంతు సహాయ సహకారాలు అందజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీకేర్ లత్కర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతరశాఖల అధికారుల సహకారం కోరుతున్నామని తెలిపారు. ప్రజల వైపు నుండి ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తాము అక్కడకు వెళ్ళడం జరుగుతుందని, పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమస్యలు ఏవీ పరిష్కారం కాలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.



## కోడెల స్టేడియం అభివృద్ధి చేసి ప్రజలకు అందిస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త : పట్టణ ప్రజలకు అవసరమైనటువంటి డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం స్టేడియంలోని క్రీడా మైదానాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడి సమస్యలను క్రీడాకారులను, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా క్రీడా ప్రాంగణంలోని వాకింగ్‌ట్రాక్, స్విమ్మింగ్ ఫూల్, జిమ్ము, షటిల్ కోర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా స్టేడియం అభివృద్ధి లేక వెనుకబడిందన్నారు. క్రీడాకారులకు సరైన వేదిక లేకపోవడంతో ఇబ్బంది పడ్డారని తెలిపారు. పట్టణ ప్రజలు సైతం వాకింగ్, వ్యాయామం చేసుకోవడానికి స్టేడియంలో వసతులు లేకుండా పోయాయన్నారు. డాక్టర్ కోడెల ఏ లక్ష్యంతో స్టేడియాన్ని ఏర్పాటు చేశారో దాని కొరకు అభివృద్ధి చేపడతామన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోనూ పూర్తిగా మూలనపడిన అభివృద్ధిని చేతుల్లో చేసి చూపుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, దేశిరెడ్డి చిన్నపరెడ్డి, కొవ్వూరి బాబు, గంగుల పెద్దిరెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల ఆకాంక్షలను నూతన ప్రభుత్వం నెరవేర్చాలి

నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చిన్నరామిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా యూనిట్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఘన విజయం సాధించిన శాసనసభ్యులకు, ఎం.పి.కి సంఘం తరపున అభినందనలు తెలిపారు. నూతన ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని అందించాలన్నారు. జిల్లాలో ప్రతి నెల నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ డే ను యధావిధిగా నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుక్కా వెంకటేశ్వరరావు, శిద్దాబత్తుని వెంకటేశ్వరరావు, పీటర్, శ్రీనివాసరావు, రాజు, వేములయ్య, దాసు, ఫ్లొరెన్స్, శ్యామ్, రత్తయ్య, సుధ, లక్ష్మిజ్యోతి, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.



## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాతల దినోత్సవం

నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త : రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాతల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. రెడ్‌క్రాస్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ ఆదేశాల మేరకు ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, సభ్యులు కె.ఎం.ఎన్.వి.శ్రీనివాసగుప్తా, బత్తుల మురళీ, రెహంతుల్లా, బివిఎల్ ప్రసాద్, లాజర్, వెంకటగోపయ్య, రామకృష్ణ పాల్గొన్నారు. మొత్తం 38 మంది విద్యార్థినీ విద్యార్థులు రక్తదానం చేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదాన ప్రాధాన్యతను గుర్తించి కొనసాగించాలని వారు కోరారు.



## యుసీమస్ అబాకస్ తరగతులు

నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త : పట్టణంలోని సతీష్‌రోడ్డులో ఉన్న యుసీమస్ అబాకస్ నందు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి డైరెక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. లెవల్ -1 ఫౌండేషన్ బేసిక్ తరగతులు పూర్తి చేసుకున్నవారికి వారు అభినందనలు తెలిపారు. బ్రాంచ్ డైరెక్టర్ బ్లెసీనా కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ పొందినవారితో పాటు ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకు బంగారు పతకాలు అందించామన్నారు. రానున్న రోజుల్లో సంస్థ మరింత పురోభివృద్ధిచెందేందుకు విద్యార్థులకు నాణ్యమైన కోర్సును అందిస్తామని విద్యార్థులు, తల్లిదండ్రులు తమ సేవలను వినియోగించుకోవాలని డైరెక్టర్ బ్లెసీనా కిరణ్ కోరారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన ప్రభుత్వానికి అభినందనలు

నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన ఏపి ప్రభుత్వానికి, సిఎం నారా చంద్రబాబునాయుడుకు పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు, రైతు కూలీలు, ఖాళీ స్థలాల యజమానులు, ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై ఎంతో ఆందోళనతో ఉన్నారన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారితో ఉన్న భయాలు తొలగిపోయాయన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక చట్టాలను భవిష్యత్తులోనూ ఏ ప్రభుత్వం తీసుకురాకుండా భూములకు సంబంధించి రక్షణ చట్టాన్ని అమలు చేయాలని వినియోగదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి విజ్ఞప్తి చేశారు.

## హామీలను అమలు చేసిన సిఎం చంద్రబాబు

నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త : ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన సిఎం నారా చంద్రబాబునాయుడుకు ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌వలి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యంగా సామాజిక పెన్షన్‌లను ఇచ్చిన మాట ప్రకారం రూ.6 వేలను దివ్యాంగులకు పెంచారన్నారు. వితంతువు, వృద్ధులకు సంబంధించి రూ.4వేలకు పెన్షన్‌ను అందించి వారి జీవితాలకు భరోసాను కల్పించారన్నారు. అదే విధంగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలని నాయకులు మస్తాన్‌వలి ఆకాంక్షించారు.

## లేమల్లెలో శాంతి కమిటీ సమావేశం



పెదకూరపాడు, జూన్ 14 ప్రభాతవార్త : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని లేమల్లె గ్రామం ముస్లిం సోదరులు మత పెద్దలతో పీస్ కమిటీ మీటింగు నిర్వహించారు. బక్రీద్ రోజు ఎవరూ గోవులను వధించటం చేయరాదన్నారు. గోవధ నిషేధము అని సమావేశంలో సి.ఐ. బ్రహ్మం తెలిపారు. బక్రీద్ పండుగను మతసామరస్యంతో, పవిత్రంగా జరుపుకోవాలే తప్ప ఎటువంటి రాజకీయాలకు తావివ్వకుండా ఎటువంటి గొడవలకు తావు లేకుండా పండుగను జరుపుకోవాలని సి.ఐ.బ్రహ్మం సూచించారు.

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై న్యాయవాదుల అభినందన



వినుకొండ,జూన్14,ప్రభాతవార్త: ఏపీ ల్యాండ్ టైట్లింగ్ రద్దు చేస్తూ సీఎం నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన తొలిరోజే సంతకం చేయడంపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వినుకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.ఎస్.ఎన్.వి నాయుడు ఆధ్వర్యంలో అభినందన సభ శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, నిశ్శంకర శ్రీనివాసరావు, తెదేపా పట్టణ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్ తదితరులు హాజరై సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళా ్యణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేస్తూ సీఎం చంద్రబాబు సంతకం చేయడం అభినందనీయమని న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేశారు.

## సామాజిక కార్యకర్త పి.వి సురేష్‌కు ఘన సన్మానం




వినుకొండ,జూన్14,ప్రభాతవార్త: ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా గుంటూరు మెడికల్ కాలేజిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వినుకొండ పట్టణానికి చెందిన బెస్ట్ సోషల్ యాక్టివ్ వర్కర్ అవార్డు గ్రహీత పి.వి సురేష్‌బాబు ఇప్పటి వరకు 83 సార్లు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాన నిర్వాహక కమిటీ సభ్యులు పి.వి సురేష్‌బాబును శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించింది.

## శిలాఫలకం ధ్వంసంపై కేసు నమోదు



నూజెండ్ల,జూన్14,ప్రభాతవార్త: మండలంలోని చింతలచెర్వు గ్రామానికి చెందిన సచివాలయానికి అంటించిన నవరత్నాలు శిలాఫలకంను, ప్రారంభోత్సవ శిలాఫలకంను గ్రామానికి చెందిన చాపలమడుగు మదీన్, బత్తిని కొండయ్య, మల్లెల బాల వెంకటేశ్వర్లు, నక్కా తిరుపతిరావు, మల్లెల శ్రీనివాసరావులు ధ్వంసం చేసినట్లు పంచాయితీ సెక్రటరీ పోనుగుపాటి వెంకట్రావు ఐనవోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఐనవోలు ఎస్ఐ లక్ష్మినారాయణరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అంగన్‌వాడీ పిలుస్తోంది ..ద్వారా ప్రత్యేక చర్యలు



వినుకొండ,జూన్14,ప్రభాతవార్త: చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్చుకునేందుకు అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహిళా శిశు సంక్షేమ పీడి ఉమారాణి తెలియజేశారు. శుక్రవారం ఈ మేరకు పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మూడేళ్ళు నిండిన చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించేందుకు తల్లులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 5 ప్లస్ నిండిన పిల్లలకు అంగన్‌వాడీ సెంటర్లలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపివో అనురాధ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంభంపాడు గ్రామస్తుల ఆందోళన

మాచర్ల, జూన్ 14 ప్రభాతవార్తః పట్టణంలోని పోస్టాఫీసు వద్ద మండలంలోని కంభంపాడు గ్రామస్తులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. వారు మాట్లాడుతూ తామంతా యేడాదిగా గ్రామంలోని పోస్టాపీసులో నెలనెలా బ్రాంచ్ మాస్టార్ కార్తీక్‌కు డబ్బులు చెల్లించామన్నారు. తమ డబ్బులు విత్‌డ్రా చేసుకోవాలంటే రేపు చేద్దాం.. మాపు చేద్దాం అంటూ కార్తీక్ కాలం వెళ్లదీసే వాడని, ఒత్తిడి పెరగడంతో



అతను సెలువుపై వెళ్లారన్నారు. అయితే అతను సెలవుపై వెళ్లాడన్నారు. నూతనంగా ఇన్‌చార్జిగా రాయవరం పోస్టుమాష్టర్ బాధ్యతలు చేపట్టారని, ఆయన్ను అడుగగా తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని చెప్పారన్నారు. తమకు న్యాయం చేసి మా డబ్బులు మాకు ఇప్పించాలని కోరారు. మాచర్ల పోస్టాఫీసు అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో కంభంపాడు గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఆందోళన చేసిన వారిలో సంసోను, లాజర్, చంద్రశేఖరరెడ్డి, హరి, నవ్యశ్రీ, శ్రీలక్ష్మీ, రంగారెడ్డి, లక్ష్మమ్మ, మంగమ్మ, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## గిరిజన ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

రెంటచింతల, జూన్ 14 ప్రభాతవార్తః నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్ట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఇస్లావత్ సేవానాయక్ గురువారం రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. పరిస్థితి విషమించడంతో నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. వివరాలిలా ఉన్నాయి.. జెట్టిపాలెంకు చెందిన సేవానాయక్ కాంట్రాక్ట్ ఉద్యోగిగా యేడేళ్లుగా టెయిల్‌పాండ్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నాడు. కిడ్నీలో రాళ్లు తీయించుకొని శస్త్ర చికిత్స చేయించుకున్న సేవానాయక్ తనను వేరే డిపార్ట్‌మెంట్‌కు మార్చాలని ఉన్నతాధికారులకు విన్నవించుకున్నాడు. ఉన్నతాధికారులు సైతం సానుకూలంగా స్పందించారు. అయితే సెక్షన్ అధికారి సుముఖత చూపకుండా అడ్డుచెప్పడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

## బీసీ బాలుర హాస్టల్ వార్డెన్‌గా సుశీల

రెంటచింతల, జూన్ 14 ప్రభాతవార్తః మండల కేంద్రమైన రెంటచింతలలోని బీసీ బాలుర హాస్టల్ వార్డెన్‌గా కె సుశీల ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి వార్డెన్‌గా గంగాధర్ వ్యవహరించారు.

## ఇంకో అవకాశం ఇస్తారా..? మొరపెట్టుకుంటున్న వాలంటీర్లు

రెంటచింతల, జూన్ 14 ప్రభాతవార్తః ఒక నిర్ణయం జీవితాన్నే మార్చేస్తుందంటారు.. వైసీపీ నేతల బెదిరింపులకు భయపడి, బూటకపు హామీలను నమ్మి రాజీనామా చేసిన వాలంటీర్లు ఈ సామెతనే వల్లె వేస్తున్నారు. ప్రజాసేవ కోసం నియమితులైన వాలంటీర్లను ఎన్నికల సమయంలో పార్టీ కోసం పనిచేయాలని వైసీపీ నేతలు ప్రలోభపెట్టారు. కొందరు లొంగిపోగా, మరికొందరు ఒప్పుకోలేదు. దీంతో వారిని బెదిరించి రాజీనామా చేయించి ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా చేశారు. మండల వ్యాప్తంగా 11 గ్రామ పంచాయతీల్లో దాదాపు 269 మంది వాలంటీర్లను వైసీపీ ప్రభుత్వం నియమించింది. వచ్చేది మరలా వైసీపీ ప్రభుత్వమనే చెప్పి వాలంటీర్లను రాజీనామా చేసి ప్రచారం చేయాలని ఆదేశించారు. దీంతో దాదాపు 61 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ప్రస్తుతం కూటమి అధికారంలోకి రావడంతో వారి భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. నాయకుల మాట నమ్మి రాజీనామా చేసినట్లు వాలంటీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాజీనామా చేయని వాలంటీర్లు సైతం భవిష్యత్‌పై మదన పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వాలంటీర్లను నియమిస్తున్న తరుణంలో తమకు అవకాశం కల్పిస్తుందో లేదేనని ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం తిరిగి తమకు అవకాశం కల్పిస్తుందని వారంతా ఆశగా ఎదురుచూస్తున్నారు.

## కష్టానికి గుర్తింపు .. సర్వే ద్వారా టీడీపీ నేతలకు ర్యాంకులు

రెంటచింతల, జూన్ 14 ప్రభాతవార్తః మండలానికి చెందిన పలువురికి చరవాణి ఫోన్లు వస్తున్నాయి. ఫోన్ తీయగానే నమస్కారం నేను మీ చంద్రబా బునాయుడును మాట్లాడుతున్నా.. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మీ ప్రాంతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించేందుకు మీకో లింక్ పంపడం జరిగింది.. అందులో ఉన్న లింక్‌పై క్లిక్ చేసి మీ ప్రాంతంలో సమర్థవంతంగా పనిచేసిన నాయకులెవరో చెప్పండి.. మీ అభిప్రాయం మేరక పార్టీ కోసం పనిచేసిన నాయకులను గౌరవిద్దాం.. ప్రోత్సహిద్దాం అనేది దాని సారాంశం. ఓ వైపు ప్రమాణ స్వీకారాల హడావుడి.. మరోవైపు ప్రధాన హామీలపై సంతకాలు చేస్తున్నా పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన నాయకులను గుర్తించడానికి అధినాయకత్వం జరుపుతున్న సర్వే ద్వారా సర్వత్రా చర్చలు జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలోనూ బూత్‌ల వారీగా టీడీపీ సర్వే కొనసాగుతోంది. ఆ ప్రాంతంలో పార్టీకి సంబంధించిన నేతల పేర్లు వరుసగా కనిపించి పేర్లు పక్కన ర్యాంకులు ఇచ్చేందుకు బాక్సులు ఉన్నాయి. ఉన్న వారిలో మొదటి ర్యాంకు ఎవరికి ఇచ్చామో.. తరువాత కష్టపడిన వారికి రెండో ర్యాంకు ఇచ్చేలా సర్వే పెట్టారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ జరుగుతున్న ఈ సర్వేపై టీడీపీ కోసం పనిచేసిన నాయకుల్లో ఆతృత కనిపిస్తోంది.

# రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం,ప్రజా పాలన: ఎమ్మెల్యే వేగేశన

**ఫ్లెక్సీల అనవాయితీకి చమరగీతం పాడుదాం: పురపాలక సంఘాన్ని ప్రక్షాళన చేస్తా**

**వైసిపి నాయకులు టిడిపి శ్రేణుల జోలికి వస్తే సహించేదిలేదు**

బాపట్ల,జూన్14,ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం,ప్రజా పాలన వచ్చిందని బాపట్ల శాసన సభ్యులు వేగేశననరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీకార్యాలయంలో శుక్రవారం విలేకరుల



సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి,జనసేన ,టిడిపి ఉమ్మడి కూటమి విజయ కేతనం ఎగరవేయడం జరిగిందన్నారు. ఉమ్మడి కూటమిలో అందరూ చిత్త శుద్దితో పనిచేశారన్నారు. బాపట్ల నియోజవకర్గంలో ఇప్పటి వరకు కనివిని ఎరుగని మెజార్టీతో ఉమ్మడి కూటమి గెలవడం జరిగిందని ఆయన తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఐదు హామీలను నెరవేర్చారన్నారు. తొలి సంతకం నిరుద్యోగలకోసం మెగా డిఎస్సీ పై సంతకం చేసారన్నారు.అ దే విధంగా రాష్ట్ర ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్న ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేస్తూ చేసిన సంతకం,అవ్వా తాతలకు ఫించన్‌ను రూ.3వేలనుంచి 4 వేలకు పెంచుతూ సంతకం చేశారన్నారు. రద్దయిన అన్నా క్యాంటిన్‌లను పునరుద్దరణ,స్కిల్ డెవలప్‌మెంట్ పై సంతకం వంటి ఐదు సంతకాలను పాలన ప్రారంబించారన్నారు. మున్సిపాలిటిని పూర్తి స్థాయిలో ప్రక్షాళణచేస్తానన్నారు.మున్సిపాలిటి అంతా అవినీతిగా మారిందన్నారు. మున్సిపాలిటిలో ఖజానా ఖాళీ అయిందన్నారు.పట్టణ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేయడం ,మెడికల్ కళాశాల పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు నూతనంగా జెసిబి కొనుగోలు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలునిర్వహించి తగు చర్యలు తీసుకొవడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే ఫ్లెక్సీలకు చమరగీతం పాడతామన్నారు. వైసిపి నాయకులు తెలుగు దేశం పార్టీ శ్రేణుల జోలికి వస్తే సహించేదిలేదన్నారు. చూస్తే ఊరుకోమన్నారు. పార్లమెంట్‌జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు,రాష్ట్రపార్టీ నాయకులు తాతా జయప్రకాష్‌నారాయణ,జనసేన పార్టీ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ,గొలపల శ్రీనివాసరావు,తోటనారాయణ,తానికొండ దయాబాబు ,మందపాటి అంద్రేయ,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను మాత్రమే విక్రయించాలి



కొల్లూరు,జూన్ 14, ప్రభాతవార్త :మండలంలోని విత్తన, పురుగు మందుల, ఎరువుల డీలర్లకు వ్యవసాయ అధికారులు శిక్షణ ఇచ్చి పలు సూచనలు చేవారు. శుక్రవరం కొల్లూరు వ్యవసాయశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రేపల్లె ఏడిఎ హుస్సేన్ మాట్లాడుతూ విత్తనాలు, కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలని, ఎరువుల పురుగు మందులు విత్తనాలు ఖచ్చితమైన ధరలకు విక్రయించాలన్నారు. బాపట్ల డిఎవో అధికారి ప్రవీణ్‌కుమార్,బాపట్ల డిఆర్సీ ఏవో ఆర్.విజయబాబు , స్థానిక మండల వ్యవసాయ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, ఏఈవో లక్ష్మీ, నందిని, అన్ని ఆర్బికేల విఏఏలు, విహెచ్ఏలు పాల్గొన్నారు.

## ఐదు సంతకాలు.. అంతటా ఆనందోత్సాహాలు ..

రెంటచింతల, జూన్ 13 ప్రభాతవార్తః సార్వత్రిక ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాన్ని అందుకున్న



చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి హోదాలో గురువారం ఐదు కీలక అంశాలపై సంతకాలు చేసిన సందర్భంగా మండలంలో టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. తొలుత యువతకు పెద్దపీట వేస్తూ మెగా డీఎస్సీపై తొలి సంతకం, ప్రజల్లో ఆందోళన తీర్చేలా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా నిలుస్తూ పెన్షన్ పెంపుపై మూడో సంతకం, నైపుణ్యం, గణనలపై నాలుగోది, అన్న క్యాంటీన్లు పునరుద్ధరణపై ఐదో సంతకం చేయడంపై టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. గులాంలు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉండేది టీడీపీనే

**టీడీపీ వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు**



గురజాల, జూన్ 14 ప్రభాతవార్తః ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అండగా ఉండేది టీడీపీనే అని ఆ పార్టీ వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు అన్నారు. 2014లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ పట్టణాల్లో దాదాపుగా చైర్మన్ పదవి ఆర్యవైశ్యులకే కేటాయించారన్నారు. వ్యాపారస్తులకు అన్ని విధాలుగా తోడ్పాటునందించారన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆర్యవైశ్యులు కూటమికి పట్టం గట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి మంత్రి వర్గంలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన టీజీ భరత్‌కు స్థానం కల్పించడం ఆనందంగా ఉంది. గురజాల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు గెలుపునకు ఆర్యవైశ్యులు కృషి చేయడం పట్ల శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

విజయపురిసౌత్, జూన్ 14 ప్రభాతవార్తః స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985-86 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు బత్తిన శ్రీనివాసబాబు, హైమావతి దంపతులు 2023-24 బ్యాచ్ పదో



తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. పదో తరగతిలో మొదటి ర్యాంకు పొందిన ఎస్.అజయ్‌కుమార్‌కు రూ.10 వేలు, రెండో ర్యాంకు పొందిన కె.జయశ్రీ రూ.5 వేలు, తృతీయ ర్యాంకు పొందిన కె.క్రిస్టియానాకు రూ.3 వేలు, నాలుగో ర్యాంకు పొందిన షేక్ షర్మిలకు రూ.2 వేలు మొత్తం రూ.20 వేల నగదు బహుమతులతోపాటు మెమెంటోలను ప్రధానోపాధ్యాయులు కె.శంకరరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. బత్తిన శ్రీనివాసబాబు మాట్లాడుతూ జీవితంలో మంచిగా స్థిరపడాలంటే పాఠశాల స్థాయి ఒక పునాది వంటిది, గురువులు చెప్పిన విషయాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోగలిగితే భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలను చేరుతారన్నారు. హైమావతి మాట్లాడుతూ మొదటి ర్యాంకులు వచ్చిన విద్యార్థులను ఇదేవిధంగా పై తరగతులలోనూ మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కె.రమణ, కృష్ణమోహన్, ఉపాధ్యాయులు యు.లక్ష్మి, కోట్ల కోటేశ్వరరావు, మల్లికార్జునరావు, విద్యావలంటీర్లు పాల్గొన్నారు.

## పోలేపల్లిలో ఉచిత వైద్యశిబిరం



దుర్గి, జూన్ 14, ప్రభాతవార్త: పోలేపల్లిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మాచర్ల శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ గుర్రం రాజశేఖరరెడ్డి 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్యశాల సిబ్బందితో పాటు స్థానిక ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు.

## భగ్గుమంటున్న కూరగాయల ధరలు

కారంపూడి, జూన్ 14 ప్రభాతవార్త: కూరగాయల ధరలు చుక్కలనంటి మండిపోతున్నాయి. ఏది కొందామన్నా కొనేట్టుగా లేదు. పెరిగిన కూరగాయల ధరలతో పేద ప్రజల నడ్డి విరుస్తున్నట్లు అయ్యింది. కూరగాయల మార్కెట్లోకి వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి నేటి రోజుల్లో పెరిగిన ధరలతో ప్రతిరోజు సతమతమవుతున్నారు. రోజురోజుకు కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఏ కూరగాయలు కొనాలన్నా ధరలు ఘాటు



భగ్గుమంటున్నాయి. సామాన్యుడు కొనాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి దాపురించింది. మొన్నటి వరకు మామూలు ధరలతో ఉన్న కూరగాయలు ఒక్కసారిగా కొండెక్కాయి. మార్కెట్లో కొందామని చూసినా పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి. బెండకాయ, టమాట, బీరకాయ, బంగాళ దుంప, దొండకాయ, పచ్చిమిర్చి ధరలు భగ్గుమంటున్నాయి. ఇక సామాన్యులైతే మార్కెట్లవైపు చూసేందుకు భయపడుతున్నారు. అసలే పనులు లేక సతమతమవుతున్న ప్రజలను, ఆర్థికంగా చితికిపోయిన పేదలను ఈ ధరలు మరింత భయపెడుతున్నాయి. ఏం తినేటట్టు లేదు, ఏం కొనేటట్టు లేదు అన్నాడో సినీకవి. అది అక్షరాల నిజమవుతుందని పలువురు అంటున్నారు. మొన్నటి వరకు టమాట కిలో రూ.10 ఉండగా నేడు రూ.60 పలుకుతుంది. కిలో మిర్చి 40 ఉండగా ఇప్పుడు 80 కి చేరింది. బంగాళదుంప రూ.20 ఉండగా రూ.60 రూపాయలు, వంకాయ 40 ఉండగా 60 రూపాయలు, బెండకాయ 70 రూపాయలకు విక్రయిస్తున్నారు. కొత్తిమీర, పొదిన ధరలు కూడా పెరిగిపోయాయి. ఆదివారం వస్తే చికెన్, మటన్ లాంటి మాంసాహారాలు ముక్కంగా టమాట వినియోగం ఎక్కువగా ఉంటుంది. కానీ టమాట ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఆదాయం అంతంత మాత్రంగానే ఉండి కానీ, కూరగాయల ధరలు అందుబాటులోకి రావడం లేదని పలువురు అంటున్నారు. ఉల్లిగడ్డ సైతం ఉల్లి కోయకుండానే కళ్లకు నీళ్లు తెప్పిస్తున్నాయి. నిరుపేదలకు కూరగాయల ధరలు అందుబాటులో లేకుండా పోయాయని మహిళలు అంటున్నారు.

## మొక్కుబడి తీర్చుకోవటానికి 'కూటమి' నేతలు నాగపట్నం పయనం



తెనాలి,జూన్ 14, ప్రభాతవార్త : గత ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులతో చంద్రబాబును జైలు పాలుచేసిన సందర్భంలో రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వగా తెనాలిలో బంద్‌లో పాల్గొనేందుకు వెళ్ళిన టిడిపి శ్రేణుల పట్ల పోలీసులు వ్యహరించిన అమానుష చర్యలను నియంత్రిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడితే వేలంగి మాతకు మొక్కుకున్నారు. ఆ మొక్కును శుక్రవారం తీర్చుకునే క్రమంలో నాగపట్నం వెళ్ళేందుకు సంసిద్దులయ్యారు. మండలంలోని మల్లెపాడుకు చెందిన టిడిపి ఎస్సీ సెల్ నాయకులు వేలంగి మాతకు మొక్కు తీర్చుకునేందుకు బయలుదేరగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వారు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక బస్సుకు జెండా చూపించి అభినందనలు తెలిపారు. పలువురు ఎస్సీ సెల్ టిడిపి నాయకులు, పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జీవ పుస్తకం ద్వారా మెరుగైన అంశాలు వెలుగు చూస్తున్నాయి

తెనాలి,జూన్ 14, ప్రభాతవార్త : వైద్య రంగంలో ఉన్న ప్రతిభతో సామాజిక బాధ్యతగా డాక్టర్ శారద ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ముదావహమని అదే క్రమంలో జీవ అనే పుస్తకాన్ని వెలుగులోకి తీసుకురావడం ద్వారా అనేక అపోహలు తొలగిపోయి స్వచ్ఛందంగా ప్రజలు రక్తదాతలుగా సమాజానికి




తోడ్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక రామకృష్ణకవి కళాక్షేత్రంలో వరల్డ్ బ్లడ్ డోనేషన్ డే సందర్భాన్ని పురస్కరించుకుని డాక్టర్ శారద రూపొందించిన జీవ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పుస్తక రచయిత డాక్టర్ శారద తమ సంస్థ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలతో కూడా ప్రజల్లో స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు తోడ్పడే విధంగా వైద్య శాస్త్రంలో తమకున్న అనుభవం నేపథ్యంలో జీవ పుస్తకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. డాక్టర్ మనోహరం మాట్లాడుతూ , డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, కుమార్ పంప్స్ అధినేత డాక్టర్ కొత్తసుబ్రమణ్యం, తదితర వైద్య ప్రముఖులు, డాక్టర్ శారద ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బస్సు సామర్థ్య పరీక్షలు తప్పని సరి: -ఆర్టీవో ప్రసాద్

తెనాలి,జూన్ 14, ప్రభాతవార్త : బస్సుల సామర్థ్య పరీక్షలు చేయించుకుండా బస్సులను నడపటం చట్టరీత్యా నేరమన తెనాలి ఆర్టీవో కె.ప్రసాద్ పేర్కొన్నారు. తెనాలి ప్రాంతంలో ఉన్న విద్యా సంస్థల యొక్క బస్సులకు సామర్థ్య పరీక్షలు పరిష్కారం 90శాతం పూర్తి చేయటం జరిగిందని తెలియజేశారు.




విద్యా సంస్థల యొక్క నిర్వాహకులు వారి యొక్క విద్యా సంస్థల బస్సులకు సామర్ధ పరీక్షలను తప్పరి సరిగా పరీక్ష చేయించుకోవాలని ఆయన కోరారు. ఎవరైనా ప్రభుత్వ నియమ నిబందనలకు వ్యతిరేకంగా బస్సుల యొక్క సామర్ధ్య పరీక్షలను చేయించుకోకుండా నడిపినట్లయతే అట్టి బస్సులను సీజ్ చేయటం జరుగుతుందని ఆర్టీవో హెచ్చరించారు. పట్టణ మరియు పరిసర ప్రాంతంలో ఉన్న విద్యా సంస్థల యొక్క బస్సు సామర్థ్య పరీక్షలను అధికారులు టి.రాఘవరావు, మధుసూధన్‌రావు, కానిస్టేబుల్ తదితరులు నిర్వహించారు.

## 'అనితకు హోంశాఖ కేటాయింపు అభినందనీయం'

తెనాలి,జూన్ 14, ప్రభాతవార్త : చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో దళిత మహిళ అయిన వంగలపూడి అనితకు హోమ మంత్రి పదవి కల్పించడం అభినందనీయమని తేదేపా నాయకులు, మాస్ వ్యవస్థాపకులు సుద్దపల్లి నాగరాజు పేర్కొన్నారు. ఇటీవల ఏర్పడిన రాష్ట్ర మంత్రి వర్గంలో దళిత



మహిళలకు హోమ మంత్రి దక్కడంపై తేదేపా నాయకకలు, మాస్ వ్యవస్థాపకులు సుద్దపల్లినాగరాజు ఆధ్వర్యంలో స్థానిక స్టేషన్ రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. తెదేపా ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు అత్తోట శరత్ మాట్లాడుతూ దళిత మహిళకు హోమ్ మంత్రి రావడంపై ఆలపాటి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో స్టేషన్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం సంతోషంగా ఉందని వైసీపీని పాతాలానికి తొక్కుతాం అని నెరవేర్చిన పవన్‌కళ్యాణ్‌కి అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. మంత్రి వర్గంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు ప్రముఖ స్థానం కల్పించారని దళితులకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో తేదేపా ఎస్సీ రాష్ట్ర నాయకులు నలుకుర్తి రమేష్, కూచిపూడి మోహన్ మాదిగ, యడ్లపల్లి అనిల్, రావూరి సతీష్, లింగాల రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండమూది బోసుబాబు, ఉన్నం సన్నీ, ఉన్నం ఇమ్మానుయేలు, గుమ్మడి సంతప్, జెట్టి రోబో, పొన్నెకంటి లోకేష్, యడ్లపల్లి విక్కీ, లంక మహేష్, సుద్దపల్లి స్వామియేలు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపట్ల హర్షం

తెనాలి,జూన్ 14, ప్రభాతవార్త : గత ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి ల్యాండ్ టైటలింగ్ యాక్టుని రద్దు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండవ సంతకాన్ని చేయడం పట్ల తెనాలి బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు



బేతాళ ప్రభాకర్ అధ్యక్షత వహించారు. దాదాపు 100 రోజులుపైగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు అందరూ కూడా ఈ నల్ల చట్టాన్ని వ్యతిరేకంగా పోరాటం జరిగింది. ఆ పోరాటంలో భాగంగా అప్పటి ప్రతిపక్ష నాయకులు పెద్దలు శ్రీ నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఖచ్చితంగా మేము అధికారంలోకి వస్తే ఈ ల్యాండ్ టైటలింగ్ రద్దు చేస్తామని చెప్పడం జరిగింది. అలాగే జనాల్లో కూడా న్యాయవాదులు చేసిన దీక్షకు సంఘీభావంగా ఆనాటి ప్రతిపక్ష నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నాదెండ్ల మనోహర్ దీక్షా శిబిరానికి విచ్చేసి వారి మద్దతు తెలియజేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చట్టాన్ని రద్దు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ చట్టాన్ని రద్దు చేసింది. అందరూ కూడా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి హరిదాసు గౌరీశంకర్, సీనియర్ న్యాయవాదులు తాడిబోయిన శ్రీనివాసరావు, మద్ది మల్లిఖార్జునరావు, అనిత, గాదెలవర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


## కాళీమాత ఆలయం కూడలిలో అన్నదాన సేవలు

తెనాలి,జూన్ 14, ప్రభాతవార్త : నూతన రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పునరుద్దరించే విధానం ముదావహమని కాళిమాత దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటిన్ సేవలను నిర్వహించే అవకాశం కల్పిస్తే అన్నదాసేవలకు తమ వంతుగా కృషి చేస్తామని కాళిమాత దేవస్థానం కమిటీ ఛైర్మన్



గుమ్మడి రమేష్ అన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని కాళిమాత గుడి సెంటర్‌లో అన్నప్రసాద వితరణ సేవలను ప్రారంభించారు. ప్రతి నెల రెండో శుక్రవారం కాళిమాత దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో వ్యక్తులు, దాతల సహకారంతో అన్నదాన సేవలను ఓ కార్యచరణగా నిర్వహిస్తున్నామన్నారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు అభినందనీయం



రేపల్లె, జూన్ 14, ప్రభాతవార్త :ఇటీవల జరిగిన సార వ్రతిక ఎన్నికల కూటమి ప్రభుత్వం అఖండ మెజార్టీతో గెలుపొందటమే కాకుండా మ్యానిఫెస్టు చెప్పినవిధంగా అధికారం చేపట్టిన మొదటిరోజు ప్రజావ యతిరేక, రైతు వ్యతిరేక చట్టమైన ఎపి ల్యాడ్‌టైటిల్ యాక్ట్ రద్దుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకం చేయటం హర్షనీయమని బార్‌అసోసియేషన్ అధ యక్షులు కేశన వెంకటగోపాల్‌రావు అన్నారు శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో సభ్యులందరూ మూకుమ్మడిగా హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అభినందనలు తెలియచేశారు. అనంరతం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, గుమస్తాలు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం

రేపల్లె, జూన్ 14, ప్రభాతవార్త : మానవళి మనుగడకు వైద్యచరిత్రలో ఒక మలుపురాయి తిప్పిన బ్లడ్ గ్రూప్‌ను కనుగొన్న మహాశాస్త్రవేత్త జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా నేడు ప్రపంచ రక్తదాన దినోత్సవం జరుపుతున్నామని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తెలిపారు. ప్రపంచ రక్తదినోత్సవాన్ని గత 20 సంవత్సరాల నుండి జరుపుకుంటున్నామన్నారు.ఈ సందర్భంగా రక్తదాతల సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపచం ఆరోగ్య సంస్థ టీమ్ ప్రతిపాదించిందన్నారు. రక్తదానం ఎంతో ముఖ్యమైందని ఎందరికో ప్రాణ దానం చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛంధంగా రక్తదానాన్ని పెపొందించుకొని ఆదరైజ్డ్ లైసెన్సు పొందిన బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజి విద్యార్ధులు మెగా బ్లడ్ డోనేట్ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. రేపల్లె బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేసిన దాతలకు రాష్ట్ర గవర్నర్ ప్రశంసా పత్రాలు, ఉచిత భీమా సౌకర్యాన్ని కల్పించటం జరిగిందన్నారు.

## అవినీతిలేని పాలనకు పార్టీలకు అతీతంగా మాజీ సైనికులు మద్దతు

బాపట్ల,జూన్14,ప్రభాతవార్త:మా/( సైనికులు పార్టీలకు అతీతంగా అవినీతి లేకుండా పరిపాలించే పాలకులకు ఎప్పుడూ మద్దతునిస్తారని జిల్లా మాజి సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ,ఎంపీటీసి సభ్యులు తాంద్ర సాంబశివరావు తెలిపారు.




బాపట్ల నియోజకవర్గానికి నూతనంగా ఎంపికైన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మను మాజి సైనిక సంక్షేమ సంఘం అధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున మాజి సైనికులు మరియు వీర మహిళలు రావడం సంతోషదాయకం అన్నారు. అందరితోనూ అప్యాయంగా మాట్లాడి మాజి సైనికులకు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా అదిశేషారెడ్డి,కార్యదర్శి పువ్వాడ యల్లమంద,గుంటూరు జిల్లా మాజి సైనిక సంక్షేమ సంఘం ట్రెజరర్ షేక్ అల్లావుద్దిన్,సీనియర్ మాజి సైనికులు తోట దుర్గారావు,బాలా శివారెడ్డి,వేంకటేశ్వర్లు, మాజి సైనికులు ,వీర మహిళలు మాదవిలత,తిరుపతమ్మ,శివబాగ్యం తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమానికి టిడిపి పెద్ద పీట



పొన్నూరు, జూన్ 14,ప్రభాతవార్త: ముస్లింల సంక్షేమానికి మొదటి నుండి కూడా టిడిపి పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని 29వ వార్డులో బరాయే ఖవాతీన్ ఇస్లాహి నూరాని మదరస భవనానికి శుక్రవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి ముస్లింలు పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారి కృషిని గుర్తించి వారి సంక్షేమానికి, అభివృద్ధికి టిడిపి విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫైరోజ్‌ఖాన్, సయ్యద్ అమీన్‌పీర్, రహంతుల్లా, మగ్బుల్‌బేగ్, షేక్ బాజిసాహెబ్, జానీబేగ్, షేక్ సుల్తాన్ తదితరులున్నారు.

## అర్హులందరికీ పథకాలు అమలు చేస్తాం

పొన్నూరు, జూన్ 14,ప్రభాతవార్త: కూటమి హామీలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులందరికీ అందేవిధంగా చూస్తామని టిడిపి నియోజకవర్గ పోల్ మేనేజిమెంట్ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కూటిమి నాయకులు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రా ష్ట్రంలో జగన్మోహనరెడ్డి అరాచక పాలన చేశారని, ఆ పాలనకు చరమగీతం పాడేందుకే ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్‌లో ఓటు అనే ఆయుధంతో వైకాపాను పాతాళంలోకి తొక్కేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన



నారా చంద్రబాబునాయుడు తొలి ఐదు సంతకాలతో పథకాల అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు లబ్ది చేకూరుస్తానని ఇచ్చిన హామీని నెవరేర్చలేదన్నారు. నూతన ముఖ్యమంత్రి తొలి సంతకం డిఎస్సీపైనే పెట్టి నిరుద్యోగుల్లో ఉత్సాహాన్ని, నమ్మకాన్ని నింపారన్నారు. రైతులకు సంబంధించిన భూములను లాక్కొనేందుకే జగన్మోహనరెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చారని, రైతుల ప్రయోజనాన్ని తుంగలో తొక్కారన్నారు. అందుకే రైతులు కసిగా పోలింగ్‌లో పాల్గొని జగన్మోహనరెడ్డికి తగిన బుద్ది చెప్పారన్నారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తక్షణమే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తామని ఇచ్చిన హామీని చంద్రబాబు అమలు చేశారన్నారు. జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరిముల్లా మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఎలాంటి గతి పడుతుందో ఓటు అనే ఆయుధంతో ప్రజలు జగన్మోహనరెడ్డికి రుచి చూపించారన్నారు. జనసేన నాయకుడు యరసాని నాగభూషణం, బొర్రు రామారావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్,అలపర్తి చంద్రమోహన్, చలమశెట్టి సీతారామయ్య, ఎద్దు సోంబాబు, గరిగంటి సాయిబాబు, షేక్ సుల్తాన్, పఠాన్ అహమ్మద్‌ఖాన్,మున్నంగి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

## లాసెట్‌లో సాయిశ్రీ ప్రణయకు 152వ ర్యాంక్



పొన్నూరు, జూన్ 14,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన సచివాలయ ఉద్యోగి కల్లేపల్లి పవన్‌కుమార్, ప్రీతి దంపతుల కుమార్తె సాయిశ్రీ ప్రణయ లాసెట్‌లో 152వ ర్యాంక్ సాధించింది. తెలంగాణా ప్రభుత్వం విడుదల చేసిన లాసెట్ పరీక్షా ఫలితాల్లో 152వ ర్యాంక్ సాధించి ఏపి సత్తాను చాటింది. సాయిశ్రీ ప్రణయ పదోతరగతి పట్టణ పరిధి సాయినగర్‌లోని ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్‌లో పూర్తి చేసింది. చిన్న నాటి నుంచి పుస్తకాల పురుగులా ఎప్పుడూ పుస్తకాలు చదువుతూ కొత్త కొత్త విషయాలను తెలుసుకొంటూ పరిపూర్ణమైన జ్ఞానాన్ని సంపాదించే విధంగా ఉండేదని ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు చెప్పారు. జిజ్ఞాసే విజ్ఞానాని మూలమని తెలియజేసిన రామాయణ కర్త వాల్మీకి చెప్పినట్లుగా ఎప్పుడూ నూతన ఆవిష్కరణల పట్ల మక్కువ చూపుతూ ఉండేదన్నారు. పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించినట్లే ఇంటర్మీడియెట్‌లో కూడా తన సత్తా చాటి మంచి మార్కులు సాధించింది. ఉత్తమ ర్యాంకు సాధించిన ప్రణయ తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.

## చిరస్మరణీయులు చెగువేరా



పొన్నూరు, జూన్ 14,ప్రభాతవార్త: అన్యాయాలకు, దోపిడీలకు ఎల్లలు లేవు, వాటిని అంతం చేసేందుకు పోరాడే విప్లవకారులకు కూడా ఎల్లలు లేవని చాటి చెప్పిన విప్లవకారుడు చేగువేరా అని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం చేగువేరా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరేటి మాట్లాడుతూ చేగువేరా 1928వ సంవత్సరం జూన్ 14న అర్జెంటీనా దేశంలో రోసారియా పట్టణంలో జన్మించారన్నారు.లాటిన్ అమెరికా దేశాల్లో గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి అమెరికన్ సామ్రాజ్య విస్తరణకు వారి దోపిడికి వ్యతిరేకంగా పోరాడరని చెప్పారు. క్యూబా విముక్తి కోసం ఫైడల్ కాస్ట్రోతో కలసి ఆనేక నెలలుగా పోరాటం చేసి క్యూబా దేశాన్ని విముక్తి చేశారన్నారు. తొలుత చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు చైతన్య, శ్రీనివాసు, ఏసుబాబు, సుధీర్, సత్యనారాయణ, రత్నబాబు, రాజేష్, బాబూరావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవాలి: మాజీ కౌన్సిలర్ నయీంబాషా

పొన్నూరు, జూన్ 14,ప్రభాతవార్త: పేదలను ఆదుకోవడంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ కనబరచాలని మాజీ కౌన్సిలర్ షేక్ నయీంబాషా అన్నారు. సీనియర్ పాత్రికేయులు స్వర్గీయ షేక్ కరీముల్లా ప్రథమ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. కరీముల్లా జీవించిన కాలంలో ప్రజా సమస్యలపై అనేక కథనాలను ప్రచురించి పరిష్కారానికి విశేషంగా కృషి చేశారన్నారు.



కరీముల్లా ఆశయ సాధనకు కృషి చేస్తామని నయీంబాషా చెప్పారు. మదరసాలో పిల్లలకు భోజనాన్ని, రైల్వే స్టేషన్, బస్టాండ్‌ల వద్ద యాచకులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, హితులు పాల్గొన్నారు.

## బాలకృష్ణకు మాతృ వియోగం



పొన్నూరు, జూన్ 14,ప్రభాతవార్త: నిడుబ్రోలు 14వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు నన్నపనేని బాలకృష్ణ మాతృమూర్తి అరుణ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నిడుబ్రోలు వెళ్ళి అరుణ మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట బివి చౌదరి, పఠాన్ అహమ్మద్‌ఖాన్, బండారుపల్లి శ్రీనివాసరావు, రెటీనా వీరయ్య, వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ ఉప్పల సుకుమార్, తాతారావు, ఫిరోజ్‌ఖాన్, పలువురు రోటరీక్లబ్ సభ్యులు తదితరులున్నారు.

## గోవధ నిషేధం: -మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్

పొన్నూరు, జూన్ 14,ప్రభాతవార్త: బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలాంటి జంతువులను వధించడం చేయకూడదని మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 17వ తేదీ బక్రీదు పర్వదినం సందర్భంగా గోవులను, ఇతర జంతువులను కూడా వధించడం నిషేధించడమైనదన్నారు. నిబంధనలు అతిక్రమించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## 12 ఎకరాల గడ్డివాములు దగ్ధం

రేపల్లె, జూన్ 14, ప్రభాతవార్త : పట్టణంలోని 25వ వార్డు మౌంట్‌పోర్టు స్కూల్ రహదారిలో ప్రక్కనున్న నాలుగు గడ్డి వాములు మధ్యాహ్న సమయంలో తగలబడటంతో ఆ ప్రాంత ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఒకే ప్రాంతంలో గడ్డివాములు వేయటం వలన అన్ని తగలబడటం ఆ ప్రాంతం ఇబ్బందిగా మారింది. అగ్ని మాపకశాఖాధికారులు మంటలను అదుపు చేశారు. అగ్నికి గల కారణాలు తెలియాల్సివుందని వారు తెలియచేశారు.

## కునాల్‌కపూర్‌ను స్వాగతించిన మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర' టీం

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్‌ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర' మేకర్స్ ఒక్కో అనౌన్స్‌మెంట్‌తో ప్రేక్షకు



లను సర్‌ప్రైజ్ చేస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విశ్వంభరతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి దర్శకుడు వశిష్ట అన్నీ క్రాఫ్ట్‌లో చాలా కేర్ తీసుకుంటున్నారు. విశ్వంభర టీమ్ ఇప్పుడు కమాండింగ్ పర్సనాలిటీ కునాల్ కపూర్‌ను ఈ మ్యాజిస్టిక్ వరల్డ్‌కి స్వాగతించింది. రంగ్ దే బసంతి, డాన్ 2, డియర్ జిందగీ మొదలైన అనేక బాలీవుడ్ ప్రాజెక్ట్‌లలో నటించిన కునాల్‌కపూర్‌ను ఈ మ్యాజిస్టిక్ వరల్డ్‌కి స్వాగతించింది. రంగ్‌దే బసంతి, డాన్2, డియర్ జిందగీ మొదలైన అనేక బాలీవుడ్ ప్రాజెక్ట్‌లలో నటించిన కునాల్ కపూర్ విశ్వంభరలో పవర్‌ఫుల్ పాత్రకోసం ఎంపికయ్యారు. మెగాస్టార్ చిరంజీవితో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు కునాల్‌కు ఇది గొప్ప అవకాశం. విశ్వంభర 2025 సంక్రాంతి జనవరి 10న విడుదల కానుంది.

# 'పరువు' ప్రీ లాంచ్ ఈవెంట్

గోల్డ్‌బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ ప్రై.లి. బ్యానర్ మీద విష్ణుప్రసాద్ లగ్గిశెట్టి, సుస్మిత కొణిదెల నిర్మించిన జీ5 ఒరిజినల్ సిరీస్ 'పరువు' సిద్ధార్థ్ నాయుడు, వడ్లపాటి రాజశేఖర్ ఈ చిత్రానికి దర్శకులు. ఈ మూవీ నాగబాబు, నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య, ప్రణీతపట్నాయక్, బిందు మాధవి, అమిత్‌తివారి వంటివారు ప్రముఖ పాత్రలు పోషించారు. ఇక ఈ క్రమంలో 'పరువు' ప్రీ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఇందులో మొదటి ఎపిసోడ్‌ను అందరికీ చూపించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో.. వరుణ్ తేజ్ మాట్లాడుతూ, 'పరువు' పైలెట్ ఎపిసోడ్



బాగుంది. మా ఇంట్లో అందరం కలిసి ఫస్ట్ ఎపిసోడ్ చూశాం. థియేటర్ అయినా, ఓటీటీ అయినా ఆడియెన్స్ మంచి కాన్సెప్ట్‌లతో వస్తే ఆదరిస్తుంటారు. నేషనల్‌వైడ్‌గా అందరినీ ఆకట్టుకునేలా ఈ పరువు వెబ్ సిరీస్ రాబోతుంది. షో రన్నర్ పవన్ సాధినేని అద్భుతమైన దర్శకులు. పవన్‌కు కాంగ్రాట్స్. ఏ ఒక్కరూ కూడా కొత్త యాక్టర్స్‌ల అనిపించలేదు. నరేష్ అగస్త్య అద్భుతంగా నటించాడు. ఈ సిరీస్ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.


సుస్మిత కొణిదెల మాట్లాడుతూ, 'మా ప్రతీ ప్రాజెక్ట్‌కు మీడియా ఎంతో సహకరిస్తోంది. జీ5 టీం మాకు ఎంతో అండగా నిలబడుతోంది. గోల్డ్‌బాక్స్, మా పరువు ప్రాజెక్టుకు జీ5 టీం ఎంతో సహకరించింది. నా కోసం ఈవెంట్‌కు వచ్చిన వరుణ్ తేజ్‌కు థ్యాంక్స్. జీ5లో మా పరువుని వీక్షించండి. దర్శక, రచయత సిద్ధార్థ్ నాయుడు మాట్లాడుతూ, 'పరువు హత్యలు అనేది చాలా సున్నితమైన అంశం. రాయడం ఒకెత్తు అయితే, ఇలాంటి ప్రాజెక్ట్‌లను నిర్మించడం మరో ఎత్తు. సుష్మిత ఎంతో ధైర్యంతో ముందుకు వచ్చారు. ఆమె ఇచ్చిన సపోర్ట్‌తో మా ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చింది. ఇలాంటి టాపిక్స్‌ను ఎంచుకునేందుకు జీ5 ధైర్యం చేసి ముందుకు వచ్చింది. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటుంది అని అన్నారు.

దర్శక, రచయిత వడ్లపాటి రాజశేఖర్ మాట్లాడుతూ, మా మొదటి ఎపిసోడ్‌ను అందరూ చూశారు. ఆ ఎపిసోడ్‌లానే సిరీస్ అంతా ఆకట్టుకుంది. బీవీఎస్ రవి మాట్లాడుతూ, 'పరువు హత్యల మీద చాలా కథలు వచ్చాయి. కానీ ఇంకా రావాలి. మ్యూజిక్, కెమెరా, పర్ఫామెన్స్ ఇలా అన్నీ అద్భుతంగా ఉన్నాయి. టీంకు ఆల్‌ది బెస్ట్.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శరణ్య పొట్ల మాట్లాడుతూ, రెండేళ్లుగా ఈ టీం సిరీస్ కోసం పని చేస్తూ వచ్చింది. సుస్మిత ఎంతో సహకరించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని టీం వెబ్ సిరీస్ పూర్తి చేసింది అని అన్నారు. నరేష్ అగస్త్య మాట్లాడుతూ, నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన సుష్మిత విష్ణుకి థ్యాంక్స్. ప్రణీత ఎంతో సహజంగా నటిస్తారు. ఫస్ట్ ఎపిసోడ్ ఎంతో ఎంగేజింగ్‌గా వుందో సిరీస్ మొత్తం అంతే ఎంగేజింగ్‌గా ఉంటుందని అన్నారు.

నివేదా పేతురాజ్ మాట్లాడుతూ, నాకు ఇలాంటి మంచి ప్రాజెక్ట్ ఇచ్చిన గోల్డ్ బాక్స్ సుష్మితకి థ్యాంక్స్. ఇలాంటి ప్రాజెక్ట్ నిర్మించడానికి చాలా గట్స్ కావాలి. ఇంతమంచి ప్రాజెక్టులో భాగమైనందుకు ఆనందంగా ఉంది. మా పరువుని అందరూ చూడండి.

జీ5 వైస్‌ప్రెసిడెంట్ సాయి తేజ దేశ్రాయ్ మాట్లాడుతూ. సిద్ధార్థ్ రాజ్ అద్భుతమైన స్క్రిప్ట్ ఇచ్చారు. సుస్మిత మంచి సపోర్ట్ ఇచ్చారు. నరేష్ అద్భుతంగా నటించారు. ఈ వెబ్‌సిరీస్ పట్ల ఎంతో సంతృప్తిగా ఉన్నాం. జీ5లో మా పరువుని చూడండి అని అన్నారు.




## సెప్టెంబర్ 27న 'దేవర' గ్రాండ్ రిలీజ్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో మీ మూవీ అత్యద్భుతంగా, శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్‌అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. చిత్ర యూనిట్ 'దేవర' మూవీ కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. ప్రేక్షకులకు ఈ హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికి దీన్ని రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. అందులో తొలిభాగం 'దేవర: పార్ట్ 1, సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఎంటైర్



ఇండియాలోని సినీ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ పాన్ ఇండియా భారీ చిత్రాన్ని విడుదల చేయటానికి ఇదే కరెక్ట్ డేట్ అని మేకర్స్ భావిస్తున్నారు. తాజా రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌లో 'దేవర' చిత్రంపై అంచనాలు మరింతగా పెరి గాయి. ఎన్టీఆర్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజన్స్ కొరటాల శివ టేకింగ్‌ను ఎప్పుడెప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై చూద్దామా అని అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'దేవర'గా టైటిల్ పాత్రలో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షూన్ టామ్ చాకో, నరైన్ కీలక పాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ. కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, ఆర్.రత్నం వేలు సినిమాటోగ్రఫీ, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

## 'మ్యూజిక్ షాప్ మూర్తి' చిత్రం పెద్ద సక్సెస్ అవ్వాలి..

అజయ్‌ఘోష్, చాందినీచౌదరి ప్రముఖ పాత్రల్లో నటించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి' ఫ్లై హై సినిమాస్ బ్యానర్‌పై హర్షగారపాటి, రంగారావు గారపాటి ఈ మూవీనీ నిర్మించారు. శివపాలడుగు ఈ సినిమాకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత ధీరజ్ మొగిలినేని ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో సాయిరాజేష్ మాట్లాడుతూ, ఓవర్సీస్‌లో మా బేబీ సినిమాను హర్షగారు రిలీజ్ చేశారు. ఆయనకున్న కాన్ఫిడెన్స్‌తోనే మా చిత్రం బయట వచ్చింది. ఇది హర్ష సినిమా అని నాకు ముందుగా తెలియదు. మనసుతో, ఇష్టంతో, ప్రేమతో ఈ సినిమాను దర్శకుడు తీశాడని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. ఎలాంటి పాత్రైనా ఆయన నటించగలరు. ఈ మూవీకి పెద్ద సక్సెస్‌అవ్వాలి అని అన్నారు. ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, అజయ్‌ఘోష్ తన నటన అన్నివర్గాల వారిని ఇన్‌స్పైర్ చేసేలా ఉంటుంది. ఎమోషనల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుంది. చాందినీగారు ఈ చిత్రానికి పిల్లర్‌గా




కనిపిస్తారు. ఆమని అద్భుతంగా నటించారు. సినిమా టీం చాలా కష్టపడింది. ఈ చిత్రం సక్సెస్ అయితే మంచి పేరు వస్తుంది. ఈ టీంకు మంచి సక్సెస్ రావాలి' అని అన్నారు. అజయ్‌ఘోష్ మాట్లాడుతూ, మా చిన్నచిత్రాన్ని అశీర్వదించడానికి మనసున్న మహారాజులు వచ్చారు. ఈ వెంట్‌కు గెస్టుగా వచ్చిన సాయిరాజేష్, దీరజ్ మొగిలినేనికి థ్యాంక్స్. ఈ సినిమాను అందరూ చూడండి అని అన్నారు. చాందినీ మాట్లాడుతూ, ఇలాంటి చిత్రంలో నటించడం ఆనందంగా ఉంది. ఎమోషనల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. అందరికీ నచ్చేలా ఉంటుంది. శివపాలడుగు మాట్లాడుతూ, మా చిత్రం అందరికీ వంద శాతం నచ్చుతుంది. అందరూ ఎంజాయ్ చేసేలా ఈ చిత్రం ఉంటుంది. మా సినిమాను చూసి ఆదరించండి. హర్షగారపాటి మాట్లాడుతూ, అజయ్‌ఘోష్ ఎంతటి నటుడో ఈ చిత్రం చూస్తే అందరికీ తెలుస్తుంది. చాందినీ చౌదరికీ థ్యాంక్స్ అన్నారు.

## 'ప్రణయ గోదారి' టైటిల్ పోస్టర్

ప్రముఖ కమీడియన్ అలీ ఇంటి నుంచి సదన్ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారు. సదన్ హీరోగా, ప్రియాంకప్రసాద్ హీరోయిన్‌గా పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ల లింగయ్య నిర్మిస్తున్న చిత్రం 'ప్రణయ గోదారి'. ఈ చిత్రానికి పి.ఎల్.విఘ్నేష్ దర్శకుడు తాజాగా ఈ మూవీ టైటిల్ ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ సంఘసేవకులు అంబర్‌పేట శంకరన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట్ శంకర్ మాట్లాడుతూ, చిన్న చిత్రాలకు సినీ పరిశ్రమలోని అందరూ అండగా నిలవాలి. చిన్న సినిమా అయినప్పటికీ మంచి కంటెంట్‌తో వస్తున్న ప్రణయగోదారి సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. నిర్మాత పారమళ్ల లింగయ్యకు ఈ సినిమా ద్వారా మంచి సక్సెస్ పాటు, డబ్బులు కూడా రావాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. నిర్మాత పారమళ్ల లింగయ్య మాట్లాడుతూ, నాకెంతో ఇష్టమైన అంబర్‌పేట శంకరన్న 'ప్రణయ గోదారి' పోస్టర్ రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. త్వరలోనే ఈ సినిమాను ప్రేక్షకులముందుకు తీసుకువస్తాం. అందరూ ఆదరించి మా చిత్రాన్ని పెద్ద హిట్ చేయాలని కోరారు. ఈ చిత్రంలో హీరోగా ప్రముఖ హాస్యనటుడు అలీ సోదరుడు కుమారుడు సదన్ హీరోగా ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా ఇతర కీలకపాత్రలలో సాయికుమార్, 30 వైఆర్‌ఎస్‌పృధ్వీ, జబర్దస్త్ రాజ మౌళి, సునీల్ రావి నూతల తదితరులు నటిస్తున్నారని తెలిపారు. దర్శకుడు పి.ఎల్ విఘ్నేష్ రూపొందించిన ఈ సినిమాకు మార్కండేయ సంగీత దర్శకుడిగా, ఈదర ప్రసాద్ కెమెరామెన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యాదయ్యగౌడ్ కాలేరమేష్, వరికుప్పల వెంకట్‌రాములు (వీవీఆర్), నాగులఆనంద్‌కుమార్ నేత, గోదాస్‌జగన్ పసులలక్ష్మయ్య చిన్నోళ్లరాజశేఖర్, శివ, మహేష్ అసిస్టెంట్ డైరెక్టర్ గంటశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నటీనటులు: సదన్, ప్రియాంకప్రసాద్, సాయి



కుమార్, 30వైఆర్‌ఎస్‌పృథ్వీ, జబర్దస్త్ రాజమౌళి, సునిల్ రావునూతల. సాంకేతిక బృందం, బ్యానర్: పిఎల్‌వి క్రియేషన్స్, నిర్మాత: పారమళ్లలింగయ్య, దర్శకుడు: పి ఎల్ విఘ్నేష్, సంగీత దర్శకుడు: మార్కండేయ, కెమెరామెన్: ఈదరప్రసాద్, కొరియోగ్రాఫర్: కళాధర్, మోహనకృష్ణ, రజిని, ఫైట్‌మాస్టర్: శంకర్, అహ్మద్, అసిస్టెంట్ డైరెక్టర్: గంట శ్రీనివాస్, పిఆర్ఒ: ఎస్ఆర్ ప్రమోషన్స్ తదితరులు.

## 'డకాయిట్' షూటింగ్‌లో శృతిహాసన్

అడివి శేష్ మెగా పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్' - హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. హీరోయిన్‌గా నటిస్తున్న శ్రుతిహాసన్ ఈ షెడ్యూల్‌లో టీమ్‌తో జాయిన్ అయింది. ఈ ఇంపార్టెంట్, మ్యాసీవ్ యాక్షన్ షెడ్యూల్‌లో మేకర్స్ లీడ్ కాస్ట్ కీలకమైన సన్నివేశాలు, యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా శృతిహాసన్, శేష్‌తో సెల్ఫీని షేర్ చేశారు. డకాయిట్ ఇద్దరు మాజీ ప్రేమికుల కథ, వారు తమ లైఫ్‌ని మార్చడానికి వరుస దోపిడీలకు ఏకం కావాలి. అడివి శేష్ 'క్షణం', 'గూఢాచారి'తో సహ పలు తెలుగు బ్లాక్ బస్టర్లకు డిఓపీగా పనిచేసిన షానీల్ డియో ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. శేష్, శ్రుతి జంటగా నటిస్తున్న తొలిచిత్రం ఇది. ఈ ప్రాజెక్ట్‌ను సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాత అన్నపూర్ణ స్టూడియోస్ ప్రజెంట్ చేస్తోంది. హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలం లో చిత్రీకరిస్తున్నారు. అడివి శేష్ షానీల్ డియోనఈ చిత్రానికి కథ స్క్రీన్‌ప్లే కూడా అందించారు. ఈ చిత్రం 2022లో ప్రశంసలు పొందిన 'మేజర్' తర్వాత శేష్ యొక్క సెకెండ్ స్ట్రయిట్ హిందీ మూవీ. సినిమాకు సంబంధిం చిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. నటీనటులు: అడివి శేష్, శృతిహాసన్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: షానీల్‌డియో, కథ, స్క్రీన్‌ప్లే: అడివిశేష్, షానీల్‌డియో, నిర్మాత: సుప్రియ



యార్లగడ్డ, సహనిర్మాత: సుప్రియ యార్లగడ్డ, సహనిర్మాత: సునీల్‌నారంగ్, సమర్పణ: అన్నపూర్ణ స్టూడియోస్, పీఆర్వో: వంశీ –శేఖర్ తదితరులు.

# 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' ప్రీ రిలీజ్

చైతన్యరావ్, హెబ్బాపటేల్ జంటగా నటిస్తున్న సినిమా 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. ఈ చిత్రాన్ని న్యూరీల్ ఇండియా బ్యానర్‌పై కేకేఆర్, బాలరాజ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాని ప్రయోగాత్మకంగా ఫ్యూజరిస్టిక్ రొమాంటిక్ కామెడీగా దర్శకుడు బాల రాజశేఖరుని రూపొందించారు. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా ఈ నెల 21న వరల్డ్ వైడ్ థియేటర్లలో రిలీజ్ అవుతుంది. ఈ కార్యక్రమంలో నటుడు కేఎల్‌ప్రసాద్ మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా కంటెంట్ చాలా ఇన్నోవేటివ్‌గా ఉంది. ఈ తరం ప్రేక్షకులు బాగా ఇష్టపడే సినిమాలా ఉండబోతోంది. హీరో హీరోయిన్స్ చైతన్య రావ్, హెబ్బా పటేల్‌కు, డైరెక్టర్ బాలకు ఆల్‌ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. గాయకుడు దీపు మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాలో పాట పాడే అవకాశం ఇచ్చిన సంగీత దర్శకుడు కల్యాణిమాలిక్‌కి థాంక్స్. ఈ సినిమాలో సాంగ్స్ చాలా బాగుంటాయి. నేను ఈ మూవీలో పార్ట్ అయినందుకు సంతోషంగా ఉంది అన్నారు. సింగర్ స్ఫూర్తి జితేందర్ మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాలో తెలుగు, స్పానిష్ సాహిత్యం కలిపి ఒక కొత్త తరహా పాటను నేను పాడాను. ఈ పాట తెలుగు శ్రోతలకు కొత్త అనుభూతిని ఇస్తుంది. దర్శకుడు బాల మా నాన్న ఫ్రెండ్స్. నేను స్పానిష్ సాంగ్స్ రాయడం బాలకి తెలుసు. అలా నాకు ఈ మూవీలో అవకాశం ఇచ్చారు. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాలో మీ అందరి బిగ్ సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు దశరథ్ మాట్లాడుతూ, దర్శకుడు బాల రాజశేఖర్ నాకు మంచి మిత్రుడు. ఆయన హాలీవుడ్‌లో బ్లైండ్ యాంబిషన్, గ్రీన్ కార్డ్ ఫీవర్ అనే మూవీస్ చేశాడు. ఇప్పుడు టాలీవుడ్‌కు వచ్చి హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా రూపొందించారు. హీరో చైతన్యరావ్ నాకు మంచి ఫ్రెండ్. ఈ మూవీకి




కళ్యాణి మాలిక్ మంచి సాంగ్స్ ఇచ్చారు. ఈ నెల 21న థియేటర్స్‌లోకి వస్తున్న ఈ సినిమాను మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ అల్ ది బెస్ట్ అన్నారు. దర్శకుడు, నటుడు అవసరాల శ్రీనివాస్ మాట్లాడుతూ, నేను యూఎస్‌లో ఉన్నప్పుడు మా ఫేవరేట్ డైరెక్టర్స్‌ను ఈ మెయిల్ ద్వారా సంప్రదించేవాడిని అలా డైరెక్టర్ బాలగారిని అప్రోచ్ అయ్యాను. ఆయన మూవీకి పనిచేయాలని ఉందని అడిగాను. బాల రూపొందించిన బ్లైండ్ యాంబినేషన్ సినిమాకు షెడ్యూల్‌లో జాయిన్ అయ్యాను. బాల ఫస్ట్ తెలుగు సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాననిఅన్నారు. ఆర్ట్ సినిమాటోగ్రఫీ శిష్టా విఎమ్ కె మాట్లాడుతూ, దర్శకుడు నాకు మంచి ఫ్రెండ్ అయిన బాలతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాకు మీ అందరి సపోర్ట్ కావాలని రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు. హీరోయిన్ హెబ్బా పటేల్ మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చి సపోర్ట్ చేసిన గెస్ట్‌లు అందరికీ థ్యాంక్స్. ఈ సినిమాతో ఎగ్జైటింగ్, ఇంట్రెస్టింగ్ జర్నీ చేశాను. ఈ నెల 21న హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా రిలీజ్‌కు వస్తోంది. మీరంతా థియేటర్స్‌లో చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నాని అన్నారు. దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిబ్లెస్ చేసిన అతిథులందరికి అందరికీ థ్యాంక్స్. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ మూవీ మంచి రొమాంటిక్ కామెడీ మూవీగా హనీమూన్ ఎక్స్‌ప్రెస్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

15-6pg5.qxd:15-6pg5.qxd 01/01/01 7:01 AM Page 1



# మహారాష్ట్ర మిత్రులమధ్య పెరుగుతున్న అంతరాలు

## ఆర్ఎస్ఎస్ పత్రిక కథనంపై ఎన్సీపీ ఆగ్రహావేశాలు



**ముంబయి, జూన్ 14:** మహారాష్ట్రలో బిజెపి మిత్ర పక్షాల మధ్య మాటలయుద్ధం చెలరేగింది. ఆర్ ఎస్ఎస్ పరిధిలోని ఆర్గనైజర్ పత్రికలో వచ్చిన కథనంపై ఎన్సీపీ అజిత్‌వర్గం మండిపడింది. బిజెపి ఎన్నికల్లో అజిత్‌ఫవార్‌ఎన్సీపీతో కలిసి వెళ్లకపోతే మంచి జరిగి ఉండేదని వెల్లడించింది. ఇండియా బ్లాక్ 30 స్థానాలను ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో గెలుచుకుంది. బిజెపి మిత్రపక్షాలు కేవలం 17 స్థానాలకే పరిమితం అయితే ఎన్సీపీ కేవలం ఒకే ఒక్కస్థానం గెలిచింది. మహారాష్ట్ర వాస్తవానికి లోక్‌సభలో 48 స్థానాలను కలిగి ఉంది. ఉత్తరప్రదేశ్ 80 సీట్ల తర్వాత రెండోస్థానాలో మహారాష్ట్ర ఉంటుంది. బిజెపి ఇటీవలే ఒక సర్వేను అంతర్గతంగా నిర్వహించింది. ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తేనే మరిన్ని స్థానాలు గెలుచుకోగలమని భావిస్తోంది. సీనియర్ ఆర్ఎస్ఎస్ నాయకుడు బిజెపి అజిత్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీతో కలిసి వెళ్లడం అనేది తప్పుడు సలహా ఇచ్చినట్లవుతుందని విశ్లేషించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఈ తప్పుడు సలహాతోనే బిజెపి పోటీ చేసిందని, అందువల్లనే బిజెపి మద్దతుదారులు ఎంతోమంది నిరాశకు గురయ్యారన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఏళ్లతరబడి పోరాటంచేసిన మనం మళ్లీ అదే పంథాకు వెళ్లడమేమిటని, ఆర్ఎస్ఎస్ రతన్ షార్దా తన వ్యాసంలో విశ్లేషిస్తూ బిజెపి తన బ్రాండ్ వాల్యూను తనే తగ్గించుకుందన్నారు. అయితే ఎన్సీపీ నేత ప్రఫుల్‌పటేల్ మాట్లాడుతూ ఈ వ్యాసం వల్ల మిత్రులిద్దరిలోను పొరపొచ్చాలున్నాయని భావించలేమన్నారు. బిజెపి వైఖరిని ఒక వార పత్రిక కథనం ప్రతిబింబించదన్నారు. అయినా ఆ వ్యాసకర్తకూడా ఆ రీతిలో వ్యాసాన్ని మలచకూడదన్నారు. ఎన్సీపీ యువజన నేత సూరజ్ చవాన్ మాట్లాడుతూ బిజెపి మంచిగా పనిచేస్తే ఆ క్రెడిట్ ఆర్ఎస్ఎస్‌కు ఇస్తారని, ఓటమి వస్తే అజిత్‌పవార్‌ను ఎద్దేవాచేస్తారన్నారు. బిజెపినేత ప్రవీణ్ దారేకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మనందరికీ తండ్రి స్థానంలో ఉన్న సంస్థ అని ఆర్ఎస్ఎస్‌పై వ్యాఖ్యలు అర్థరహితం అన్నారు. ఆ సంస్థపై సూరజ్ అలా మాట్లాడకూడదన్నారు. ఎన్సీపీపై బిజెపి ఎప్పుడూ వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో సహాయ మంత్రిపదవిని ఎన్సీపీ నిరాకరించిన తర్వాత రెండుపార్టీలమధ్య వాగ్వాదాలు తారస్థాయికి చేరుతున్నాయి. కేబినెట్ బెర్త్ మాత్రమే కావాలంటూ ఎన్సీపీ ప్రఫుల్ పటేల్, అజిత్‌పవార్ ఇద్దరూ కూడా పట్టుబట్టారు. ఎన్సీపీ పరంగా పటేల్ కేంద్ర మాజీ కేబినెట్‌మంత్రి అని సీనియర్‌నేత అని ఇపుడు జూనియర్ మంత్రిపదవి అంటే ఎలా తీసుకుంటామని అజయ్ ప్రకటించారు. అయితే కొంతసమయం వేచి ఉంటామన్నారు. పటేల్ కూడా మాట్లాడుతూ తాను గతంలో కేబినెట్ మంత్రిగా పనిచేసానని ఇపుడు సహాయ మంత్రిగాచేయడం పదవి హోదాను తగ్గించడమేనన్నారు. ఇపుడు తాజాగా అక్టోబరులో జరిగే సర్వేలు రెండుపార్టీలమధ్య అగాధాన్ని పెంచుతున్నాయి. ఈలోగా వెళితేనే కనీస మెజార్టీ లభిస్తుందని చెపుతున్నారు. ఏక్‌నాథ్ షిండే శివసేనతో మాత్రమే వెళ్లితే ఎలా ఉంటుందన్న సర్వేలు కూడా చేసారు. ఇపుడు ఎన్సీపీతో టైఅప్ కొనసాగించాలా వద్దా అన్న అంశంపై బిజెపి సమగ్ర సర్వేచేస్తోంది.

# ఉక్రెయిన్‌కు రూ.4.17లక్షల కోట్ల రుణం!



**బోర్గో ఇగ్నాజియా,జూన్ 14 :** రష్యాతో యుద్ధంలో భీకరంగా పోరాడుతున్న ఉక్రెయిన్‌కు మరింత అండగా నిలిచేందుకు జీ7 దేశాలు ముందుకొచ్చాయి. ఆ దేశానికి రూ.4.17 లక్షల కోట్ల రుణం ప్యాకేజీ అందించాలని నిర్ణయించారు. వివిధ దేశాల్లో స్తంభింపజేసి రష్యా ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం నుంచి వచ్చే ఆదాయం, వడ్డీ నుంచి ఈ నిధులను సమకూర్చాలని తీర్మానించాయి. ఇటలీలో జీ7 శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైన వేళ ఈ మేరకు కీలక పరిణామం చోటు చేసుకుంది. రష్యాపై ఆంక్షల కారణంగా ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో దాదాపు 21.72 లక్షల కోట్ల విలువైన ఆ దేశ ఆస్తులు స్తంభింపజేసి ఉన్నాయి. వాటిలో అత్యధికం ఐరోపా దేశాల్లోనివే. సాంకేతికంగా చట్ట పరంగా సమస్యలు తలెత్తకుండా ఆ ఆస్తుల నుంచి నిధులు ఎలా సమకూర్చాలన్నదానిపై జీ 7 దేశాలు విస్తృతంగా సమాలోచనలు జరపనున్నాయి. ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగి భారీ విధ్వంస సృష్టించినందుకు రష్యా పరిహారం చెల్లించేదాకా.. ప్రస్తుతం స్తంభింపజేసిన ఆ దేశ ఆస్తులపై ఆకాంక్షలను తొల గించకూడదని అమెరికా, ఐరోపా దేశాలు నిర్ణయించాయి. తాజా రుణప్యాకేజీలో భాగంగా తొలి విడుత నిధులు ఈ ఏడాది ఉక్రెయిన్‌కు పైయుద్ధానికి దిగి భారీ విధ్వంసం సృష్టించినం దుకు రష్యా పరిహారం చెల్లించేదాకా.. ప్రస్తుతం స్తంభిం పజేసిన ఆ దేశ ఆస్తులపై ఆంక్షలను తొలగిం చకూడదనీ అమెరికా ఐరోపా దేశాలు నిర్ణయించాయి.తాజా రుణ ప్యాకేజీలో భాగంగా తొలి విడద నిధులు ఈ ఏడాది ఉక్రెయిన్‌కు అందనున్నాయి. శుక్రవారం దీనిపై సంయుక్త ప్రకటన వెలువడనుంది.'జీ7లో కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్, ఆమెరికా సభ్యదేశాలు. ఉక్రెయిన్‌కు సైనికేతర సాయం కింద తాము సొంతంగా 31 కోట్ల డాలర్లు అందజేయనున్నట్లు బ్రిటన్ ప్రధాని ప్రకటించారు.




## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ఐఎ విస్తృత సోదాలు

**న్యూఢిల్లీ, జూన్ 14:** ఛత్తీస్‌ఘర్‌లోని నిషేధిత సిపిఐ మావోయిస్టుసంస్థ ఓవర్‌గ్రౌండ్ వర్కర్లు పనిచేస్తున్నారన్న సమాచారంతో ఎన్ఐఎ రాష్ట్రంలో పలుచోట్ల దాడులునిర్వహించింది. ఈ దాడుల్లో అనేక మొబైల్‌ఫోన్లు 2.98 లక్షల నగదును కూడా స్వాధీనంచేసుకున్నారు. ఈ అనుమానితుల ఆవరణలన్నింటిపైనా దాడులు చేసారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు మెయిన్‌పూర్, నౌపడా డివిజన్ యూనిట్‌పరిధిలోనే ఈ వర్కర్లుపనిచేస్తున్నట్లు సమాచారం. ఎన్ఐఎ బృందాలు ఆరుగురు అనుమానితుల ఇళ్లల్లో విస్తృత సోదాలునిర్వహించారు. బడేగోబ్రా గ్రామంలో ఈ తనిఖీలు జరిగాయి. గరియ బంద్ జిల్లాలోని మణిపూర్‌పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈగ్రామం ఉంది. 2023 ఎన్నికల సమయంలో ఇండో టిబెట్ బోర్డర్ పోలీస్ 615 బెటాలియన్ హెడ్‌కానిస్టేబుల్ ఈ నిషేధిత సంస్థ జరిపిన దాడుల్లో తీవ్రంగా గాయపడ్డాడు. 2024 ఫిబ్రవరిలో ఎన్ఐఎ ఈ కేసు దర్యాప్తుచేపట్టింది. నిషేధిత సిపిఐ మావోయిస్టు కార్యకర్తలే ఈ ఘాతుకానికిపాల్పడినట్లు ఎన్ఐఎ నిర్ధారించింది.

## సిఎం, డిప్యూటి సిఎంలు ముచ్చటపడిన రేమాండ్స్ రోల్స్‌రాయిస్ ఔట్‌డేటెడ్ లగ్జరీ కారు



**ముంబయి, జూన్ 14:** ముంబయి కోస్టల్‌రోడ్ రెండోదశ ప్రాజెక్టుప్రారంభోత్సవం సందర్భంగా రేమండ్‌ఛైర్మన్ గౌతమ్ వి సింఘానియా వద్ద ఉన్న వింటేజ్‌కారులో ప్రయాణించిన మహారాష్ట్ర సీఎం, డిప్యూటి సిఎంలు కారు నంబరు ప్లేటులో తప్పులు ఉండటం గమనించలేదు. సీఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్‌పవార్‌లు 94 ఏళ్లనాటి వింటేజ్ రోల్స్‌రాయిస్‌లో ఎంఎస్ఆర్ రూటులో కోస్టల్‌రోడ్ ప్రయాణించారు. ఈ సమాచారం తెలుసుకున్న థాణె సోషల్ వర్కర్ వివిన వర్గీస్ రోల్స్‌రాయిస్ 20/25 సేకరించి ఆర్టీఒ అధికారులకు సమాచ రించారు. ఓపెన్‌టాప్ కారు అక్రమంగా రోడ్లపై నడుస్తోందని ఆర్టీఒకు ఫిర్యాదుచేసారు. రోల్స్‌రాయిస్ ఫిట్‌నెస్ వాలిడిటీ కూడా 2024 జనవరితోనే ముగిసింది. పన్నులు కూడా 2022 ఏప్రిల్‌వరకే చెల్లించారు. బీమా 2023 జనవరితోనే ముగిసింది. 2022 సెప్టెంబరు తర్వాత ఎలాంటి పియుసి కూడా లేదని తేలింది. ఈ రోల్స్‌రాయిస్ వ్యవహారం రెండేళ్ల గడిచినా మహారాష్ట్రనుంచి తెలంగాణకు బదిలీకాలేదు. అలాగే రెండేళ్లయినా ఎన్ఒసి తీసుకోలేదని నంబర్‌ప్లేట్‌పైనా ఎంహెచ్ 04జెయు 4733గా మాత్రమే ఉంది. ఈ నంబరు ఒక ట్రక్కుకు సంబంధించిందని తేలింది. దీన్నిబట్టిచూస్తే రోల్స్‌రాయిస్ అక్రమంగా రోడ్లపై తిరుగుతున్నట్లు ధృవీకరించారు. టాప్ లెవెల్ వివిపిలను తీసుకువెళ్లినా ఎలాంటి చట్టపరమైన నిబంధనలు భర్తీచేయకుండా ఒక లావాదేవీగానే తిరుగుతోందని సోషల్ వర్కర్ వర్గీస్, ఆర్టీఒ అధికారులు పేర్కొన్నారు. రేమాండ్‌గ్రూప్ అధికారులు కూడా ఈ సమాచారం రేమాండ్ అధినేత ప్రస్తుతం యూరోప్‌లో ఉన్న సింఘానియకు చేరవేసారు. అలాగే ఆయన కూడా వెంటనే ఆర్టీఒ అధికారులతో క్రాస్ చెక్ చేయాలని కోరారు.

## స్విట్జర్లాండ్ సదస్సుకు భారత్ ప్రతినిధి బృందం
## ప్రధాని మోడీకి ఉక్రెయిన్ అధ్యక్షుడి ధన్యవాదాలు

**రోమ్, జూన్ 14:** స్విట్జర్లాండ్‌లో ఉక్రెయిన్‌పై జరుగనున్న అంతర్జాతీయ సదస్సుకు భారత ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని పంపించాలని ప్రధాని మోడీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ విజ్ఞప్తిచేసారు. గ్రూప్7 సదస్సు సందర్భంగా కలుసుకున్న నేతలంతా కూడా ఈ సదస్సుకోసం జరుగుతున్న ఏర్పాట్లపైనా సమీక్షించారు. ఈ సదస్సుకు సుమారు 100కుపైగా దేశాలు హాజరు అవుతాయని ఉక్రెయిన్ అంచనా వేస్తోంది. అలాగే భారత్‌కూడా ఈ సదస్సుకు ఉన్నతస్థాయి ప్రతినిధిబృందాన్ని పంపించేందుకు ప్రధాని మోడీ సుముఖత వ్యక్తం చేయడంపట్ల జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు. ఉక్రెయిన్ రష్యా దండయాత్రను వెంటనే నిలిపివేసి శాంతిదిశగా మరలేలా ప్రపంచంలోని అగ్రరాజ్యాలు ఐక్యరాజ్యసమితితో సహా అన్ని దేశాలు కోరుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే స్విట్జర్లాండ్‌లో అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు.

# బందీల విడుదలకు ఇజ్రాయెల్ అండర్‌కవర్ ఆపరేషన్



**గాజా, జూన్ 14:** గాజాలో హమాస్ బందీలుగా ఉన్న ఇజ్రాయిలీలను గుర్తించేందుకు ఇజ్రాయెల్ వేగులు అండర్‌కవర్ ఆపరేషన్‌చేసారు. గాజాకు వెళ్లి బందీలను గుర్తించేందుకు ప్రాణాలకు తెగించారు. న్యూసీరత్‌లో బందీలు ఉన్నట్లు తెలుసుకున్న ఇజ్రాయిల్ శక్తులు వారిని రక్షించేందుకు ముందు ఆప్రాంతంలోని భవనాలన్నింటిపైనా రిహార్సల్స్ నిర్వహించారు. న్యూసీరాత్ శరణార్థి శిబిరం గాజాస్ట్రిప్ మధ్యలో ఉంది. అది పాలస్తీనా ప్రాదేశిక పరిధిలో ఉంది. ఈ శిబిరం చుట్టు అనేక మార్కెట్లు ఉంటాయి. అక్కడే హమాస్ ఇజ్రాయిలీ మహిళ నోవా అర్గామణిని బందీగా ఉంచారు. ఆమెతోపాటు మరో ముగ్గురు బందీలు ఆ ప్రాంతంలో ఉన్నారు. ఇజ్రాయిల్‌కమాండోలు ఈ శిబిరంపై మెరుపుదాడిచేసి అందరినీ రక్షించారు. ఉదయం 11 గంటలకు రక్షణ చర్యలుప్రారంభించారు. ఇజ్రాయిల్ సైనికులు అపార్టుమెంట్‌లోకి చొరబడ్డారు. అర్గామణిని చేరి మిమ్మల్ని రక్షిస్తున్నామని చెప్పారు. అలాగే అల్మాగ్ మీర్‌జాన్ ఆంద్రే కోజ్‌లోవ్, ష్లోమీ జివ్ ముగ్గురినీ కూడా రక్షించారు. ఈఆపరేషన్‌లో వేలాదిగా బలగాలు, అధునాతన సాంకేతికపరిజ్ఞానం డిజిటల్ డేటా, డ్రోన్ ఫుటేజి, కమ్యూనికేషన్లలోకి చొరబడి మొత్తం సమాచారం సేకరించి బందీల ప్రాంతాన్ని గుర్తించారు. 1976లో ఉగాండాలో నిర్వహించిన కౌంటర్ టెర్రరిజమ్ ఆపరేషన్ తరహాలోనే నిర్వహాఇంచారు. ఆనాడు ఎయిర్‌ఫ్రాన్స్ విమానాన్ని టెల్ అవీవ్‌నుంచి పారిస్‌కు వెళ్లే విమానం హైజాక్‌చేసారు. ఆనాడే ఉగాండాలో ఈ యాంటీ టెర్రర్ ఆపరేషన్ ఇజ్రాయిల్ విజయవంతంగా నిర్వహించింది. ఇజ్రాయిల్ ఆర్మీచీఫ్ ఐడిఎఫ్ చీఫ్ హెర్జీ హాలేవి ఇతర ఉన్నతస్థాయి అధికారులు కమాండ్ రూమ్ నుంచి పర్యవేక్షించారు. ఒక పౌర వాణిజ్య వాహనం తరహాలో ట్రక్కులో అండర్‌కవర్ కాప్స్ వెళ్లారు. మరోపక్క తెల్లటి మెర్సిడిస్‌ను ఫర్నిచర్‌తో నింపారు. టార్గెట్‌ప్రాంతానికి తరలివెళ్లాయి. హటాత్తుగా గన్‌ఫైర్ కనిపించింది. హమాస్ మిలిటెంట్లతో ఇజ్రాయిల్ అండకవర్ కాప్స్ తెగబడి పోరాడారు. ఈ ఆపరేషన్‌లో 270 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. ఇరువైపులా జరిగిన కాల్పులవల్లనే పౌరులు చనిపోయినట్లు తేలింది. బందీలను సురక్షితంగా తరలించారు. 251 మందిని హమాస్ బందీలుగా పట్టుకున్నారు. ఏడుగురిని ఇజ్రాయిలీ సైనికులు సురక్షితంగా విడుదలచేసారు. గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ హమాస్ దక్షిణ ఇజ్రాయిల్‌లో జరిపిన దాడులవల్లనే 1189 మంది ఇజ్రాయిలీపైరులు మరణించారు. 252 మందిని బందీలుగా పట్టుకున్నారు. అప్పటి నుంచి ఇజ్రాయిల్ నిరంతర దాడులకు తెగబడింది. గాజా ఆరోగ్యశాఖప్రకారం ఇప్పటివరకూ 37,232 మంది చనిపోయారని, ఎక్కువశాతం పాలస్తీనా పౌరులేనని వెల్లడించింది.

# కేరళ చేరుకున్న 45 మంది భారతీయుల మృతదేహాలు!



## కువైట్ అగ్నిప్రమాదం

**కొచ్చి, జూన్ 14 :** కువైట్ అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భారతీయు మృతదేహాలు ఈ ఉదయం కేరళకు చేరుకున్నాయి. వాయుసేన విమానంలో వాటిని తరలించారు. కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 49 మంది కార్మికులు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో 45 మందిని భారతీయులుగా గుర్తించారు. ఇప్పుడు ఆ మృతదేహాలను వాయుసేన విమానంలో కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. శుక్రవారం ఆ విమానం భారత్‌కు చేరుకుంటుదన్న సమాచారంతో బాధిత కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వచ్చాయి. దాంతో ఈ ప్రాంతమంతా ఉద్విగ్నంగా మారిపోయింది. అలాగే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్రమంత్రి సరేష్‌గోపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కే. సురేంద్రన్‌తో పాటు పలువురు విమానాశ్రయంలో ఉన్నారు. మృతదేహాలను తరలించేందుకు భారత వాయుసేన విమానం నిన్ననే కువైట్ చేరుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ప్రభుత్వం.. అక్కడి పరిస్థితుల్ని పర్యవేక్షించేందుకు, మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు కేంద్రమంత్రి కీర్తివర్ధన్‌ను అక్కడకు పంపింది. మృతుల్లో 23 మంది కేరళవాసులు కాగా. ఏడుగురు తమిళనాడుకు చెందిన వారు ఉన్నారు.

ఎపికి చెందినవారు ముగ్గురు. ఒక కర్ణాటక వ్యక్తి ఉన్నారు. మిగిలినవారు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు. దాంతో కొచ్చి తర్వాత ఈ విమానం ఢిల్లీకి వెళ్లనుంది.



# 2.61%కి పెరిగిన టోకుధరల సూచీ

**న్యూఢిల్లీ,జూన్ 14:** టోకుధరలసూచీ ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా మూడోనెలలో కూడా పెరిగింది. మేనెలలో 2.61 శాతంగా ఉంది. ఆహార ధరల్లో పెరుగుదలే ఇందుకు కారణమని స్పష్టం అయింది. ప్రత్యేకించి కూరగాయలు, తయారీరంగ ఉత్పత్తుల్లోధరలు పెరిగాయి. అంతకుముందునెలలో ద్రవోనయల్బణం 1.26శాతంగా నెలకొంది. గత ఏడాది మేనెలలో మైనస్ 3.61గా నమోదయింది. అదే ఈఏడాది మేనెలలోచూస్తే ఆహార ఉత్పత్తులు, ముడి చమురు, సహజవాయువు, ఖనిజనూనెలు, ఇతర తయారీరంగ ఉత్పత్తులు ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణంపెరిగిందని కేంద్ర వాణిజ్యశాఖ వెల్లడించింది. ఆహార ఉత్పత్తులపరంగా 9.82శాతంపెరిగింది. అదే ముందునెలలో 7.74శాతంగా ఉంది. కూరగాయలధరలు 32.42 శాతంగా ఉన్నాయి. ముందునెలలో 23.60శాతంనుంచి గణనీయంగాపెరిగాయి. అలాగే ఉల్లి ధరలు కూడా 58.05శాతంపెరిగితే ఆలుగడ్డలు 64.05శాతంపెరిగినట్లు తేలింది. ఇక పప్పుదినుసుల ద్రవ్యోల్బణం 21.95 శాతంగా మేనెలలో నమోదయింది. ఇక ఇంధనం, విద్యుత్‌పరంగా ద్రవ్యోల్బణం 1.35 శాతంగా ఉంది. ఏప్రిల్‌లో 1.38శాతం కంటే స్వల్పంగా తగ్గింది. తయారీరంగ ఉత్పత్తుల పరంగా ద్రవ్యోల్బణం 0.78శాతంగా ఉంది. ఏప్రిల్ నెలకంటే స్వల్పంగా పెరిగింది. రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలకు విరుద్ధంగా టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం ఉన్నట్లు తేలింది. రిజర్వు బ్యాంకు రిటైల్‌ద్రవ్యోల్బణ గణాంకాలనే మానిటరీ పాలసీ అధ్యయనంలో ప్రామాణికంగా తీసుకుంటుంది. రిటైల్ ద్రవ్యోల్బణం ఏడాది కనిష్టానికి అంటే 4.75శాతంగా మేనెలలో నమోదయింది. అందువల్లనే ఆర్బీఐ రెపోరేట్లను ఈసారి కూడా స్థిరంగానే కొనసాగించింది.

# కుటుంబ నియంత్రణపై యోగి సర్కార్ అవగాహన జాతా

## సాస్, బేటి, బహూ సమ్మేళనలతో జనంలోకి...




**లక్నో,జూన్ 14:** జనాభా స్థిరీకరణ కార్యాచరణను ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ప్రారంభిస్తోంది. సామూహిక కుటుంబ నియంత్రణ కార్యక్రమం కిందనే వీటిని నిర్వహిస్తోంది. ఈనెల 27వ తేదీనుంచి జులై 10వ తేదీవరకూ విధిగా కొనసాగించాలని యోగి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సారథి వాహన్, సాస్ బేటా బహు సమ్మేళన్ వంటి కార్యక్రమాలుచేపట్టి ప్రజల్లో అవగాహన పెంచేందుకు చైతన్య జాతాలు నిర్వహిస్తోంది. ఆ తర్వాత మూడోదశ కార్యక్రమం కింద జులై 11వ తేదీనుంచి 24వ తేదీవరకూ నిర్వహిస్తారని తేలింది. ఈ పక్షోత్స వాల్లో కుటుంబ నియంత్రణకు అందుబాటులో ఉన్న అన్ని పద్దతులపట్ల అవగాహన కల్పిస్తారు. అర్హులైన, కుటుంబ నియంత్రణకు ముందుకువచ్చే వారికి వారికి నచ్చిన పద్దతిలో కుటుంబ నియంత్రణ చేయించుకునే అవకాశం కల్పిస్తారు. ఆరోగ్యశాఖ ఇందుకు సంబంధించి కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ జనాభా స్థిరీకరణ చేపడుతోంది. జులై 11వ తేదీ ప్రపంచ జనాభా దినంగా పరిగణిస్తారు. అప్పటివరకూ ఈ ప్రచారజాతాలను నిర్వహించి జనాభా స్థిరీకరణపై ప్రజల్లో అవగాహన పెంచాలని యోగి ప్రభుత్వం నిర్ణయించింది. వైద్యఆరోగ్యశాఖప్రిన్సిపల్ కార్యదర్శి పార్థసారధి సేన్ శర్మ ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, చీఫ్ మెడికల్ అధికారులకు లేఖలు రాసారు. సాలీనా ఈ కార్యక్రమం విధిగా నిర్వహిస్తామని, అధికారులు, ఆరోగ్యకార్యకర్తలు, జనాభా కూడా విస్తృత భాగస్వామ్యంతో ఈజాతా నిర్వహిస్తామని మిషన్ డైరెక్టర్ డా.పింకీ జోవెల్ తెలిపారు. యుపిలో మొత్తం ఫలదీకరణ రేట్ 2.7 శాతంనుంచి 2.4కు తగ్గింది. ఈ జననాలరేటును కూడా తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలవుతోంది. ఈసారి జనభా పక్షోత్స వానికి వికసిత్‌భారత్‌కి నయా పెహచాన్, పరివార్ నియోజన్ హర్ దంపతికి షాన్ అన్న థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గర్భదారణ గడువు పెంచుకోవడం వల్ల తల్లి పిల్లలకు కూడా క్షేమంగా ఉంటుందన్న అవగాహన చేపట్టనున్నారు. తాత్కాలిక కుటుంబని యంత్రణ పథకాలు అంతారా, వారంరోజుల పాటు వేసుకునే ఛాయా, పిపిఐయుసిడి, పోస్ట్ అబార్షన్ కాంట్రసెప్టివ్స్, కాపర్‌టి, మాలా ఎన్, అత్యవసర కాంట్రసెప్టివ్ పిల్స్,కండోమ్‌లు వంటివాటిపై అవగాహన పెంచే కార్యక్రమాలు ఈపక్షం రోజుల్లో చేపట్టనున్నారు.

# మధ్యప్రదేశ్‌లో భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్‌ట్రాలీ బోల్తా
# నలుగురు మృతి, 20 మందికి గాయాలు



**భోపాల్, జూన్ 14:** భక్తులను ఆలయానికి తీసుకెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు బాలికలు, ఇద్దరు మహిళలతోసహా నలుగురు మరణించారు. పిల్లలతో సహా 20 మంది గాయపడ్డారు. మధ్యప్రదేశ్‌లోని దాతియా జిల్లాలో ఈ ప్రమాద ఘటన జరిగింది. కొందరు భక్తులు రతన్‌గఢ్ మాతా మందిరానికి ట్రాక్టర్ ట్రాలీలో వెళ్తున్నారు. శుక్రవారం తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో మైథానపాలి ప్రాంతం సమీపంలో ఆ ట్రాక్టర్ అదుపు తప్పింది. 15 అడుగుల కల్వర్టులోకి దూసుకెళ్లింది. దీంతో ట్రాక్టర్‌తోపాటు ట్రాలీ బోల్తా కొట్టాయి. ఆ ప్రమాదంలో ఇద్దరు బాలికలు, ఇద్దరు మహిళలు మరణించారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన పిల్లలతోసహా 20 మందిని పలు ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేతలంతా ఓవైపు.. బైడెన్ మరోవైపు: అధ్యక్షుడి వ్యవహారశైలి వైరల్!



**రోమ్, జూన్ 14:** ఇటలీలోని అపూలియా ప్రాంతంలో జి-7 సదస్సు జరుగుతోంది. ఈ గ్రూపు సభ్యదేశాల అధినేతలతో పాటు పలు ఆహ్వానిత దేశాల నాయకులు దీనికి హాజరయ్యారు. మన ప్రధాని నరేంద్రమోడీ గురువారం రాత్రే ఇటలీలో అడుగుపెట్టారు. ఈ అంతర్జాతీయ సదస్సులో తన వ్యవహారశైలితో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇంతకీ ఏం జరిగిందంటే..? జి-7 సదస్సుకు వచ్చిన నేతలంతా గ్రూప్ ఫొటోకు పోజు ఇచ్చారు. ఆ సమయంలో బైడెన్ మాత్రం నేతలు ఉన్నవైపు కాకుండా మరోవైపు తిరిగి, ఎవరికోసమో వెతుకుతున్నట్టుగా ముందుకువెళ్లారు. అలాగే ఎవరితోనూ మాట్లాడుతూ కనిపించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే ఆ నిల్చున్న వైపు ఎవరూ లేరు. ఎంతసేపటికీ ఆయన గ్రూపు ఫొటో దిగేందుకు రాకపోవడంతో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని వెళ్లి ఆయనను తీసుకువచ్చారు. దీంతో 81యేళ్ల బైడెన్ నేతలతో కలిసి ఫొటో దిగారు. ఈ ఘటనను వీక్షించిన నెటిజన్లు ఆశ్చర్యపోయారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై అనుమానాలు వ్యక్తం చేశారు.

కొన్నాళ్ల క్రితం వైట్‌హైస్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో అధ్యక్షుడి ప్రవర్తన ఇలాగే ఉంది. ఆయన చుట్టూ ఉన్నవారంతా అక్కడ వినిపిస్తున్న సంగీతానికి తగ్గట్టుగా కాలుకదుపుతుంటే.. బైడెన్ మాత్రం కొంతసేపు అలాగే నిల్చుండిపోయారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ ఇలాంటి దృశ్యాలు ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీకి అస్త్రాలుగా మారుతున్నాయి. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో లోపాలను గుర్తించినట్లు గతంలో ఒక నివేదిక విడుదలైన సంగతి తెలిసిందే. అధ్యక్షుడి జ్ఞాపకశక్తి చాలా 'మసక'గా 'మబ్బు'గా ఉందని నివేదిక పేర్కొంది.



# ఇటలీపార్లమెంటులో ఎంపిల ముష్టిఘాతాలు

**రోమ్, జూన్ 14:** అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన జి7 సదస్సుజరుగుతున్న వేళ ఇటలీ పార్లమెంటులో ఎంపిలు ఒకరిపై ఒకరు పిడిగుద్దులకు పాల్పడటం, ఒకరినొకరు తోసు కోవడంవంటి సంఘటలు ఇటలీ పార్లమెంటు ప్రతిష్టకు మచ్చతెచ్చాయి. ఛాంబర్ ఆఫ్ డిప్యూటీస్ పరంగా ఓటింగ్ జరిగే ప్రక్రియలోనే ఈ వాగ్వాదం పెరిగింది. ఇటలీలోని పలు ప్రాంతాలకుగ్రేటర్ స్వయంప్రతిపత్తి కల్పించే బిల్లుపైనే ఎంపిలమధ్య వాగ్వాదం పెరిగింది. ప్రతిపక్ష నాయకుడు లినయోనార్డో డోన్నో ఇటాలియన్ పతాకాన్ని మంత్రి రోబర్టో కాల్డెరోలికి ఇచ్చేందుకుప్రయత్నించారు. డోన్నో మంత్రివద్దకు వెళ్లి పతాకం ఇస్తుండగా మంత్రి కాల్డెరోలి తిరస్కరించారు. కొద్దిసెకన్లలోనే ఇతర సభ్యులు దిగువసభలో ఈ ఘర్షణలోకి చొచ్చుకుని వచ్చారు. ఎంపిలు ఒకరినొకరు తోసుకోవడం, ఒకరిపై ఒకరు దాడిచేసుకున్న విడియో వైరల్ కావడంతో విదేశాంగ మంత్రి ఆంటోనియో తాజాని విచారం వ్యక్తంచేసారు. తనకు మాటలు రావడంలేదని అన్నారు. రాజకీయ సమస్యలను పిడిగుద్దులతో పరిష్కరించుకోలేమని ఈసందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు.

తాను ఇటలీ పతాకాన్ని ఇచ్చేందుకే మంత్రి వద్దకు వెళ్లానని అంతకుమించి మరేమీ జరగలేదన్నారు. తనపై అనేకసార్లు పిడిగుద్దులు కురిపించారని, ఛాతిపై బలంగా దెబ్బతగిలిందని, ఒకదశలో తనకు ఊపిరా డలేదని డోన్నో అన్నారు. ఈసంఘటన తనను భయభ్రాంతులకు గురిచేసిందని, ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

# అయోధ్య రామమందిరాన్ని పేల్చేస్తాం: జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ హెచ్చరిక



**లక్నో, జూన్ 14:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరానికి ఉగ్రముప్పు పొంచి ఉంది. తాజాగా ఈ ప్రసిద్ధ ఆలయానికి పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ నుంచి బెదరింపులు వచ్చాయి. అయోధ్య రామ మందిరాన్ని కూల్చేస్తామంటూ పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ హెచ్చరించినట్లు ఓ ఆడియో సందేశం లీక్ అయ్యింది. రామ మందిరంపై బాంబులతో దాడి చేస్తామంటూ ఆ ఆడియోలో ఉన్నట్లు జాతీయ మీడియా తాజాగా వెల్లడించింది. జైషే సంస్థ హెచ్చరికలతో అయోధ్య పోలీసులు అప్రమత్తం అయ్యారు. రామాలయం పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు రామ మందిరానికి ఇలా బెదరింపులు రావడం ఇది మొదటిసారి కాదు. 2023 లోనూ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ నుంచా బాంబు బెదరింపులు వచ్చాయి. అయితే ఆ తర్వాత ఆ బెదరింపులు బూటకమని తేలింది. అంతకుముందు 2005లో రామమందిరంపై జైషే మహ్మద్ సంస్థ దాడికి పాల్పడింది. పేలుడు పదార్థాలు నింపిన జీపుతో మందిరం వద్ద విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనతో అప్పట్లో దేశ రక్షణపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా జైషే మహ్మద్ ఆడియో హెచ్చరికను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. అయోధ్యలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

15-6p6exHMNWJQE.qxd:15-6p6exHMNWJQE.qxd 01/01/01 7:44 AM Page 1



# మళ్లీ మనం అధికారంలోకి వస్తాం: మాజీ సీఎం జగన్

- రాజ్యసభలో మన నాయకుడు విజయసాయిరెడ్డి, లోక్‌సభలో మిథున్‌రెడ్డి
- పార్లమెంటులో మనకు మంచి బలం ఉంది. వైఎస్సార్సీ ఎంపిలతో సమావేశమైన జగన్



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మళ్ళీ మనం అధికారంలోకి వస్తాం,ఈ విషయంలో మన అధైర్యపడవద్దు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.నాలోను,మీలోను పోరాట పటిమ ఉంది,నా వయస్సు చిన్నదే నాతో పాటు మీకు మంచి భవిష్యత్తు ఉందన్నారు.శుక్రవారం ఆయన తన కార్యాలయంలో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్య,లోక్‌సభల సభ్యులతో సమావేశమయ్యారు. ఉభయ సభలో కలిపి మనకు 15 మంది ఎంపీలున్నారు.సమస్యలపై పోరాడటానికి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా పాటు అనేకంశాలపై కేంద్రంపై వత్తిడి చేయడానికి ఈ సంఖ్య చాలునన్నారు.14 నెలల పాదయాత్ర చేసాను దేవుడు దయ వల్ల అన్ని రకాల పోరాటాలు చేసే శక్తికుడా ఉందని గుర్తు చేసుకున్నారు.టీడీపీ విషప్రచారాలతో ఓటర్లు భయభ్రాంతులకు లోను చేసి మనకు దూరం చేసింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చింది..కాని సరిగ్గా ఎన్నికల సమయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఒక భూతంలా చూపి టీడీపీ కూటమి పార్టీ విప్రచారం చేసాయి,నిజంగా ఈ చట్టాన్ని తీసుకుని రావాలంటే అంత సులభమైన విషయం కాదన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15వేల మంది సర్వేయర్లను నియమించడం వల్లే సాధ్యపడే పరిస్థితులు వచ్చాయి. భూమి కొనాలన్నా, అమ్మాలన్నా, మోసాలకు ఎలాంటి ఆస్కారం లేని పరిస్థితులు ఈ చట్టం వల్ల వస్తాయన్నారు.చరిత్రలో తొలిసారిగా భూపత్రాలకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు.ఈ పత్రాల విషయంలో తప్పులు జరిగితే సదరు వ్యక్తికి ప్రభుత్వమే పరిహారం ఇస్తుందన్నారు. టీడీపీ వాళ్ళ మద్దతు పలికిన చట్టాన్ని ఇప్పుడు వాళ్ళే తీసేస్తామంటున్నారు. వారు చేస్తున్న రాజకీయాలు ఎలా ఉంటాయో దీని బట్టే తెలుస్తుందన్నారు. పార్లమెంటు టీడీపీ 16 మంది సభ్యులుంటే మనకు 15 మంది ఉన్నారు.పార్లమెంటులో మన పార్టీ బలీయంగానే ఉంది.మన ఎవ్వరు ఏమీ చేయలేరు.రాజ్యసభలో విజయసాయిరెడ్డి, లోక్‌సభలో మిథున్‌రెడ్డి నాయకుడిగా కొనసాగుతారు.ఎంపీలంతా కలసి చర్చించుకుని అడుగులు ముందుకు వేయండి.మన పార్టీ ప్రతిష్టతను కాపాడండని జగన్ అన్నారు.





# చిత్తశుద్ధిలో చంద్రబాబుకు ఎవరూ సాటిలేరు

- టిడిపి జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్
- ఆంధ్రాలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుపట్ల న్యాయవాదుల హర్షం
- జగ్గయ్యపేటలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**జగ్గయ్యపేట, జూన్ 14, ప్రభాతవార్త :** చెప్పింది చెప్పినట్లు చేయటంలో, పేదల కష్టాలను పట్టించుకోవటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గల చిత్తశుద్ధి మరెవరికీ లేదని టిడిపి జాతీయ కోశాధికారి, స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం చంద్రబాబు చిత్రపటానికి టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజగోపాల్ పాలభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలకిచ్చిన ఐదు కీలకమైన హామీలను బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే అమలుచేస్తూ సంబంధిత ఫైల్స్‌పై సంతకాలు చేశారన్నారు. ఇదే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం నుండి ప్రజలకు మంచిచేసే మరెన్నో నిర్ణయాలు భవిష్యత్‌లో రానున్నాయన్నారు. నిరుద్యోగుల కుటుంబాల్లో ఆశలు చిగురించాయని, వారంతా ఎంతో సంతోషంతో ఇలాంటి శుభగడియల కోసం ఇంతకాలంగా నిరీక్షిస్తున్నారని అన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుతో ప్రజలు తమ ఆస్థులు, భూములు భద్రంగా ఉన్నాయనే ధీమాతో ఆనందిస్తున్నారన్నారు. కాగా జగ్గయ్యపేట మండలంలోని బండిపాలెం గ్రామం నుండి వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానానికి గ్రామ మహిళలు పాదయాత్రచేసి శ్రీరాం తాతయ్య, కేశినేని శివనాథ్‌ల గెలుపుకు మొక్కుతీర్చుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుచేయటంపట్ల జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కేక్‌కట్‌చేసి వేడుక చేశారు. బార్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో స్థానిక బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొని చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి దామాల సంతోష్, నేతలు మెట్టెల ఆంజనేయులు, బి వెంకట్రామయ్య, అన్నెపాగ కాంతారావు, వై ధనుంజయ, రాయపూడి శ్రీనివాసరావు, మార్కపూడి నాగేశ్వరరావు, ఎం కృష్ణయ్య, గోనెల వెంకటేశ్వర్లు, భిక్షమయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# గేదెలను ఢీకొన్న పేపర్ వ్యాన్ ఇద్దరు వ్యక్తులు, రెండు గేదెలు మృతి

**సంగం జూన్ 14 ప్రభాతవార్త** సంగం మండలం ముంబాయి రహదారిలో దువ్వూరు వద్ద జాతీయ రహదారిపై వేకోజామున పేపర్ వ్యాను రెండు గేదెలు ఢీకొట్టింది. సంగం వైపు వెళుతున్న సమయంలో ఈ సంఘటన జరిగి నట్లు తెలిపారు. ఈ సంఘటనలో నాగరాజు అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మార్గ మద్యంలో డ్రైవర్ శ్రీనివాసులు కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అలాగే రెండు గేదెలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దుర్గమ్మ సేవలో రాష్ట్ర మంత్రులు



మంత్రి పయ్యావుల కేశవ్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 14, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శుక్రవారం పలువురు రాష్ట్ర మంత్రులు దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, ఎస్ సవిత, ఆనం రామనారాయణరెడ్డి లు దుర్గమ్మ ను దర్శించుకోటానికి ఆలయానికి రాగా వారికి ఆలయ ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏరా ్వట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను దర్శించుకోటానిక భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శుక్రవారం సందర ్భంగా తరలివచ్చిన భక్తజనానికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. భక్తులు దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యార్జిత సేవల్లో పాల్గొన్నారు.

**- నృత్యకౌశలంతో అలరించిన కళాకారులు:**

దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా శుక్రవారం విశాఖపట్నం తునికి చెందిన దర్పన్ నాట్య అకాడమికి చెందిన కళాకారులు కూచిపూడి నృత్యప్రదర్శనతో భక్తులను అలరించారు. అకాడమికి చెందిన సిహెచ్ వరలక్ష్మి దేవి శిష్యబృందం మహాగణపతిం, చక్కనితల్లికి చాంగుభళా, నమస్తేస్తు, అంబాష్టకం తదితర కీర్తనలకు నృత్యకౌశలం ప్రదర్శించారు.

# ఎందుకు సిగ్గుపడాలి

- వైఎస్సార్సీ పరాజయంపై రోజా ట్వీట్



**అమరావతి, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీ ఘోర పరాజయంపై తాజా మాజీ మంత్రి రోజా శుక్రవారం తొలిసారిగా స్పందించారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. చెడు చేసి ఓడిపోతే సిగ్గుపడాలి.. కానీ మంచి చేసి ఓడిపోయాం... ఈవిషయంలో ఎందుకు సిగ్గుపడాలి..అంటూ సంచలన కామెంట్ చేశారు. గౌరవంగా తలెత్తుకు తిరుగుదాం.. ప్రజల గొంతుకై ప్రతిధ్వనిద్దాం.. అంటూ ఆమె తన పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో వైఎస్సార్సీ రాష్ట్రంలో సమస్యలపై ముందుకు వెళ్లాలని, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయనున్నామని పేర్కొన్నారు.

# మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి కొలను పార్ధసారధి



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలసు పార్ధసారధి శుక్రవారం రాత్రి సచివాలయంలోని గృహనిర్మాణ శాఖకు చెందిన తన చాంబర్‌లో బాధ్యతలను స్వీకరించారు.వేదమంత్రోచ్ఛరణల నడుమ ఆయన తన మంత్రిత్వశాఖ కార్యాలయంలో ప్రవేశించారు.శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం కొలసు పార్ధసారధి తన చైర్‌లో కూర్చున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మంత్రిత్వ శాఖల బాధ్యతలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు గృహనిర్మాణాలను త్వరగా పూర్తి చేసి అందిస్తామన్నారు.టిడ్కో ఇళ్ళు అందరికి అందిస్తామన్నారు.నిర్మాణ సగంలో ఉన్న ఇళ్ళు పూర్తి చేసి అందిస్తామన్నారు.మీడియాకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పౌరసరఫరా శాఖను అత్యంత బాధ్యతత్తో నిర్వహిస్తామన్నారు.రేషన్ పంపిణీతో సహా అన్ని విధాలుగా తమ శాఖా పరంగా కృషి చేస్తామన్నారు.విలేకరుల కనీస హక్కులు,హౌస్‌సైట్స్.బీమా సదుపాయం.వైద్యసేవల విస్తృతిని అమలు చేస్తామన్నారు.వారి రక్షణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.పార్ధసారధి గతంలో కాంగ్రెస్ పార్టీ హయంలోను మంత్రిగా పనిచేసారు.2019 - 24 మధ్య ఆయన అధికార పార్టీ ఎంఎల్‌ఏ పనిచేసారు.మంత్రి పదవిని ఆశించి భంగపడ్డారు.ఆ అసంతృప్తితో ఆయన టీడీపీలో చేరారు.మంత్రి హామీగా తీసుకుని టీడీపీలోకి వచ్చిన ఆయన అనుకున్నది సాధించారు.

# హాట్ టాపిక్‌గా మారిన డాక్టర్ హరికృష్ణ ట్వీట్

- ఆరోగ్యశ్రీతో ఎంతో మందికి సేవలు
- పుట్టపర్తి డాక్టర్‌కు ప్రశంసల వెల్లువ



మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో డాక్టర్ హరికృష్ణ

**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన పేజీలో కీలక అధికారిగా పని చేసిన అనంతపురం జిల్లాకు చెందిన డా.హరికృష్ణ తాజాగా సోషల్ మీడియాలో చేసిన ట్వీట్ హాట్ టాపిక్ అవుతోంది. ఎటుచూసినా ఇది చర్చనీయాంశంగా మారింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి స్పెషల్ సెక్రెటరీగా హరికృష్ణ పని చేసేవారు. సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్యశ్రీ, జనరల్ గ్రీవెన్స్, ఓవర్ సీస్ కోఆర్డినేషన్ వంటి విషయాలకు ప్రత్యేక ఇన్‌చార్జ్‌గా వ్యవహరించేవారు. స్వతహాగా చిన్న పిల్లల డాక్టర్ అయిన ఆయన సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండేవారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు చెందినవారు డాక్టర్‌ను సంప్రదిస్తుండేవారు. ఎవరైతే నిజంగా ఆరోగ్య రీత్యా ఇబ్బంది పడుతూ.. ఖర్చు పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారోవారికి ఆరోగ్య శ్రీ ద్వారా, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేతనైన సాయం డా.హరికృష్ణ, ఆయన సిబ్బంది చేసేవారు. ఆయన సీఎంఓలో కీలక పొజిషన్‌లో ఉన్న విషయం తెలుసుకున్న పలువురు హీరోల అభిమానులు తమ దృష్టికి వచ్చిన అనేక కేసులను డా.హరికృష్ణకు ట్యాగ్ చేసేవారు. ఆయన కూడా ఎవరు ఏమిటి అని చూడకుండా అర్హులైన వారికి సహాయం చేసేందుకు ఏ మాత్రం వెనుకాడేవారుకాదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో వైఎస్.జగన్ ప్రభుత్వం పూర్తిగా తప్పుకున్నట్లైంది. ఇందులో భాగంగా డాక్టర్ హరికృష్ణ కూడా తన పదవీ కాలం పూర్తి అయిన క్రమంలో ఎమోషనల్ అవుతూ ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ ఇలా ఉంది.. నమస్కారం ఇంత కాలం వైఎస్.జగన్ కేస్ ద్వారా వీలైనంత ఎక్కువ మందికి సహాయం అందించడానికి మాకున్న పరిధిలో మా శాయా శక్తుల అహర్నిశలు కృషి చేశాం. మా పదవీ కాలం ముగియడం ద్వారా ఇకపై ఈ వేదిక ద్వారా సేవలు అందించలేమని తెలియజేస్తున్నాం. ఆపదలో ఉన్నవారికి ఎంతటి అర్ధరాత్రి అయినా ఆపన్నహస్తం అందించాలని తపించిన మా టీంకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. మా మీద నక్కమంతో ఎంతో మంది నిస్సహాయుల పరిస్థితిని మా దృష్టికి తెచ్చి వారికి సహాయం అందజేసే అవకాశాన్ని అదృష్టాన్ని మా కందించిన సహృదయులకు అన్ని పార్టీల కార్యకర్తలకు ముఖ్యంగా అందరూ తెలుగు సినిమా హీరోల అభిమానులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను జై హింద్ అంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.

జూనియర్ డాక్టర్‌గా అవిశ్రాంత పోరాటం :

డాక్టర్ హరికృష్ణ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం స్వస్థలం. కొత్తచెరువులో 2000 నుంచి 2005 వరకు చిన్న పిల్లల డాక్టర్‌గా ఎంతో సేవలు అందించారు. పుట్టపర్తి ప్రాంత వాసులే కాకుండా పెనుకొండ, హిందూపురం వాసులు సైతం వైద్యం కోసం డాక్టర్ హరికృష్ణ వద్దకు వచ్చేవారు. డాక్టర్ హరికృష్ణ క్లినిక్ కిటకిటలాడేది. తక్కువ ఫీజులతో వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారు. డాక్టర్ హరికృష్ణ చదువుకునే రోజుల్లోనే జూనియర్ డాక్టర్ల అసోషియేషన్‌లో కీలక భూమిక పోషించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు హైదరాబాద్‌లో జూనియర్ డాక్టర్ల అసోషియేషన్ తరుపున వైద్యుల కోసం, వైద్యుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. కర్నూలు జిల్లాకు చెందిన మాజీ మంత్రి దివంగత శోభా నాగిరెడ్డి అక్క కుమార్తెను డాక్టర్ హరికృష్ణ వివాహం చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో మాజీ మంత్రి శోభానాగిరెడ్డి కుటుంబ సభ్యులతో మంచి సంబదాలు కొనసాగిస్తూ వచ్చారు. జూనియర్ డాక్టర్ల అసోషియేషన్‌లో కీలకంగా పని చేసినప్పుడు వైఎస్.కుటుంబంతో కూడా సంబంధాలు ఏర్పడ్డాయి. ఆ తర్వాత కాల క్రమేనా వైఎస్.షర్మిల పాదయాత్రలోనూ, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలోనూ, డాక్టర్ హరికృష్ణ చురుగ్గా పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ హరికృష్ణ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా సీఎంఓలో కీలక అధికారిగా బాధ్యతలు అప్పగించారు. అందులో భాగంగా ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర అత్యవసర వైద్య సేవలు ప్రజలకు వేగంగా తగిన రీతిలో అందించేందుకు హరికృష్ణ నేతృత్వంలోని బృందం చర్యలు తీసుకునే విధంగా అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

# టీచర్ నుంచి హోం మంత్రిగా..

## వంగలపూడి అనితకు అభినందలన వెల్లువ

**విశాఖపట్నం, ప్రభాతవార్త** మూడు జిల్లాల మంత్రి వంగలపూడి అనితకు హోం మంత్రి పదవి వరించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు శుక్రవారం శాఖ కేటాయించారు. బుధవారం చంద్రబాబుతోపాటుగా 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమ ంలోనే పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితను హోం మంత్రిత్వ శాఖను కేటాయించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోను మహిళలకో హోం మంత్రి పదవి దక్కగా, చంద్రబాబు నాయుడు కూడా హోం మంత్రిగా మహిళనే నియమించారు. మరోవైపు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి ఈ మంత్రి వర్గంలో పదవి దక్కించుకున్న ఏకైక ఎమ్మెల్యేగా వంగలపూడి అనిత నిలిచారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎంతో మంది సీనియర్ నేతలు ఉన్నప్పటికీ, పార్టీ పట్ల ఆమె చూపిన విధేయతకు చంద్రబాబు మంత్రి పదవిని కేటాయంచారు. ఈ సారి ఏకంగా హోం మంత్రిని చేశారు. వంగలపూడి అనిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ రాజకీయాల్లోకి వచ్చారు. 2014కు ముందు టీడీపీతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2014 నుంచి 2019 వరకు పాయకరావు పేట ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అధిష్టానం ఆమెను పాయకరావుపేట నుంచి కొవ్వూరుకి పంపింది. అయితే 2019 ఎన్నికల్లో ట్రోలింగ్ ఎదుర్కొన్నా వెనక్కి తగ్గలేదు. దీంతో 2004 ఎన్నికల్లో టీడీపీ పాయకరావుపేట నుంచి మరోసారి వంగలపూడి అనితకు అవకాశం ఇచ్చింది. ఈ ఎనికల్లో అధినేత నమ్మకాన్ని నిలబెడుతూ రికార్డు విక్టరీ కొట్టారు. వంగలపూడి అనిత స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులను కలుపుకుని వెళ్లి 2024 ఎన్నికల్లో పాయకరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి 43,727 ఓట్ల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి మంత్రివర్గంలో చోటు దక్కించుకోవడమే కాకుండా హోం మంత్రిగా నియమితులయ్యారు. దీంతో రాష్ట్ర ప్రజలు హోం మంత్రి వంగలపూడి అనితకు అభినందనలు తెలిపారు.

# జూలై 22న పార్లమెంట్‌లో పూర్తిస్థాయి కేంద్రబడ్జెట్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర అంచనా బడ్జెట్‌పై కసరత్తు జరుగుతోంది. ఈ వార్షిక అంచనా బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ జూలై 22వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టే అవకాశం ఉందని తెలియవచ్చింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సీనియర్ సెక్రటరీ ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం పార్లమెంటరీ వర్షా కాల సమావేశాలు జూలై 22 నుండి అగస్టు 9వ తేదీ మధ్య జరిగే అవకాశం ఉంది. మొదటి రోజున పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, తదుపరి చర్చిండానికి సమయం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

పార్లమెంట్ సమావేశాలకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను కేంద్రం ఇంకా ప్రకటించనప్పటికీ, అదే రోజున బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సీతారామన్ గత ప్రభుత్వంలో నిర్వహించిన బాధ్యతలనే తిరిగి చేపట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆర్థిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి అంచనా బడ్జెట్‌కు సన్నద్ధను ప్రారంభించాలని ఆర్థిక శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నిర్మలా శీతారామన్ బడ్జెట్‌నున ప్రవేశపెట్టిన తర్వాత వరుసగా ఏడు సార్లు బడ్జెట్ సమర్పించిన రికార్డు సృష్టించనున్నారు. కాగా 18వ లోక్ సభ సమావేశాలు ఈ నెల 24 నుండి జూలై 3వ తేదీ వరకూ జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. అయితే కేవలం పది రోజులు మాత్రమే జరిగే ఈ సమావేశాల్లో కొత్త ఎంపీల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక తదితర బిజినెస్‌ను చేపట్టనున్నారు.

# మండలి చైర్మన్ నిర్ణయంపై కోర్టుకు వెళ్తా..

## ఇందుకూరి రఘురాజు



**విజయనగరం, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి** రాజ్యాంగ విరుద్ధంగా, కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తనను శాసన మండలి ఛైర్మన్ ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించారని ఇందుకూరి రఘు రాజు ఆరోపించారు. ఛైర్మన్ నిర్ణయం కేసు, విచారణ, సాక్ష్యం లేకుండానే తీర్పునిచ్చిన చందంగా ఉందని ఆక్షేపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు జరిగిన అన్యాయంపై కోర్టుకెళ్తానని స్పష్టం చేశారు. న్యాయ పోరాటం చేసి తిరిగి తన ఎమ్మెల్సీ పదవిని సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిజంగా తనకు పదవి పోయిన బాధ కంటే ఎన్నికల ఫలితాల అనంతరం జగన్ ఆవేదన బాధ కలిగించిందని రఘు రాజు వ్యాఖ్యానించారు. అయితే, గడచిన ఐదేళ్ళ కాలంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తీరుతో ఎస్.కోట నియోజకవర్గంలో పార్టీ అధోగతి పాలవుతోందని, కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకు 2024లో కడుబండికి బదులు మరొకరికి సీటు ఇవ్వాలని పార్టీ పెద్దలందరికీ విజ ్ఞప్తి చేశానని రఘు రాజు పేర్కొన్నారు. అయితే, పార్టీ పెద్దలెవరూ ఈ విజ్ఞప్తిని పట్టించుకోలేదని, ఈ కారణంగానే వైస్ ఎంపీపీగా ఉన్న తన భార్య తన మాటను కూడా త్రోసిపుచ్చి పలువురు నాయకులు, కార్యకర్తలతో టీడీపీలో చేరారని వివరించారు. అయినా తాను మాత్రం వైసీపీ ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉండి పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నానని వివరణ ఇచ్చారు. ఎన్నికల షెడ్యూల్‌కి ముందు ఒక ప్రైవేట్ స్కూల్‌లో జరిగిన ఫంక్షన్‌లో తాను పాల్గొన్నానని, అదే కార్యక్రమానికి టీడీపీ అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి కూడా హాజరయ్యారని రఘు రాజు గుర్తు చేశారు. ఆ సందర్భాన్ని అభూత కల్పనగా చిత్రీకరించి తాను పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నానని, తన భార్య టీడీపీలో చేరారన్న కారణాన్ని ఉదహరిస్తూ ఎమ్మెల్సీ విక్రాంత్ ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై మండలి ఛైర్మన్ స్పందిస్తూ తనకు నోటీసులు పంపారని, అయితే తనకు గాల్ బ్లాడర్ సర్జరీ నేపథ్యంలో అనారోగ్య కారణాల వల్ల హాజరు కాలేకపోయానని, ఇదే విషయాన్ని తెలియచేస్తూ ఛైర్మన్‌కి వివరణ కూడా పంపానన్నారు. అయినప్పటికీ తన వివరణను పట్టించుకోకుండా ఛైర్మన్ హడావుడి ప్రకటన చేస్తూ తనను అన్యాయంగా పదవి నుంచి తొలగించారని రఘు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని భావిస్తున్న తాను న్యాయ పోరాటానికి సిద్ధమైనట్లు స్పష్టం చేశారు. తాను మరో పార్టీలో చేరలేదని, ఏ పార్టీ కండువా కూడా కప్పుకోలేదని, స ్వంత పార్టీకి వ్యతిరేకంగా కూడా ఎక్కడా మాట్లాడలేదని విస్పష్టంగా పేర్కొన్నారు. అయినా తనను అన్యాయంగా డిస్మిస్ చేశారని ఆక్షేపించారు. ఒకే కుటుంబానికి చెందిన పలువురు వ్యక్తులు తమకు నచ్చిన విభిన్న పార్టీల్లో వెళ ్ళడం పరిపాటని చెబుతూ ఒకే ఫంక్షన్‌కి పలు రాజకీయ పార్టీలకు చెందిన వారు కూడా హాజరవడం, కలుసుకోవడం సహజమని అంతమాత్రాన అలాంటి వాటిని కారణాలుగా చూపుతూ అధి నాయకుడు అనే వాడు పదవులు తీసేస్తే ఐదేళ్ళ ఎమ్మెల్ల్యే, ఎంపీ, ఆరేళ్ళ ఎమ్మెల్సీ పదవుల్లో ఉన్న వాళ్ళు పూర్తి కాలం వారి వారి పదవుల్లో కొనసాగే పరిస్థితి ఉంటుందా అని రఘు రాజు ప్రశ్నిస్తూ కోల్పోయిన తన పదవిని న్యాయ పోరాటం ద్వారా సాధించి తిరిగి మండలిలో అడుగు పెడతానని స్పష్టం చేశారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ పోలీస్





టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ పోలీస్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** పోలీసు అధికారిగా చెలామణి అవుతూ అమాయ కులను, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పా ల్పడే వారిని బెదిరిస్తూ లక్షలాది రూపా యలను దోచుకుం టున్న ఓ నకిలీ పోలీ సును టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంద ర్భంగా ఇతని వద్ద నుంచి మూడు లక్షల రూపాయల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు.

నగరంలోని పార్శిగుట్టకు చెందిన జాధవ్ సన్నీ (35) ఓ ప్రైవేటు ఉద్యోగి. అక్కడ వచ్చే జీతంతో జల్సాలు చేయడం, బెట్టింగ్‌లకు పాల్పడడం, రేసింగ్‌లు చేయడంతో దారితప్పాడు. దీంతో తన అవసరాలకు డబ్బు అవసరమై నకిలీ పోలీసు అధికారిగా అవతారం ఎత్తాడు. 2017లో ఒక హోటల్‌కు కార్ల్ గర్ల్‌ను రమ్మని పిలిచి ఆమెను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దండు కున్నందుకు మాదాపూర్‌లో ఇతనిపై కేసు నమోదయ్యింది. ఈ కేసులో ఇతగాడు అరెస్టయాడు.

కాగా తాజాగా మారియట్ హోటల్ కు ఒక యువకుడిని పోలీసు అధికారిగా చెబుతూ పిలిపించాడు. సదరు యువకుడికి సంబంధించిన నగ్న ఫోటోలు, మరో యువతితో వున్న అశ్లీల ఫోటోలను కుటుం బ సభ్యులకు పంపిస్తానని బెదిరించి మొదట మూడు లక్షల రూపాయలు, ఆ తరువాత రెండు లక్షల రూపాయలు, అనంతరం మరో ఐదు లక్షల రూపాయలు వసూలు చేశాడు. అయినా కూడా ఆ యువకుడిని నిందితుడు వదలకుడా పదేపదే బ్లాక్ మెయిల్ చేయసాగాడు. దీంతో ఆ యువకుడు నేరుగా గాంధీనగర్ పోలీసులను ఆ శ్రయించాడు. దీనిపై కేసు నమోదు కాగా ఈ విషయం తెలుసుకున్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం పక్కాగా వ్యవహరించి మారియట్ హోటల్ వద్ద నిందితుడు జాధవ్ సన్నీను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద మూడు లక్షల రూపాయల నగదుతోపాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం పట్టుబడింది. నింది తుడిని తదుపరి విచారణ నిమిత్తం గాంధీనగర్ పోలీసులకు అప్పగించారు.

15-6pg7exHMNWJQE.qxd:15-6pg7exHMNWJQE.qxd 01/01/01 7:52 AM Page 1



# ఉపాధికల్పన, ఉద్యోగ కొనసాగింపుపై సిఎం దృష్టికి తెస్తాం

## ప్రజావాణిలో అర్జీదారుల సమస్యలు విన్న చిన్నారెడ్డి, దివ్యదేవరాజ్

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 14, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు జంట నగరాలలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున ప్రజా భవన్‌కు తరలివచ్చి వారి దరఖాస్తులను ప్రజా వాణిలో అందజేసారు. ఈ సందర్భంగా తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలకు చెందిన అవుట్ సోర్సింగ్ (సెక్యూరిటీ గార్డు, హౌస్ కీపింగ్, కుకింగ్ స్టాఫ్, ఎలక్ట్రీషియన్) తరుపున పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ వారి వద్దకే వచ్చి వారి సమస్యను విన్నారు. ఈ సందర్భంగా డా. చిన్నారెడ్డి మాట్లాడుతూ మీకు ఎంప్లాయిమెంట్ ఇప్పించి మిమ్మల్నే కొనసాగించాలనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం జరిగేలా చూస్తామన్నారు. శుక్రవారం అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 702 దరఖాస్తులు నమోదయ్యాయి. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్యదేవరాజన్ ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**మాపై దుష్ప్రచారం తగదు: రాపోలు రామస్వామి-ఆర్‌ఎంపి**

నేను 45 సంవత్సరాలుగా ఆర్‌ఎంపీగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్నానని, ఇప్పటి వరకు తమపైన ప్రజల నుంచి ఎలాంటి తప్పుడు ఆరోపణలు రాలేదని. మేడ్చల్ జిల్లా మేడిపల్లి, పీర్జాదిగూడాకు చెందిన రాపోలు రామస్వామి అన్నారు. తమకు న్యాయం చేయాలని సిఎం, వైద్యమంత్రిని కోరుతూ శుక్రవారం ప్రజావాణిలో దరఖాస్తు అందించానన్నారు.

**ఆటో రెన్యువల్‌తో సర్వీస్‌ను కొనసాగించాలి: కొర్ర ఈశ్వర్‌లాల్**

145 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 1,600 గెస్ట్‌లెక్చరర్లుగా పనిచేస్తున్న తమను ఆటో రెన్యూవల్‌తో సర్వీస్‌ను కొనసాగించాలని, పీరియడ్ విధానాన్ని రద్దుచేసి 12 నెలలకు కన్సాలిడేటెడ్‌పే ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర ఈశ్వర్‌లాల్ డిమాండ్ చేసారు. శుక్రవారం ప్రజావాణిలో దరఖాస్తు అందించామన్నారు.

**హీమోఫీలియా కుటుంబసభ్యులకు దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి: ఎండి రియాజ్**

హీమో ఫీలియా బాధితులకు దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరుతూ 11 మంది హీమోఫీలియా కుటుంబసభ్యులు శుక్రవారం ప్రజావాణిలో దరఖాస్తులు అందించేందుకు వచ్చారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్‌కు చెందిన ఎండి రియాజ్.. తాను బీటెక్ చదువుతున్నానని, జన్యు పరమైన పుట్టుకతో వచ్చే హీమోఫీలియా వ్యాధితో బాధపడుతున్నానని, ఈ వ్యాధికి శాశ్విత మైన చికిత్స లేదన్నారు, తమకు దివ్యాంగ దృవీకరణ పత్రాలు జారీ చేయాలని వారు నోడల్ అధికారి దివ్యాదేవరాజన్‌ను కోరగా వికలాంగుల సర్టిఫికెట్ ఇచ్చేందుకు చిన్న టెక్నికల్ సమస్య వచ్చిందని, దాన్ని పరిష్కరించి సర్టిఫికెట్ అందించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు రియాజ్ తెలిపాడు.



శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజ్, చిన్నారెడ్డి

# 'వెబ్ ధ్రువీకరణ వ్యవస్థ'తో సమస్యలకు సత్వర పరిష్కారం

## కార్మిక ఉపాధికల్పన, ఫ్యాక్టరీస్, శిక్షణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్నివర్గాల వారికి కార్మిక శాఖ మరింత చేరువ అయ్యేందుకు 'ధ్రువీకరణ వ్యవస్థ' మరింత దోహదం చేస్తుందని రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన, ఫ్యాక్టరీస్, శిక్షణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కారమవడంతో పాటు సమయం కూడా తగ్గుతుందన్నారు. శుక్రవారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, అదనపు కమిషనర్ ఇ.గంగాధర్‌లతో కలిసి వెబ్‌వెరిఫికేషన్ సిస్టమ్ ప్రారంభోత్సవాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన, ఫ్యాక్టరీస్, శిక్షణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని, చిత్రంలో కమిషనర్ కృష్ణ ఆదిత్య, అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్ తదితరులు

ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆన్‌లైన్ ద్వారా ఒక్క క్లిక్ ద్వారా ధ్రువీకరించడం, అనుమతించడం పూర్తవుతుందన్నారు. ప్రత్యేకించి జనన, మరణాలకు సంబంధించిన క్లయిమ్ లను కూడా పరిష్కరించుకోవచ్చన్నారు. వెబ్ ధ్రువీకరణ వ్యవస్థ ద్వారా నకిలీ పత్రాలను అరికట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆ శాఖ జంటనగరాల సంయుక్త కమిషనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా జాయింట్ కమిషనర్ చతుర్వేది, డిప్యూటీ కమిషనర్‌లు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, నీలమ్మ, ఏసిఎల్ పవన్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అధికారం చేపట్టి ఆర్నెల్లయినా హామీల ఊసెత్తని సర్కార్

**ఎపిలో పించన్ల పెంపు హామీపై ఆమోదం తెలిపిన కొత్త ప్రభుత్వం**

**పాఠ్యపుస్తకాల్లో తప్పులు, ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం**

**పార్టీ కొత్త అధ్యక్షుడి నియామకం అధిష్ఠానం పరిధిలోని అంశం**

**బిజెపి శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**హైదరాబాద్,నజూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఊసెత్తడం లేదని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ హామీల అమలుకు డిసెంబరు 9 అని ఆ తరువాత వంద రోజుల సమయం కావాలని అడిగారు, ఇప్పుడు వంద రోజులు పోయాయి, ఆరు నెలలు దాటిపోయాయి, అయినా హామీల అమలు హామిగానే మిగిలిపోతున్నాయని, అమలుకు నోచుకోవడం లేదన్నారు. వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర వారికి ఇచ్చిన పెన్షన్ పెంపు హామిని కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేయలేకపోయిందన్నారు. పక్క రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఆర్థిక సమస్యలు, అప్పులున్నప్పటికీ ఇచ్చిన ఫించన్ హామిని అమలుకు తొలి సంతకం చేసి ముందుడుగు వేసిందని, వాళ్లను చూసి అయినా రేవంత్ ప్రభుత్వం ఫెన్షన్ హామిని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వంలోకి వచ్చినప్పటి నుంచి కలుపుకుని పెరిగిన పెన్షన్‌ను ఆరు నెలలు కలిపి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయం అన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ ఖజానాపై భారంపడుతోందని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 12న విద్యార్థులకు పంపిణీ చేసిన ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు తెలుగు వాడకంలో ముందుమాటలో గత ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి పేర్లు ఉండడంతో దాదాపు 20 లక్షల పుస్తకాలకు ప్రభుత్వం వాపస్ తీసుకోవడం సరికాదన్నారు. అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు రీ ప్రింట్ కోసం సర్కార్ ఖజానాపై భారత వేయొద్దన్నారు. పక్కా రాష్ట్రంలో ఏపి సర్కారు గత ముఖ్యమంత్రి ఫోటోను ఉన్న పుస్తకాలనే పంపిణీ చేసిందని గుర్తు చేశారు. అంతేకాదు ఆ పుస్తకాల్లో ముందుమాటలో జాతీయ గీతం, ప్రతిజ్ఞ ఉన్న పేజీలను చింపడం అంటే దేశాన్ని, రాజ్యాంగాన్ని అవమానపరచచమే అన్నారు. ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో ఆవలు ధర్నా చేసినప్పుడు ఇచ్చిన హామీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఇచ్చిన ఉద్యోగ భరోసాను మరిచిపోద్దన్నారు. పెరుగుతుతున్న ధరలకు అనుగుణంగా ఆశావర్కర్లకు ఇస్తున్న పారితోషికాలను 18వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపినే అన్నారు. కొత్త రాష్ట్ర అధ్యక్షుడి నియామకం అధిష్ఠానం పరిధిలోని అంశం అన్నారు. ఎవరికి అవకాశం ఇచ్చినా కలిసి కట్టుగా పనిచేసి తెలంగాణలో బిజెపి అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఆ అవినీతి అక్రమాలపై దర్యాప్తు సంస్థలు విచారణ సంస్థలు తదుపరి తాము చేస్తాయన్నారు.

## ప్రముఖ రచయిత నండూరి పార్థసారథి కన్నుమూత

**హైదరాబాద్,నజూన్ 14, ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్టు, ప్రముఖ సాహితీవేత్త నండూరి పార్థసారథి(85) కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆయన 1939లో కృష్ణ జిల్లా ఆరుగొలను గ్రామంలో జన్మించారు. ఆయనకు భార్య సువర్చలాదేవి, కుమారుడు మధుసారథి ఉన్నారు. 'నంపాసా'గా ప్రసిద్ధులైన పార్థసారథి ఆంధ్రప్రభ దినపత్రికలో సుదీర్ఘకాలం పనిచేశారు.

ఆయన సంగీతం, సాహిత్యం, నృత్యం, సినిమా, నాటకం వంటి విషయాలపై వ్యాసాలు, సమీక్షలు రాశారు. ఆయన రాసిన పుస్తకాలలో 'శిఖరాలు-సరిహద్దులు, సాహిత్య హింసావలోకనం, కార్టూనాఖ్యానము, అనగనగా ఓ కథ, రాంబాబు డైరీ, అయోమయ రాజ్యం, పిబరే హ్యూమరసం, శ్రీకృష్ణ కథామృతం, స్వరార్ణవం' వంటి పుస్తకాలను రచించారు. సీనియర్ జర్నలిస్టుగా, నవలా రచయితగా, సంగీత, సాహిత్య విమర్శకుడిగా ఆయన అందించిన సేవలను పలువురు సాహితీవేత్తలు గుర్తుచేసుకుంటూ ఆయనకు నివాళులర్పించారు. శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో పార్థసారథి అంత్యక్రియలు నిర్వహించారు.

# ఆర్టీసి బస్సు కిందపడి విద్యార్థిని మృతి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 14, ప్రభాతవార్త:** అక్క కోసం కదులుతున్న బస్సు దిగిన చెల్లెలు ప్రమాదవశాత్తు అదే బస్సు చక్రాల కింద నలిగి మృత్యువాత పడిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మసీరా మెహ్రీన్(16) యూసుఫ్‌గూడలోని మాస్టర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ (సియిసి)ప్రథమ సంవత్సరం చదువుతుంది. అదే కళాశాలలో ఆమె సోదరి జవేరియా మెహెక్ కూడా ద్వితీయ సంవత్సరం చదువుతుంది. మధ్యాహ్నం కళాశాల అయి పోగానే అక్కచెల్లెళ్లు ఇంటికి వెళ్ళేందుకు యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ వద్ద ఉన్నారు. సికింద్రాబాద్ నుంచి బోరబండ వెళుతున్న (ఎపి29జెడ్3505) బస్సు రాగానే రద్దీ ఎక్కు వగా ఉండటంతో ముందుగా మెహ్రీన్ బస్సు ఎక్కింది. పుట్‌బోర్డు వరకు ప్రయాణికులు ఎక్కువగా ఉండటంతో మెహెక్ వెనుక డోర్‌గుండా ఎక్కడానికి ప్రయత్నించింది. అయితే అనేక మంది విద్యార్థులు పుట్‌బోర్డ్ పట్టుకుని వేలాడుతుండటంతో ఆమె ఎక్కలేక నిలబడి పోయింది. అప్పటికే బస్సు బయలుదేరింది. ముందుగా బస్సు ఎక్కి మెహ్రీన్ తన అక్క మెహక్ మాత్రం కిందనే ఉండటంతో కదులుతున్న బస్సులో నుంచి కిందకు దిగడానికి ప్రయత్నించింది. దానితో ఆమె ప్రమాదవశాత్తు బస్సుకింద పడింది. సమీపం నుంచి కేకలు వేస్తున్న తన అక్కకళ్ళ ఎదుటనే చెల్లెలు బస్సు చక్రాల కిందపడి నలిగి మృత్యువాత పడింది. ఈ దృష్యాలను ప్రత్యక్షంగా చూసిన స్థానికులు సైతం విలవిలలాడి పోయారు. చెల్లెళ్ళు కళ్ళముందే మృత్యువాత పడటంతో మెహెక్ కన్నీరు మున్నీరుగా విలపించింది. కాగా మెహ్రీన్ తల్లి ఆరీఫా సుల్తానా గృహిణి కాగా తండ్రి మహ్మద్ సలీముద్దీన్ ప్రవేటు సంస్థలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. బోరబండ సమీపంలోని అల్లాపూర్ సబ్దార్ నగర్‌కు చెందిన సలీముద్దీన్‌కు నలుగురు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. ఇటీవల బోరబండలోని రోజ్‌ల్యాండ్ హైస్కూల్ పదవతరగతి పూర్తిచేసుకున్న మెహరీన్ వారం క్రిందట యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు సమీపంలోని మాస్టర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరింది. కాలేజ్‌కు వెళ్ళిన అక్కాచెల్లెళ్ళు వారం రోజులుగా ఆనందంగా ఇంటికి వచ్చేవారని ఈరోజు కూడా అలాగే వస్తారని ఎదురు చూసిన తల్లిదండ్రులకు ఒక కుమార్తె మృతి చెందిన వార్త తెలుసుకుని తల్లడిల్లిపోయారు. మధురానగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మసీరా మెహరీన్(ఫైల్)

# రూ. 70 వేల కోట్లతో మూసీ నది ప్రక్షాళన



హైటెక్స్‌లో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ వేడుకలను ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

## వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళన ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి

**దేశవిదేశాల నుంచి 700 మంది ప్రతినిధులు హాజరు**

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జూన్ 14, ప్రభాత వార్త:** థేమ్స్ తరహాలో మూసి నదిని ప్రకాళన చేస్తామని, ఆత్మీయ వేడుకలకు తెలంగాణ గమ్యస్థానమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనాన్ని హెటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఆయన ప్రారంభించారు. తెలంగాణ టూరిజం, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ 3వ ఎడిషన్, 3వ టీసీఈఐ, ఎస్ఈడబ్ల్యూపీసీగ్లోబల్ -2024 బియాండ్ ఇమాజినేషన్, 7వ టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు రేపు కూడా జరుగనున్నాయి. ఈ మెగా ఈవెంట్స్‌లో దేశ, విదేశాల నుంచి 700 మంది ప్రతినిధులు హజరయ్యారు. లోకల్ ఎకానమీకి ఊతమివ్వడానికి వెడ్ ఇన్ ఇండియా, వెడ్ ఇన్ తెలంగాణను ప్రోత్సహించటమే ఈవెంట్ లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణలో మీ పెళ్లి కలను సాకారం చేసుకోవడటానికి కావాల్సినవన్నీ అందిస్తుందని తెలిపారు. వివిధ బడ్జెట్‌లకు అనుగుణంగా విభిన్న ఎంపికలను టీసీఈఐ అందిస్తుందన్నారు. సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ మూడో ఎడిషన్‌కు ఆతిథ్యం ఇవ్వడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమన్నారు, భారతదేశంలో వెడ్డింగ్‌పై 20లక్షల నుంచి కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నారన్నారు. సముద్ర తీరాల కారణంగా గోవాకు అగ్రస్థానం ఉందన్నారు. తెలంగాణకు సముద్ర తీరం లేనప్పటికీ అలాంటి సామర్థ్యం ఉందన్నారు. తెలంగాణలో అతిపెద్ద నది, నీటి వనరులు ఉన్నాయన్నారు. శ్రీశైలం నుంచి సోమశిల, నాగార్జున సాగర్ వరకు వృక్షజాలం, జంతులాలంతో నల్లమల అడవుతలో కూడిన కృష్ణానది 160 కిటోమీటర్ల విస్తీర్ణం ఉందన్నారు. భారతదేశంలో సంవత్సరానికి కోటి వివాహాలు జరుగుతున్నాయన్నారు. యూఎస్ఐలో 70 బిలియన్ల డాలర్ల మార్కెట్ పరిమాణంతో పోలిస్తే భారతీయ వివాహ మార్కెట్ విలువ 50మిలియన్ల డాలర్లుగా అంచనా వేయబడిందన్నారు. తెలంగాణ గొప్ప సంస్కృతి, చారిత్రక వైభవం, ప్రకృతి సౌందర్యంతో సరికొత్త రాష్ట్రం అన్నారు. ఈ రాష్ట్రం ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు అన్వేషించటానికి వేచి ఉన్న ఒక నిధి అన్నారు. తెలంగాణలోని మూసి నదిని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో 70వేల కోట్లతో అభివృద్ధి చేయనునా న్నమన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ డైరెక్టర్ కే. నిఖిల, టీసీఈఐ అధ్యక్షులు ఆళ్ల బలరాంబాబు, జనరల్ సెక్రటరీ రవిబురా, బిజినెస్ హెడ్ టీజీ శ్రీకాంత్, సాయి శ్రవణ్ మాదిరాజు, కన్వీనర్ ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ రామ్‌కే ముప్పన, హరీశ్‌రెడ్డి, కుమార్ రాజా, సౌరభ్ సురేఖ, సుదాకర్, సూరత్ సింగ్ మాల్హోత్రా, ప్రతాప్ జడేజా, తౌఫిక్ మహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలల వార్షిక పరీక్షలు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 14, ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల/ కళాశాలల్లో వివిధ కోర్సులు చదివిన రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులకు సిద్ధాంతం, ప్రాయోగికం వార్షిక పరీక్షలను 2024 జూలై 4 నుండి 17 వరకు నిర్వహించడం జరుగుతుందని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. సర్టిఫికెట్ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు జూలై 4న, డిప్లొమా విద్యార్థులకు జూలై 5, 6 తేదీల్లో థియరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు, అన్ని కోర్సుల విద్యార్థులకు ప్రాయోగిక పరీక్షలను జూలై 7వ తేదీ నుండి ప్రారంభించి 17వ తేదీ వరకు ముగించనున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివ రాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తెలుగు యూనివర్సిటీ. ఎసి.ఇన్ చూడవచ్చునని ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు.

## సీజ్ చేసిన 5,000 కిలోల మాదకద్రవ్యాలు ధ్వంసం

**పోలీసుల ఆధ్వర్యంలో నిప్పుల కొలిమిలో పడేసిన సిబ్బంది**



పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌ను నిప్పుల కొలిమిలో వేస్తున్న డిస్పోజల్ కమిటీ సిబ్బంది

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** యువత ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే మాదకద్రవ్యాలను నామరూపాలు లేకుండా చేసే క్రమంలో, వేరు వేరు కేసుల్లో జప్తు చేసిన భారీ మొత్తంలో ఉన్న గంజాయి వంటి మత్తు పదార్థాలను జన సంచారానికి దూరంలో ద్వంసం చేసినట్లు సైబరాబాద్ పోలీసులు తెలిపారు. డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డిలోని ఎద్దుల పల్లి ప్రాంతంలో జీజే మల్టీక్లేవ్ సంస్థ గొడౌన్‌లో శుక్రవారం 5006.934 కిలోల మత్తు పదార్థాలను నిప్పుల కొలిమిలో వేసి ద్వంసం చేశారు. గత మూడేళ్ళుగా సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని 30 పోలీస్ స్టేషన్లలో నమోదయిన వందకు పైగా డ్రగ్స్ కేసుల్లో ఈ మత్తు పదార్థాలు పట్టుబడ్డాయని తెలిపారు. అందులో గంజాయి, లిక్విడ్ ఓపియం, జెల్ గంజాయి, చాక్లెట్ వీడ్, హాషిష్ ఆయిల్, కొకైన్, చరాస్, మెఫెడ్రోన్, ఎస్టసీ మాత్రలతో పాటు పొడురు, లైసర్జిక్ సిడ్ డైథైల మేట్(ఎల్.ఎస్.డీ డ్రగ్), హెరా యిన్, మెటాఫెటామైన్ తదితర డ్రగ్స్ ఉన్నట్లు వెల్లడించారు.

# రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేరు

**బడిబాట మొదలైనా బడికి మంత్రి లేరు**

**బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ**

**హైదరాబాద్,నజూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యాశాఖ మంత్రి లేదరని బిజెపి అధికార ప్రతినిది రాణిరుద్రమ ఎద్దేవా చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బడిబాట మొదలైనా, బడికి మంత్రికి లేరు అన్నారు. మద్యానికి మంత్రి ఉన్నాడు, కానీ విద్యకు మంత్రి వద్దా? అంటూ ప్రశ్నించారు. విద్య సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. పుస్తకాలపైన పాత ముఖ్యమంత్రి, పాత విద్యాశాఖ మంత్రి పేర్లు ఉన్నాయన్నారు. విద్యార్థులు చూసి చెప్పే వరకు ఇవి బయటకు రాని పరిస్థితి నెలకొందన్నారు. పర్యవేక్షణ పూర్తిగా నిర్వీర్యం అయిందనదనికి ఇంతకంటే ఏం నిదర్శనం అన్నారు. విద్యాశాఖకు ఒక్క దిక్కు దివానా లేని శాఖ లెక్క మారిందన్నారు. విద్యాశాఖ మంత్రి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే మద్యం శాఖకు మంత్రి పెట్టారన్నారు. విద్యాశాఖకు మాత్రం మంత్రిని నియమించలే దన్నారు. ప్రతి జిల్లాకు డిఈఓ ఉండాలి, కానీ 26 జిల్లాలకు డిఈఓలు లేరు అన్నారు. 62 డిప్యూటీ ఈఓ పోస్టులకు ఒక్కరు కూడా డ్యూటీలో లేరు అన్నారు. 617 మండలాలకు ఎంఈఓలు ఉండాలి, కేవలం 17 మంది మాత్రమే ఉన్నారన్నారు. 598 మండలాలకు ఎంఈఓలు లేరు అన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు కడిగేందుకు స్కావెంజరున లేక దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 22వేల టీచరు పోస్టులు ఖాళీగా ఉంటే నోటిఫికేషన్ ఇచ్చింది 11వేలు మాత్రమే అన్నారు. కాంగ్రెస్‌లో గొడవులు ఉంటే పేదలు ఎందుకు ఇబ్బంది పడాలన్నారు. కాంగ్రెస్‌లో విద్యాశాఖ నిర్వహించే అర్హులు ఎవరూ లేరా అంటూ ప్రశ్నించారు. విద్యాశాఖను పర్యవేక్షణ చేసే టైం సిఎం రేవంత్‌రెడ్డి వద్ద లేకపోతే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సర్వశిక్ష అభియాన్ నిధులు పూర్తిగా వాడాలన్నారు.

# ఆరేళ్ల బాలికపై అత్యాచారం.. హత్య

**కాట్నపల్లి రైస్ మిల్లులో అర్ధరాత్రి ఘటన**

**రాజీవ్ రహదారిపై బంధువుల ధర్నా**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో మమత రైస్ మిల్లులో మైనర్ బాలికపై గురువారం అర్ధరాత్రి అత్యాచారం, అనంతరం హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... పాప సహస్ర తల్లిదండ్రుల కథనం ప్రకారం మమత మిల్లులో పని చేసే ఆసిఫాబాద్ జిల్లా దహేగాంకు చెందిన సాహితి మహేష్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద పాప సహస్ర (6), మరో చిన్నారి 8 నెలల పాప కలదు. భార్యాభర్తలిద్దరూ మమతా మిల్లులో కూలీలుగా పని చేస్తూ మిల్లులోనే నివాసం ఉంటున్నారు. రోజు మాదిరిగానే రైస్ మిల్ ఆరు బయట తల్లితోపాటు పక్కనే కూతురు సహస్ర నిద్రిస్తుంది. రాత్రి సమయంలో పక్కనే మహితా మిల్లులో పని చేసే బీహార్‌కు చెందిన వినోద్ కార్మికుడు మద్యం మత్తులో మమతా మిల్లులోకి చొరబడి నిద్రిస్తున్న పాపను తన భుజాలపైన ఎత్తుకెళ్లి మిల్లు పక్కనే పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి, అనంతరం పాప గొంతు నులిమి హత్య చేశాడు. ఈ దృశ్యాలు సిసి టీవిలో రికార్డు అయ్యాయి. అర్ధరాత్రి పాప తల్లి లేచి చూసే సరికి బాలిక కనవడకపోవడంతో విషయాన్ని తోటి కార్మికులకు తెలిపి 100 కాల్‌కు సమాచారం అందించారు. అర్ధరాత్రి ఎసిపి కృష్ణ, సిఐ సుబ్బా రాయుడు, ఎస్ఐ శ్రావణ్ కుమార్‌లు రైస్ మిల్‌కు చేరుకొని సిసి ఫుటేజ్ పరిశీలించిన అనంతరం మిల్లులో గాలింపు చర్యలు చేపట్టగా మిల్లు సమీపంలో గల పొదల్లో బాలిక మృతదేహం లభ్యమయింది. నిందితుడిని రాత్రి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అనంతరం బాలిక మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**నిందితుడిని కఠినంగా శిక్షించాలి: మహిళా సంఘాల డిమాండ్**

పసిపాపను అతికిరాతకంగా అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితున్ని తమకు అప్పగిం చాలని మహిళా సంఘాలు, పాప బంధువులు, పలు కార్మిక సంఘాల నాయకులు రాజీవ్ రహదారిపై గంటసేపు ధర్నా చేయగా, పెద్ద ఎత్తున రహదారిపై వాహనాలు నిలిచి పోయాయి. పాప కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేశారు.



రోదిస్తున్న బాలిక తల్లిదండ్రులు సాహితి మహేష్

15-5pg10.qxd:15-5pg10.qxd 01/01/01 7:04 AM Page 1



# ఐపిఎల్ వాల్యూ రూ.1.3 లక్షల కోట్లు




## రూ.1,930 కోట్లతో చెన్నై సూపర్ కింగ్స్ టాప్
## దారుణంగా ముంబై ఇండియన్స్ విలువ
## టాప్ 10 ఫ్రాంఛైజీల వాల్యూ ప్రకటించిన ఐపిఎల్

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ప్రతీ సీజన్‌కు తన బ్రాండ్ వ్యాల్యూను పెంచుకుంటూ పోతోంది. ఇందులో భాగంగా తాజాగా 1.3 లక్షల కోట్ల రూపాయలు ఐపీఎల్ వ్యాల్యూ పెరిగింది. ఐపిఎల్ బ్రాండ్ విలువ గత ఏడాది కంటే 6.3శాతం (రూ.28,000 కోట్లు) పెరిగింది. గత ఏడాది జరిగిన ఐపిఎల్ మెగా టోర్నీ-2023 విలువ 3.2 బిలియన్ డాలర్లు ఉండగా, ఈ ఏడాది 3.4 బిలియన్ డాలర్లకు చేరింది. వ్యాపార పరంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ వ్యాల్యూ 6.5 శాతం పెరిగి 1.3 లక్షల కోట్ల రూపాయలు (16.4 బిలియన్) డాలర్లు చేరింది. ఇక బ్రాండ్ వ్యాల్యూలో అన్నింటి కంటే చెన్నై సూపర్ కింగ్స్ టాప్ పొజిషన్‌లో ఉండగా, ముంబై ఇండియన్స్ దారుణంగా పడిపోయింది. ఈ మేరకు వీటికి సంబంధించి ఐపిఎల్ ఫ్రాంఛైజీల వ్యాల్యూను ప్రకటించింది. ఫ్రాంఛైజీల విషయానికి వస్తే ఐపిఎల్ హిస్టరీలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్స్‌గా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్‌ను పేర్కొంటారు. అయితే ఇటీవల జరిగిన ఐపీఎల్ 17వ సీజన్‌లో ఈ రెండు టీములూ నిరాశ పరిచాయి. చెన్నై జట్టు తృటిలో ప్లే ఆఫ్స్ అవకాశాన్ని చేజార్చుకోగా, ముంబై టోర్నీ నుండి మొట్ట మొదట ఎలిమినేట్ అయిన జట్టుగా నిలిచింది. ప్రస్తుత ఐపీఎల్ వ్యాల్యూలో చెన్నై జట్టు గత ఏడాది కంటే 9శాతం వృద్ధి రేటు సాధించింది. 231 మిలియన్ డాలర్లు (రూ.1,930 కోట్లు)తో అత్యధిక బ్రాండ్ వ్యాల్యూ ఉన్న జట్టుగా నిలిచింది. అలాగే ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ సీజన్ సెకండన స్టేజ్‌లో వరుస విజయాలతో ప్లే ఆఫ్స్‌లో అడుగు పెట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కూడా తన బ్రాండ్ వ్యాల్యూని తగ్గకుండా కాపాడుకుంది. దీంతో 227 మిలియన్ డాలర్లు (రూ.1,896.58 కోట్లు)తో రెండో స్థానంలో ఉంది. ఇక 2024 విజేత కోల్‌కతా నైట్ రైడర్స్ బ్రాండ్ వ్యాల్యూ ఏకంగా 19.30 శాతం పెరుగుదల నమోదైంది. 216 మిలియన్ డాలర్ల (రూ.1,804.71 కోట్లు)తో కోల్‌కతా మూడో స్థానంలో నిలిచింది. ఐపిఎల్ 2024 సీజన్‌కు ముందు అత్యధిక బ్రాండ్ వ్యాల్యూ కలిగి ఉన్న ముంబై ఇండియన్స్ ఇప్పుడు దారుణంగా పడిపోయింది.

ఇటీవల జరిగిన ఐపీఎల్ సీజన్‌లో ఏకంగా టోర్నీ నుండి ఎలిమినేట్ అయిన ఫస్ట్ టీమ్‌గా నిలిచింది. ఈ సీజనులో 14 మ్యాచ్‌ల్లో కేవలం 4 మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో లాస్ట్ పొజిషన్‌లో నిలవడంతో దాని బ్రాండ్ వ్యాల్యూ పడిపోయింది. దీంతో పాటు, రోహిత్ శర్మను కెప్టెన్ నుండి తొలగించి హార్దిక్ పాండ్యను నియమించడం కూడా ప్రభావం చూపింది. ఇటువంటి కారణాలతో ముంబై 204 మిలియన్ డాలర్లు (రూ.1,704.42 కోట్లు)తో ఏకంగా నాలుగో స్థానానికి పడిపోయింది. కాగా మిగిలిన ఫ్రాంఛైజీల వ్యాల్యూ చూస్తే ఇటీవల ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించి, ప్లే ఆఫ్స్‌లో విఫలమైన రాజస్థాన్ రాయల్స్ బ్రాండ్ వ్యాల్యూ 133 మిలియన్ డాలర్లు (రూ.1,111.22 కోట్లు)తో 5వ స్థానంలోను, ఫైనల్లో ఓడిపోయిన సన్ రైజర్స్ హైదరాబాద్ వ్యాల్యూ 132 మిలియన్ డాలర్లు (రూ.1,102.88 కోట్లు)తో 6వ స్థానంలో, ఢిల్లీ క్యాపిటల్స్ 131మిలియన్ డాలర్లు (రూ.1,094.52 కోట్లు)తో 7వ స్థానంలోను, గుజరాత్ టైటాన్స్ 124 మిలియన్ డాలర్లు (రూ.1,036 కోట్లు)తో 8వ స్థానంలో, పంజాబ్ కింగ్స్ 101 మిలియన్ డాలర్లు (రూ.843.86 కోట్లు)తో 9వ స్థానంలో ఉన్నాయి. చివరిలో బ్రాండ్ వ్యాల్యూ పరంగా లక్నో సూపర్ జెయింట్స్ 91 మిలియన్ డాలర్లు (రూ.760.30 కోట్లు)తో లాస్ట్ స్థానంలో ఉంది.



# వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ అతి పెద్ద విజయం
## 47 పరుగులకే కుప్పకూలిన ఒమన్

**న్యూ ఢిల్లీ:** టి20 ప్రపంచ కప్ గ్రూప్ దశలో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఒమన్‌ను చిత్తుచేసి సూపర్-8 ఆశలను సజీవం చేసుకుంది. వెస్టిండీస్‌లోని ఆంటీగ్వా వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బౌలింగ్ చేసింది. బౌలర్లు అదిల్ రషీద్ (4/11), జోఫ్రా అర్చర్ 3/12), మార్క్ వుడ్ (3/12) చెలరేగడంతో ఒమన్ 47 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ బౌలర్ల దెబ్బకు 13.2వ ఓవర్‌లోనే ఆలౌట్ అయింది. స్వల్ప టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి కేవలం 19 బంతుల్లోనే పని పూర్తి చేసింది. ఇంగ్లండ్ ఓపెనర్లు ఫిలిఫ్ సాల్ట్ తొలి రెండు బంతుల్ని సిక్సర్లుగా మలిచి ఆ తర్వాత మూడో బంతికే ఔటయ్యాడు. దీంతో 3 బంతుల్లోన 12 పరుగులు మాత్రమే చేశాడు. కెప్టెన్ జోస్ బట్లర్ 8 బంతుల్లో 24 పరుగులతో నాటౌట్‌గాను, జానీ బెయిర్ స్టో 2 బంతుల్లో 8 పరుగులతో నాటౌట్‌గా దంచికొట్టారు. ఇక వన్‌డౌన్ బ్యాటర్ విల్ జాక్స్ 7 బంతుల్లో 5 పరుగులతో పర్వాలేదనిపించగా, కేవలం 3.1 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ 50 పరుగులు చేసింది. 8 వికెట్ల తేడాతో ఒమన్‌ను చిత్తుగా ఓడించింది. 101 బంతులు మిగిలి ఉండగానే, టార్గెట్ ఛేదించి మెన్స్ టీ 20 ప్రపంచ కప్ చరిత్రలో అతి పెద్ద విజయం నమోదుచేసింది.

# టి20 సూపర్ 8కు అఫ్ఘాన్
## వరల్డ్ కప్ టోర్నీ నుండి న్యూజిలాండ్ ఔట్

**న్యూ ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024లో అంచనాలకు మించి అఫ్ఘాన్ రాణిస్తోంది. అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. పపువా న్యూగినియాతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో 15.1 ఓవర్లలో 6 పరుగుల తేడాతో గెలుపొందిన అఫ్ఘాన్ సూపర్ 8కు అర్హత సాధించింది. ట్రినిడాడ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిసిన అఫ్ఘాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అఫ్ఘాన్ బౌలర్ ఫజల్‌హక్ ఫారూకీ అద్భుతమైన బౌలింగ్‌తో పపువా బ్యాటర్లు ముప్పుతిప్పలు పెట్టారు. గుల్బదిన్ నయిబ్ 49 పరుగులు స్కోరు చేసి ఆఫ్న్ విక్టరీలో కీలక పాత్ర పోషించాడు. ఫజల్‌హక్ ఫరూకీ 3/16, నవీన్ ఉల్ హక్ 2/4, నూర్ అహ్మద్ 1/14తో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, వికెట్లు కూడా తీసి సత్తా చాటారు. పపువా న్యూగినియా జట్టులో ఒక్క కిప్లిన్ దొర్గా ఒక్కడే 32 బంతుల్లో 26 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేశాడు. మిగిలిన వారంతా పేలవ ప్రదర్శనతో ఘోరంగా వైఫల్యం చెందారు. టోనీ యూరా 18 బంతుల్లో 11 పరుగులు, అషీద్ వాల 2 బంతుల్లో 3 పరుగులు, హిరీహిరీ కేవలం ఒకే ఒక్క పరుగు, చాడ్ సోపర్ 9 పరుగులు, అలీ నా13 పరుగులు, జాన్ కర్కో నాటౌట్‌గా 4 పరుగులు, సీమె కామే 2 పరుగులు చేయగలిగారు. ఈ క్రమంలో 19.5 ఓవర్లలో స్వల్పంగా 95 పరుగులు చేసిన పపువా న్యూగినియా జట్టు ఆలౌట్ అయింది. అయితే లక్ష్య ఛేదనకు దిగిన అఫ్ఘాన్ ముందు అత తేలికగా తలవంచ లేదు. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ డకౌట్ కాగా, మరో ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ 7 బంతుల్లో 11 పరుగులకే వెనుదిరిగాడు. దీంతో వన్‌డౌన్ బ్యాటర్ గులాబిదిన్ నయిబ్ 39 బంతుల్లో 49 పరుగలతో నాటౌట్‌గా అద్భుతంగా రాణించి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. మిగిలిన వాళ్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ 18 బంతుల్లో 13 పరుగులు, మహ్మద్ నబీ 23 బంతుల్లో 16 పరుగులతో నాటౌట్‌గా ఆచితూచి ఆడారు. ఫలితంగా 15.1 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి 101 పరుగులు చేసిన అఫ్గన్ జయభేరి మోగించింది.



# ప్రపంచ ఛాంపియన్‌గా యువ చెస్ తార దివ్య

**న్యూ ఢిల్లీ:** ఆద్యంతం ఆధిపత్యం చలాయించిన భారత్ యువ చెస్ తార దివ్య దేశ్‌ముఖ్ తన కెరీర్‌లో గొప్ప ఘనత సాధించింది. ప్రపంచ జూనియర్ మహిళల అండర్-20 విభాగం చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా అవతరించింది. ఈ టోర్నీలో నిర్ణీత 11 రౌండ్ల తర్వాత ఈ 18 ఏళ్ల దివ్య 10 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. చివరిదైన 11వ రౌండ్‌లో దివ్య 57 ఎత్తుల్లో బల్గేరియాకు చెందిన క్రస్తివాబెలోస్లావాపై విజయం సాధించింది. నాగపూర్‌కు చెందిన దివ్య ఈ టోర్నీలో తొమ్మిది గేముల్లో నెగ్గి, రెండు గేమ్‌లను డ్రా చేసుకుని అజేయంగా నిలిచింది.

# నేటి నుండి యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ

**• 24 జట్లు, 6 గ్రూపులతో 51 మ్యాచ్‌లు • జర్మనీ-స్కాట్లాండ్ మధ్య తొలి మ్యాచ్**

**న్యూ ఢిల్లీ:** ప్రస్తుతం ఐసిసి టి20 వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతుండగా, మరోవైపు క్రీడా ప్రపంచాన్ని ఉర్రూతలూగించే మరో మెగా ఫుట్‌బాల్ టోర్నీ సిద్ధమైంది. నాలుగేళ్లకు ఒకసారి జరిగే 17వ ఫుట్‌బాల్ యూరో కప్-2024 పోటీలకు జర్మనీ ఆతిథ్యం ఇస్తోంది. ఈ నెల 15వ తేదీ తెల్లవారు జాము నుండి జూలై 14వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ మెగా ఫుట్‌బాల్ టోర్నీ భారత్ కాలమాన ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12.30 గంటలకు అంటే 15వ తేదీ తెల్లవారు జామున ఆరంభం కానున్నాయి. ఫిఫా ప్రపంచ కప్ తర్వాత జరిగే అతి పెద్ద టోర్నీ ఇదే కావడం విశేషం. యూరప్ విజేతగా నిలిచి తమను తాము నిరూపించుకోవాలని మొత్తం 24 జట్లు 6 గ్రూపులుగా విడిపోయి ఈ దశలో తలపడనున్నాయి. ఈ పోటీలో భాగంగా తొలి మ్యాచ్ గ్రూప్ ఏ జట్లు అయిన ఆతిధ్యజర్మనీ, స్కాట్లాండ్‌ల



మధ్య జరుగుతుంది. ఈ మెగా యూరో కప్ ఫుట్ బాల్ పోటీలకు సంబంధించి 10 నగరాల్లో మొత్తం 51 మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. 6 గ్రూపులో ప్రతీ గ్రూప్ నుండి ఒక్కో జట్టు ఇతర దేశాల జట్లతో ఒక్కో మ్యాచ్ చొప్పున ఆడాల్సి ఉంటుంది. గ్రూప్ దశ పూర్తయ్యే సరికి టాప్ 2 జట్లన్నీ కలిపి 12 జట్లు, వాటితో పాటు 6 గ్రూపుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన 3వ స్థానంలో నిలిచిన 4 జట్లను కలిపి రౌండ్ 16కు చేరుకుంటాయి. అక్కడ క్వార్టర్స్ నిర్వహించి సెమీస్ ఆ తర్వాత ఫైనల్స్‌లో విజేతను నిర్ణయిస్తారు. గ్రూప్ ఏలో జర్మనీ, స్కాట్లాండ్, హంగేరీ, స్విట్జర్లాండ్, గ్రూప్ బిలో స్పెయిన్, క్రోయేషియా, ఇటలీ, అల్బేనియా, గ్రూప్ సీలో స్లోవేనియా, డెన్మార్క్, సెర్బియా, ఇంగ్లాండ్, గ్రూప్ డీలో పోలాండ్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, గ్రూప్ ఈ లో బెల్జియం, స్లొవేకియా, రొమేనియా, ఉక్రెయిన్, గ్రూప్ ఎఫ్‌లో తుర్కియే, జార్జియా, పోర్చుగల్, చెక్ రిపబ్లిక్ ఉన్నాయి. కాగా తొలిసారి రష్యా లేకుండా ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంతర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. చివరి సారిగా ఈ టోర్నీని 2021లో నిర్వహించారు. 2020లో జరగాల్సిన ఈ యూరో ఫుట్‌బాట్ టోర్నీ కరోనా కరాణంగా సంవత్సరం ఆలస్యంగా జరిగింది.

# భారత్ జిడిపి వృద్ధి 8శాతం: సిఐఐ

**ముంబై, జూన్ 14:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రుతుపవనాలు ఆశాజనకంగా ఉండడం వల్ల వ్యవసాయ రంగం మెరుగైన పనితీరు కనబరుస్తుందని, ప్రైవేట్ పెట్టుబడులు కూడా సానుకూలంగా ఉండడంతో 2024-25లో భారతదేశ జిడిపి వృద్ధి 8శాతంగా నమోదవుతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) అధ్యక్షుడు, అలాగే ఐటిసి చైర్మన్‌గా ఉన్న సంజీవ్ పురి అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రతికూల రుతుపవనాల కారణంగా వ్యవసాయ రంగం దెబ్బతింది. కానీ ఈ సారి అంచనాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. దేశం నుంచి ఎగుమతులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. సిఐఐ అంచనా ప్రకారం, ఎఫ్‌వై24లో 1.4శాతంగా ఉన్న వ్యవసాయ రంగ ఉత్పత్తి ఎఫ్‌వై25లో 3.7 శాతానికి పెరిగే అవకాశం ఉంది. పరిశ్రమ వృద్ధి రేటు 9.3శాతం నుంచి 8.4 శాతంగా ఉంటుందని, మార్చితో ముగిసిన సంవత్సరంలో 7.9శాతంతో పోలిస్తే 9శాతంగా ఉంటుందని అంచనా వేసింది. భారతదేశ వృద్ధిలో ప్రధానంగా ప్రైవేట్ రంగ పెట్టుబడుల భాగస్వామ్యం, భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాలలో ప్రభుత్వ పెట్టుబడులు, మంచి పెట్టుబడిదారీ బ్యాంకింగ్ వ్యవస్థ, వృద్ధి చెందుతున్న కేపిటల్ మార్కెట్ వంటివి భారతదేశ వృద్ధిని మరింత పైకి తీసుకెళ్తున్నాయని పూరీ అన్నారు. రాబోయే రోజుల్లో సిమెంట్, ఉక్కు వంటి మౌలిక సదుపాయాల ఆధారిత రంగాలు, ప్రభుత్వ ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల నుంచి లబ్ది పొందుతున్న ఎలక్ట్రానిక్ ఉత్పతినత, ఫుడ్ ప్రాసెసింగ్, టెలికం వంటి రంగాలు, లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధనం, ఆటోమొబైల్స్, సెమీ కండక్టర్లు ప్రైవేట్ పెట్టుబడి స్థాయిలలో మెరుగుదలని చూస్తామని తెలిపారు. పెట్టుబడి- వినియోగం జంట ఇంజిన్లు బాగా పనిచేస్తాయి. ప్రస్తుతం భారత్‌లో ఇది చక్కగా పనిచేస్తుంది. వ్యవసాయం రంగం కూడా సానుకూల వృద్ధిని చూసినట్లయితే భారత్ పెట్టుబడులకు మరింత ఆశాజనకంగా నిలుస్తుందని సిఐఐ అధ్యక్షుడు సంజీవ్ పురి అన్నారు. ఇదిలా ఉండగా, గతవారం భారత్ జిడిపి వృద్ధిరేటును ఆర్‌బిఐ



# సరెండర్ విలువ పెంచిన ఐఆర్‌డిఎఐ..

**ముంబై, 14:** అనేక రివ్యూల తర్వాత ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) ఎట్టకేలకు జీవిత బీమా పాలసీల సరెండర్ విలువపై కొత్త నిబంధనలను విడుదల చేసింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిసెంబర్ 2023 డ్రాఫ్ట్‌లో పాలసీదారులకు అధిక సరెండర్ విలువలను ప్రతిపాదించింది. పాలసీని సరెండర్ చేయడం అంటే టర్మ్ ముగిసేలోపు పాలసీని పూర్తిగా ఉపసంహరించుకోవడం లేదా రద్దు చేయడం, సరెండర్ చేసిన తర్వాత చెల్లించే సరెండర్ విలువ గ్యారెంటీడ్ సరెండర్ వాల్యూ లేదా స్పెషల్ సరెండర్ వాల్యూ కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం పాలసీదారులు తమ పాలసీలను టర్మ్‌లో ఎప్పుడైనాసరెండర్ చేయవచ్చు. రెండు సంవత్సరాల పూర్తి ప్రీమీయంలు చెల్లించినట్లయితే, ఈ వ్యవధికి ముందు సరెండర్ చేయడం వల్ల ఎటువంటి వాపసు లేకుండా భారీ ఖర్చులు ఉంటాయి. ఒక పూర్తి సంవత్సరం ప్రీమియం అందిన మొదటి పాలసీ సంవత్సరం పూర్తయిన తర్వాత లెక్కించబడిన ఎస్ఎస్‌వి చెల్లించపడుతుంది అని పేర్కొంది. పాలసీదారులకు ఇది శుభవార్త అని చెప్పుకోవచ్చు. ప్రస్తుత నిబంధనల ప్రకారం బీమాదారులు అన్ని ఆకస్మిక పరిస్థితులు, చెల్లింపు- భవిష్యత్ ప్రయోజనాలు, ఆర్జిత/నిర్ధారిత ప్రయోజనాలపై,ఇప్పటికే ఏవైనా మనుగడ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, చెల్లించిన మొత్తం ప్రస్తుత విలువకు ఎస్ఎస్‌వి కనీసం సమానంగా ఉండేలా చూసుకోవాలి. ఈ లెక్కల కోసం ఉపయోగించే వడ్డీరేటు 10సంవత్సరం జి-సెకన్‌లతో పాటు 50 బేసిస్ పాయింట్ల స్ప్రెడ్‌లో ప్రస్తుత రాబడిని మించ కూడదు.




# జొమాటో గిన్నిస్ రికార్డ్..

**ముంబై, జూన్ 14:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో ఇటీవల 'ఒకే వేదిక వద్ద అతిపెద్ద ఫస్ట్ ఎయిడ్ లెసన్' నిర్వహించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కించుకుంది. ఈ విషయాన్ని కంపెనీ సిఇఒ 'దీపిందర్ గోయల్' తన ఎక్స్ ఖాతాలో వెల్లడిస్తూ, ఫోటోలు కూడా షేర్ చేశారు. దీపిందర్ గోయల్ ట్వీట్ మీద హాస్యనటుడు కునాల్ కమ్రా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జొమాటో సిఇఒ వారి డెలివరీ భాగస్వాముల సగటు ఆదాయం, వారి పని గంటల గురించి ప్రకటించగలరా? కానీ ఒక రోజులో ఎన్ని కేజీల బిర్యానీ ఆర్డర్ చేశ్శారో చెప్పగలరు. కామెంట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. దీనిపైన పలువురు నెటిజర్లు తమదైన రీతిలో మిశ్రమంగా స్పందిస్తున్నారు. జొమాటో కంపెనీ ఇటీవల తన 4300 మంది డెలివరీ భాగస్వాములకు ఒకేవేదిక మీద ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కల్పించారు. జొమాటో డెలివరీ భాగస్వాములు ఇకైన ప్రధమ చికిత్స సమయంలో కూడా సహాయం చేయగలరు. భారతదేశంలోని ఈ ఎమర్జెన్సీ హీరోలకు సెల్యూట్, పెద్ద థ్యాంక్స్ అంటూ దీపిందర్ గోయల్ ట్వీట్ చేశారు. జొమాటో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లభించింది. ఇది పలువురు నెటిజర్లను ఎంతగానో ఆకర్షించింది. కొందరు దీపిందర్ గోయల్‌ను ప్రశంసించారు. ఇది అద్భుతమైన అచీవ్‌మెంట్ డెలివరీ భాగస్వాములకు హ్యాట్సాఫ్ అంటూ మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.




# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 181 పాయింట్లు పెరిగి 76,992 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 66 పాయింట్లు పెరిగి 23,465 పాయింట్ల వద్ద నిలిచింది. ఎంఅండ్ఎం, టైటాన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్ సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఎస్‌బిఐఎన్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టిసిఎస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కోట్టే-పాటిల్ డెవలపర్స్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ తలేలే రాజీనామా చేశారు. రాహుల్ తలేలే గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జూన్ 13న రాజీనామా చేశారని కోట్టే- పాటిల్ డెవలపర్స్ తెలియచేశారు. గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా అతుల్ బోహ్రాను బోర్డు నియమించింది. నేషనల్ హౌసింగ్ బ్యాంకు జూన్ 18న బాండ్ల ద్వారా రూ.4వేల కోట్ల వరకు సమీకరించాలని యోచిస్తోందని మనీ మార్కెట్ వర్గాలు తెలిపాయి. బాండ్ల రూ.2వేల కోట్ల బేస్ ఇష్యూ పరిమాణం, రూ.2వేల కోట్ల గ్రీన్‌షూ ఎంపికను కలిగి ఉన్నాయి. ట్రాన్స్ ఫార్మర్స్, రెక్టిఫైయర్స్ ఇండియా సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి నోమురా, గోల్డ్‌మన్ శాచ్, హెచ్‌ఎస్‌బిసి, ఇతరుల నుంచి క్యూఐపి ద్వారా రూ.500 కోట్లు సేకరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం సగటున 4.5 శాతంగా ఉంటుందని ప్రముఖ రేటింగ్స్, ఆర్థిక పరిశోధన సంస్థ క్రిసిల్ అభిప్రాయపడింది. వినియోగదారుల ధరల సూచి (సిఐఐ) ద్రవ్యోల్బణం ఏప్రిల్ 2024లో 4.8శాతం నుంచి మేలో 4.75శాతానికి స్వల్పంగా తగ్గిందని రేటింగ్ సంస్థ తెలిపింది.




# ఎటిఎం లావాదేవీలు మరింత భారం

**ముంబై, జూన్ 14:** ఎటిఎం లావాదేవీలు మరింత భారం కానున్నాయి. వినియోగదారులు నగదు లావాదేవీలపై త్వరలో అధిక చెల్లింపులు చేయాల్సి రావొచ్చు. దీనికి సంబంధించి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎటిఎం ఇండస్ట్రీ సెంట్రల్ బ్యాంకుతో పాటు ఎన్‌పిసిఐని సంప్రదించింది. నెలవారీ ఉచితంగా అనుమతించిన వాటిని మించి చేసే నగదు, నగదు రహిత ఏటిఎం లావాదేవీలపై ఛార్జీలు పెంచుకునేందుకు అవకాశమివ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)లను సిఎటిఎంఐ సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజులు పెరిగిన నేపథ్యంలోనే సాధారణ ఖర్చులకుగానూ ఛార్జీలు పెంచుకునేందుకు అనుమతివ్వాలని కోరినట్లు సమాచారం. ప్రతి లావాదేవీకి ఎటిఎం విత్‌డ్రా రుసుమును గరిష్టంగా రూ.23కు పెంచాలని సిఎటిఎంఐ భావిస్తోంది. ఇది వరకు 2021లో ఇంటర్‌ఛేంజ్ ఫీజును రూ.15 నుంచి రూ.17కి పెంచారు. ఈ ఛార్జీలు గరిష్ట పరిమితిని రూ.21గా నిర్ణయించారు. ప్రస్తుతం బ్యాంకులు సేవింగ్స్ ఖాతా వినియోగదారులకు మెట్రో నగరాల్లో ప్రతి నెల కనీసం ఐదు ఉచిత లావాదేవీలను అందిస్తున్నాయి. ఇతర బ్యాంకు ఏటిఎంలలో మూడు లావాదేవీలు ఉచితంగా ఉన్నాయి. ఒక కస్టమర్ ఉచిత లావాదేవీల నెలవారీ పరిమితి దాటితే బ్యాంకులు రుసుమును వసూలు చేస్తాయి. ఇప్పటి వరకు పరిమితి దాటిన తర్వాత చేసే ప్రతి లావాదేవీకి బ్యాంకు అదనంగా రూ.21 ఛార్జీని వసూలు చేస్తోంది.



# అంబుజా చేతికి పెన్నా సిమెంట్స్

**ముంబై, జూన్ 14:** పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పిసిఐఎల్)ని కొనుగోలు చేయనున్నట్లు అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్ ప్రకటించింది. పెన్నా విలువ రూ.10,422 కోట్లుగా అంచనా వేశారు. రెండేళ్ల కిందటే అంటే సెప్టెంబర్ 2022లో సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించినప్పటి నుంచి అదానీ గ్రూప్ కంపెనీలను కొనుగోలు చేస్తోంది. పెన్నా సిమెంట్ అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన మూడో కంపెనీ. అంబుజా సిమెంట్స్ దాని ప్రస్తుత ప్రమోటర్ గ్రూప్- పి.ప్రతాప్ రెడ్డి, కుటుంబం నుంచి పిసిఐఎల్ 100 శాతం షేర్లను కొనుగోలు చేస్తుంది. పెన్నా సిమెంట్ కొనుగోలుతో అంబుజా సిమెంట్ సామర్థ్యం సంవత్సరానికి 14 మిలియన్ టన్నులు పెరగనుంది. దీంతో అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారం మొత్తం సామర్థ్యాన్ని 89 ఎంటిపిఎకి 2019లో పబ్లిక్‌గా వెళ్లేందుకు విఫల ప్రయత్నం చేసింది. ఇండియా రేటింగ్స్ కంపెనీకి సంబంధించిన జనవరి నోట్‌లో, పెన్నా సిమెంట్ 2023-24 ప్రథమార్థంలో రూ.11 కోట్ల ఎబిటా నష్టాన్ని నివేదించింది. ప్రస్తుతం పెన్నా సిమెంట్ 10 ఎంటిపిఎ సామర్థ్యంతో పనిచేస్తోంది. ఈ కంపెనీకి కృష్ణపట్నం, జోధ్‌పూర్ ప్లాంట్లు ఉన్నాయి. అంబుజా సిమెంట్స్ కొను గోలుకు పూర్తి నిధులను అంతర్గత అక్రూవల్స్ ద్వారా సమకూరుస్తామని తెలిపింది. ఈ కొనుగోలు భారతదేశ సిమెంట్ వ్యాపారంలో అదానీ గ్రూప్ మార్కెట్ వాటాను 2శాతం నుండి 16శాతానికి పెంచనుంది. మే ఇన్వెస్టర్ ప్రజెంటేషన్‌లో 2028 నాటికి భారతీయ సిమెంట్ మార్కెట్‌లో 20శాతం వాటాను లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ తెలిపింది. 2024లో అంబుజా సిమెంట్ గుజరాత్‌లోని సంఘీ ఇండస్ట్రీస్ సిమెంట్‌ను కొనుగోలు చేసింది. ఏప్రిల్‌లో తమిళనాడులోని మైహోమ్ ఇండస్ట్రీస్ గ్రైండింగ్ యూనిట్‌ను కొనుగోలు చేసేందుకు అదానీ కంపెనీ అంగీకరించింది. అంబుజాసిమెంట్స్ పెన్నా సిమెంట్స్ లొకేషన్‌ను పెన్నా సిమెంట్స్ ద్వారా దక్షిణ భారతదేశం ప్రవేశించడమే కాకుండా, సముద్ర మార్గం ద్వారా ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14